# నిధులు లేక అప్పులు.. కార్యదర్శుల తిప్పలు..

**మొదటిపేజీ తరువాయి**

గత్యంతరం లేక చాలాచోట్ల కార్యదర్శులు సొంతగా డబ్బులను వెచ్చిస్తున్నారు. జీపీ కార్మికులకు కొద్ది నెలల నుంచి జీతాలు రాకపోవడంతో వారిని సముదాయించి పనిచే చేయించడానికి కార్యదర్శులు పడుతున్న ఇబ్బందులు ఎన్నో. గ్రామపంచాయతీల పాలకవర్గాల పదవీ కాలం ముగిసి ఎనిమిది నెలలు గడిచిపోయింది. ప్రత్యేక అధికారులు ఉన్నా లేనట్లుగానే వ్యవహరిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన నిధులు నిలిచిపోయాయి. కేంద్ర ఆర్థిక సంఘం నిధులు ఎనిమిది నెలల నుంచి, రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు కొన్ని నెలల నుంచి పంచాయతీలకు రావడం లేదు. దీంతో పంచాయతీల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. గ్రామాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించే పంచాయతీ కార్యదర్శులు నిత్యం ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నారు. గతంలో గ్రామాల అభివృద్ధి పనులతో పాటు మరమ్మత్తు తదితర వ్యవహారమంతా సర్పంచులు, వార్డ్ మెంబర్లు చూసుకునేవారు. గత జనవరి నెలాఖరుతో పంచాయతీ పాలక వర్గం పదవీకాలం ముగియగా, ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. ఇతర శాఖలో కీలకంగా ఉన్న గెజిటెడ్ అధికారులకు అదనపు బాధ్యతలు అప్పగించడంతో వారు తీరిక దొరికినప్పుడే గ్రామాలకు వెళ్లి వస్తున్నారు. కార్యదర్శులకు సలహాలు సూచనలు ఇవ్వడానికి పరిమితమవుతున్నారు.

## నిలిచిపోయిన నిధులు..

గ్రామపంచాయతీలకు రావాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు నిలిచిపోయాయి. ట్రాక్టర్కు అవసరమైన డీజిల్తో పాటు పల్లె ప్రకృతి వనాలు, పారిశుద్ధ్య నిర్వహణ సగ్రిగేషన్ షెడ్లు, చెత్త డంపింగ్ యార్డులు, స్మశాన వాటిక నిర్వహణ వాటర్ ట్యాంకుల క్లోరినేషన్ బాధ్యతలను పంచాయతీ కార్యదర్శులు నిర్వహిస్తున్నారు. కేంద్ర ఆర్థిక సంఘం నిధులు రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు కొన్ని నెలల నుంచి పంచాయితీలకు రావడం లేదు. దీంతో గ్రామపంచాయతీల ఖాతాలో నిధుల కొరత ఏర్పడింది. జీపీ కార్మికుల జీతాలు ఇవ్వలేక ట్రాక్టర్ల నెలవారీ కిస్తీలు, కట్టలేక కార్యదర్శులు నానా ఇబ్బందులు పడుతున్నారు. వసూలైన పన్నులు ఇతర ఆదాయం సాధారణ ఖర్చులకే సరిపోవడం లేదు. ఏదైనా మరమ్మత్తులు అత్యవసర అవసరాలకు పంచాయతీ కార్యదర్శులు తమ జేబులో నుంచి ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఇటు పాలకవర్గాలు లేక నిధులు రాక అటు ప్రత్యేక అధికారులు పట్టించుకోక అడకత్తెరలో పోక చెక్క లా కార్యదర్శులు నలిగిపోతున్నారు. మరోవైపు దసరా పండుగ సమీపిస్తుండగా ఏర్పాట్ల కోసం నిధులు అవసరం. ఏం చేయాలో తెలియక కార్యదర్శులు అయోమయం చెందుతున్నారు.

## సొంత డబ్బులు పెడుతున్నాం:.

పంచాయితీలో ఖర్చుల భారాన్ని తమ భరించలేకపోతున్నామంటూ కార్యదర్శుల సంఘం నాయకులు అంటున్నారు. ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి సందిల బలరాం , భూపా భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు విజేందర్ నినాదంతో మాట్లాడారు. వారి మాటల్లో...

పంచాయతీ పాలన భారం మోయలేకపోతున్నాం. ప్రత్యేక అధికారులు సలహాలు, సూచనలకే పరిమితం అవుతున్నారు. దీంతో గ్రామాల్లో అత్యవసర పనుల కోసం సొంత డబ్బులు ఖర్చు పెడుతున్నాం. పంచాయతీ పాలకవర్గాలు పదవీకాలం ముగిసినప్పటి నుంచి మా పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టు అయింది. పంచాయతీరాజ్ పనులే కాకుండా ఇతర శాఖల సంబంధించిన పనులను సైతం మాతో చేయించడం సరికాదు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి మాపై పని భారం తగ్గించడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.



సందిల బలరాం




విజేందర్



## భారమైన బాధ్యతలకు స్వస్తి..

ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా 610మండలాలకు ఆయా ఉన్నత పాఠశాల హెచ్ఎంలకు ఎఫ్ఏసీలుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 627 ఎంఈఓ పోస్టులు భర్తీ చేయాల్సి ఉండగా కేవలం 17 పోస్టులు మాత్రమే రెగ్యులర్ ఉండగా మిగతా 610 పోస్టులను ఇంచార్జీలకు అప్పగించారు. అయితే ఇందులో కూడా ఒక్కో ఎంఈఓకు రెండు నుంచి మూడు మండలాల బాధ్యతలు అప్పగించారు. దీంతో మూడు మండలాల్లోని పాఠశాలల పర్యవేక్షణ, ఇతరత్రా సమావేశాలతో సతమతమయ్యారు. ఈ విషయాన్నే నినాదం పత్రిక వెలుగులోకి తీసుకురావడంతో విద్యాశాఖ కమీషన్ స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా 610పోస్టులకు ఆయా మండలాల్లోని ఉన్నత పాఠశాలల హెచ్ఎంలను ఎఫ్ఏసీలుగా నియమిస్తూ ఇంచార్జీ ఎంఈఓ బాధ్యతలను అప్పగించారు. సుప్రీంకోర్టులో ఉపాధ్యాయ సేవా నిబంధనల ఏకీకరణకు సంబంధించిన కోర్టు కేసులు పెండింగ్లో ఉన్నందున పోస్టులను భర్తీ చేయకపోవడంతో చాలా కాలంగా ఖాళీగా ఉన్న మండల్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ల పోస్టుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని ప్రతి మండలంలో ఎంఈఓలు అందుబాటులో లేకపోవడంతో మండల స్థాయిలో పరిపాలన దాదాపు స్తంభించిపోయిందని, అంతేకాకుండా మండలంలో అన్ని కార్యక్రమాలకు సకాలంలో హాజరుకావడం లేదని జీఓలో పేర్కొన్నారు. స్థానిక సంస్థ ప్రభుత్వ సర్వీస్ రూల్స్ ఏకీకరణపై కోర్టు కేసులు పెండింగ్లో ఉన్నందున, 2005 నుండి ఎంఈఓ ల పోస్ట్ కోసం పదోన్నతులు కూడా తీసుకోబడలేదని. ఒక మండలం కంటే కొన్ని చోట్ల 5-6 మండలాలకు ఒక్కరే ఇంచార్జ్ ఉండటం వల్ల పాఠశాలల సంబంధిత కార్యకలాపాలను సమర్థవంతంగా పర్యవేక్షించడంలో చాలా కష్టంగా మారిందని పేర్కొన్నారు. ఈక్రమంలో ప్రతి మండలానికి ఒక ఎంఈఓ(ఎఫ్ఏసీ)లను నియమించడం జరిగిందని తెలిపారు. ఇంచార్జీ ఎంఈఓల బాధ్యతలు, ఇబ్బందులపై కథనం ప్రచురితం చేసి విద్యా శాఖలో కదలిక తీసుకువచ్చి తమపై అదనపు బారం దింపిన నినాదం పత్రికకు పలువురు ఇంచార్జీ ఎంఈఓలు కృతజ్ఞతలు తెలిపారు.

## బోటు కుట్రదారులను వదలబోం



నేను అసమర్థుణ్ని కాను.. ఎవరు ఏం తప్పు చేసినా తెలిసేలా వ్యవస్థను ఎస్టాబ్లిష్ చేస్తున్నాం. ఎవరైనా కుట్రలు పన్నితే ఖబడ్దార్ అంటూ సీఎం చంద్రబాబు హెచ్చరించారు. వరద నష్ట పరిహారం కోసం 13వేల మంది అదనంగా దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులకు సాయం అందిస్తామన్నారు. అనర్హులు ఉంటే ఎందుకివ్వలేకపోయామో చెబుతామన్నారు. నేనిక్కడ బటన్ నొక్కడం లేదు.. బటన్ నొక్కి ఫూల్స్ చేయడం లేదు. నేరుగా బాధితుల ఖాతాలకే సాయం అందిస్తున్నాం. కుమ్మరిపాలెంలోని 38 వార్డులోకి నీరే రాలేదు.. ఇళ్లు మునగలేదు. కొందరు రెచ్చగొట్టి గొడవలు సృష్టించే ప్రయత్నం చేశారు. వరద సాయంలో ఎవరైనా అవినీతికి పాల్పడితే సహించను. ఎవరైనా డబ్బులు తీసుకుంటే తిరిగి ఇచ్చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఎన్డీఆర్ఎఫ్ గైడ్ లైన్స్ మించిన స్థాయిలో ఆర్థిక సాయం అందించామన్నారు. ఆర్థిక పరిస్థితి సహకరించకున్నా బాధితులకు సాయం అందిస్తున్నామని వెల్లడిరచారు. చరిత్రలో కనివినీ ఎరుగని రీతిలో ఆర్థిక ప్యాకేజీ ఇచ్చామన్నారు. అర్బన్ ప్రాంతాల్లో ఆర్థిక సాయం అనేది కేంద్రం నిబంధనల్లో లేదని.. కానీ బాధితులను ఆదుకోవడానికి ముందుకొచ్చామన్నారు. పంట నష్టాన్ని కూడా భారీగా పెంచామని.. సేవల్లో టెక్నాలజీని వివియోగించుకున్నామని తెలిపారు. నారాయణ, నిమ్మల రామానాయుడు, అనిత ఫీల్డులో బాగా పని చేశారని కొనియాడారు. సీనియర్ ఆఫీసర్ సిసోడియా కూడా బాగా పని చేశారన్నారు. సేవల విషయంలో ఎవ్వరూ ఊహించని విధంగా చేశామన్నారు. గృహోపకరణాలు రిపేర్లు చేయించామని.. వాహనాలకు బీమా ఇప్పించామన్నారు. గ్యాస్ స్టౌలు కూడా బాగు చేయించాం. చిన్న వ్యాపారస్తులకు సాయం అందించాం. లోన్లు రీ షెడ్యూల్ చేయించాం. కొత్త లోన్లు ఇప్పించాం. సర్టిఫికెట్లని ఉచితంగా ఇప్పిస్తున్నాం. విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్ ఇప్పిస్తున్నాం అని సీఎం వెల్లడిరచారు. లైసెన్సుల్లేని కిరాణా షాపులకు కూడా సాయం అందించామన్నారు. భూ యజమానులకు కాకుండా వ్యవసాయం చేసే కౌలు రైతులకే బాధితులకు పరిహారం ఇచ్చామన్నారు. అలాగే ఇంటి యజమానులు నష్టపోయి ఉంటే.. వారికి.. లేకుంటే అద్దెకున్న వాళ్లకి సాయం అందించామన్నారు. త్వరలో ఆపరేషన్ బుడమేరు ప్రారంభిస్తామని ప్రకటించారు. ఇంకా కేంద్రం సమావేశాలు పెట్టుకుని.. ఏపీకి చేయాల్సిన వరద సాయంపై చెబుతారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.



## హైడ్రాకు మరింత బలగం

శని, ఆదివారాల్లో భారీగా మూసీ ఆక్రమణలను కూల్చివేయనున్నట్టు తెలుస్తోంది. ఆ రెండు రోజుల్లో కూల్చివేత లు పూర్తి చేసేలా హైడ్రా టార్గెట్ నిర్దేశిరచుకుంది. డే అండ్ నైట్ కూల్చివేతలు చేసేలా హైడ్రాకు అదనంగా సిబ్బందిని ఏర్పాటు చేశారు. గోల్నాక, చాదర్ఘాట్, మూసారంబాగ్.. మూసి ఆక్రమణల కూల్చివేతలకు రంగం సిద్ధమైంది. ఈ క్రమంలో 1,350 మందికి హైడ్రా నోటీసులు జారీ చేసింది. ఇప్పటికే ఎఫ్టీఎల్, బఫర్ జోన్లో ఇళ్లను హైడ్రా మార్క్ చేసింది. కాగా మూసీ నివాసితుల కోసం ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించింది. బుధవారం మేడ్చల్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల పరిధిలో మూసీ నివాసితుల ప్రాంతాలకు కలెక్టర్లు వెళ్లనున్నారు. మూసీ ఆక్రమణల వివరాల సేకరణను రెవెన్యూ, హైడ్రా అధికారులు ప్రారంభించారు. వారం రోజుల్లో ప్రజలను ఒప్పించి ఇళ్లను ఖాళీ చేయించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

## రెండ్రోజులు భారీ వర్షాలు

గురువారం ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కామారెడ్డి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు వచ్చే అవకాశముందని వాతావరణశాఖ పేర్కొంది. గంటకు 40 నుంచి 50 కి.మీ వేగంతో గాలులూ వీస్తాయని వెల్లడిరచింది. బుధవారం హైదరాబాద్లోనూ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, గురువారం తేలికపాటి వర్షాలు కురిసే అవకాముందని తెలిపింది. పశ్చిమ `మధ్య బంగాళాఖాతం దాని పరిసర వాయువ్య బంగాళాఖాతంలో కొనసాగిన అల్పపీడనం బుధవారం బలహీనపడినట్లు తెలిపింది.

## కాళేశ్వరం ప్రాజెక్ట్ పై కొనసాగిన విచారణ

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఆర్థిక స్థోమత, క్రమశిక్షణ వైఫల్యానికి ఎవరు బాధ్యత వహిస్తారని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. అధికారులను ప్రశ్నించింది. కమిషన్ ముందు కాళేశ్వరం కార్పొరేషన్ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ వెంకట అప్పారావు, చీఫ్ అకౌంట్ ఆఫీసర్ పద్మావతి, డైరెక్ట్ ఆఫ్ వర్క్స అకౌంట్ చీఫ్ ఫణిభూషణ్ శర్మ బుధవారం హాజరయ్యారు.

# బిసి ఉద్యమాన్ని బలోపేతం చేస్తా

**- అందుకే రాజకీయాలు వదులుకున్నా**

**- ప్రముఖ బిసి నేత ఆర్.కృష్ణయ్య వెల్లడి**

హైదరాబాద్ :

బీసీ ఉద్యమం బలోపేతానికే తాను రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ఉద్యమం చేయబోతున్నట్లు చెప్పారు. అందుకే తాను రాజ్యసభను వదులుకున్నానని అన్నారు. దీనిద్వారా దేశవ్యాప్తంగా ఉన్న బీసీలకు న్యాయం జరగాలన్నారు. విద్యానగర్లోని బీసీ భవన్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వివిధ పద్ధతుల్లో ఉద్యమం చేస్తాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు న్యాయం చేయడం లేదు. బీసీల తరపున చట్టసభల్లో ప్రశ్నించినా సమాధానం రాలేదు. ఇంకా నాలుగేళ్ల పదవీకాలం ఉన్నా బీసీల గురించి ఆలోచించే ఎంపీ పదవికి రాజీనామా చేయాల్సివచ్చింది. ప్రజా ఉద్యమం, బీసీ ఉద్యమమే నా కార్యాచరణ. రాజ్యాధికారంలో వాటాతో పాటు చట్టసభల్లో 50 శాతం సీట్లు ఇవ్వాలి. అసెంబ్లీ ఎన్నికల్లో 21 సీట్లు ఇచ్చారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచాలి. బీసీల కోసం చాలా త్యాగాలు చేయాల్సివస్తుంది. గ్రామ, మండల, జిల్లా కమిటీలు వేయాలని కోరుతున్నాం. అన్ని పార్టీల వారు ఈ ఉద్యమంలోకి రావాలి. చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు సాధించడమే నా జీవిత లక్ష్యం. దీనికోసం ప్రతి బీసీ బిడ్డా పోరాడాలని ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. మరోవైపు ఆర్.కృష్ణయ్యను ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కలిశారు. బీసీలకు న్యాయం జరగాలని.. అందుకు తనవంతు సహకారం అందిస్తానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీలోకి రావాలని కృష్ణయ్యను ఆయన ఆహ్వానించారు.

# జానీ మాస్టర్కు నాలుగు రోజుల కస్టడీ

**థర్డ్ డిగ్రీ ప్రయోగించవద్దని కోర్టు ఆదేశం**

హైదరాబాద్:

తన వద్ద అసిస్టెంట్ కొరియోగ్రాఫర్గా పనిచేస్తున్న 21 ఏళ్ల యువతిపై లైంగిక దాడికి పాల్పడిన ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆయనను నాలుగు రోజులపాటు పోలీసు కస్టడీకి కోర్ట్ అనుమతించింది. ఈ మేరకు జానీ మాస్టర్ కస్టడీ కోరుతూ దాఖలైన పిటిషన్పై విచారణ అనంతరం న్యాయస్థానం తీర్పు వెల్లడిరచింది. 4 రోజులు కస్టడీకి ఇస్తున్నట్టు స్పష్టం చేసింది. బుధవారం నుంచి శనివారం వరకు కస్టడీకి రంగారెడ్డి కోర్టు అనుమతించింది. పోక్సోపై నార్సింగ్ పోలీసులు విచారణ జరపనున్నారు. జానీ మాస్టర్ను కస్టడీలోకి తీసుకునేందుకు నార్సింగ్ పోలీసులు చంచల్ గూడ జైలుకి వెళ్లారు. కాగా ఇప్పటికే బాధితురాల నుంచి పోలీసులు పలు ఆధారాలను సేకరించారు. వీటిని జానీ ముందు పెట్టి ఆయనను పోలీసులు ప్రశ్నించ నున్నారు. కాగా జానీ మాస్టర్ బెయిల్ పిటిషన్పై విచారణ సోమవారానికి వాయిదా పడిరది. పోలీసు విచారణలో జానీ మాస్టర్ ఏం చెప్పబోతున్నారనేది ఆసక్తికరంగా మారింది. బాధితురాలు ఇప్పటికే పలు సాక్ష్యాలను సమర్పించారంటూ కథనాలు వెలువడుతున్న నేపథ్యంలో విచారణలో జానీ మాస్టర్ చెప్తారన్నది ఆసక్తికరంగా మారింది. అత్యాచారం కేసులో అరెస్టయిన జానీ మాస్టర్ అలియాస్ షేక్ జానీ బాషా(42)ను పోలీసులు ఇటీవలే చంచల్గూడ జైలుకు తరలించారు. ఆయన్ను గోవా నుంచి నగరానికి తీసుకొచ్చి శుక్రవారం మధ్యాహ్నం రాజేంద్రనగర్ సర్కిల్ ఉప్పర్పల్లిలోని 13వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ముందు హాజరుపరిచారు. పోలీసులు సమర్పించిన ఆధారాలను పరిశీలించి, ఇరువర్గా ల వాదనలూ విన్న న్యాయమూర్తి.. అక్టోబరు 3వ తేదీ వరకు రిమాండ్ విధించారు. దీంతో ప్రస్తుతం చంచల్గూడ్ జైలులో ఉన్నారు. కస్టడీలో థరడ్ డిగ్రీ ఉపయోగించవద్దని కోర్టు పోలీసులను ఆదేశించింది.

# మూసీ సుందరీకరణ పేరుతో కుంభకోణం

**మొదటిపేజీ తరువాయి**



ఫతేనగర్ మురుగు శుద్ధి కేంద్రంను ఆ పార్టీ నేతలు సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులతో కలిసి పరిశీలించారు. వీటి నిర్మాణంపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చూపిస్తోందని విమర్శించారు. అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పెండిరగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. తమ హయాంలో మొత్తం 31 ఎస్టీపీల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. రూ.3,866 కోట్లతో మురుగునీటి శుద్ధి కార్యక్రమం ప్రారంభించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు మూసీ సుందరీకరణ అంటోందని ఎద్దేవా చేశారు. దీని కోసమే రూ.వేలు, లక్షల కోట్లు అంటే అందరికీ అనుమానం వస్తోందన్నారు. డబుల్ బెడ్రూమ్ ఇళ్లపై రేవంత్రెడ్డి, భట్టి విక్రమార్క అనేక అబద్దాలు చెప్పారని విమర్శించారు. ఎస్టీపీల పెండిరగ్ పనులను ఈ ప్రభుత్వం త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. హైడ్రా పేరుతో పెద్దలకు ఒక న్యాయం, పేదలకు మరో న్యాయం జరుగుతోందని చెప్పారు. మరోవైపు కూకట్పల్లి ఎస్టీపీని కేటీఆర్, భారాస నేతలు పరిశీలించనున్నారు.

**చిట్టినాయుడు ఉంటేనే..కెసిఆర్ విలువ తెలుస్తుంది**


ఓటమి కూడా మనకు మంచిదే.. గాడిద ఉంటేనే గుర్రం విలువ తెలుస్తుంది.. చిట్టినాయుడు ఉంటేనే కదా కేసీఆర్ విలువ తెలుస్తుంది... ఆడ బిడ్డలతో పెట్టుకుంటే రేవంత్ రెడ్డి లగ్గం పక్కా చేస్తారు అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం నాడు తెలంగాణభవనలో వరంగల్ వెస్ట్ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ సీఎం రేవంత్పై మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రస్తుతం మనం సంధికాలంలో ఉన్నాం. ప్రతిపక్ష పాత్ర మనకు కొత్త. ఒక్క జిల్లా కమిటీలో మనం అనుకుంటే 8 వందల మందికి పదవులు ఇచ్చుకోవచ్చు. డీఎంకే పార్టీ 76 ఏళ్లుగా తమిళనాడులో రాజకీయాలు శాసిస్తోంది. 24 ఏళ్ల పార్టీ మనది. ఇంకా వందేళ్లు ఉండాలంటే మనం మరింత ధృడంగా తయారు కావాలి. వచ్చే మన ప్రభుత్వంలో వినయ్ భాస్కర్ మంత్రి అవుతారు. ప్రజలకు అందుబాటులో ఉండే వినయ్ భాస్కర్ ఓడిపోవటం నన్ను ఆశ్చర్యానికి గురిచేసింది. మనం చేసింది చెప్పుకోలేదు. కానీ వాళ్లు చేయని దానికి క్రెడిట్ తీసుకుంటున్నారు. దేశంలో అత్యధికంగా జీతాలు ఇచ్చినప్పటికీ ఉద్యోగులు మనకు దూరమయ్యారని అన్నారు. అసలు ముఖ్యమంత్రిని అవుతానని రేవంత్ రెడ్డి కూడా అనుకోలేదని... ఈ విషయాన్ని ఆయన దోస్తులే తనకు చెప్పారన్నారు. లంకెబిందెలు ఉంటాయనుకున్నా అని అన్నాడని... లంకెబిందెల కోసం దొంగలు కదా వెతికేది అని కామెంట్స్ చేశారు. కొంతమంది పార్టీ నుంచి పోతే పోనివ్వాలని.. కుండ పగిలినా సరే కుక్క బుద్ధి తెలుస్తుందన్నారు. పెద్ద పెద్ద నాయకులు మంచి మంచి పదవులు తీసుకొని పార్టీని వదిలి వెళ్లారన్నారు. మన వాళ్ల ఇళ్ల చుట్టు తిరిగి సిగ్గు లేకుండా కండువాలు కప్పి చేర్చుకున్నది ముఖ్యమంత్రి కాదా. మన ఎమ్మెల్యేలే కొట్టుకున్నారని శ్రీధర్ బాబు మాట్లాడు తున్నాడు. ఇజ్జత్, మానం ఉన్నోడు అట్ల మాట్లాడుతాడా? గాంధీ మా ఎమ్మెల్యే అయితే ఆయనకు కండువా కప్పిన దౌర్భాగ్యుడు ఎవరు? మీ ముఖ్యమంత్రి కాదా? స్టేషన్ ఘన్పూర్లో బరాబర్ ఉపఎన్నిక వస్తది. తప్పకుండా మనమే గెలుస్తాం. చిట్టి నాయుడు, వాళ్ల అన్నదమ్ములు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు. నీ బావమరది కంపెనీకి 2 కోట్లు లాభం ఉంటే రూ.1,137 కోట్ల పనులు ఎలా ఇచ్చావ్? ' అని ప్రశ్నించారు. 9 నెలలుగా రేవంత్ రెడ్డికి రక్షణకవచంలాగా బీజేపీ ఉందని ఆరోపించారు. గుజరాత్ మోడల్ ఫేక్ అని రాహుల్ గాంధీ అంటే గుజరాత్ మోడల్ బెస్ట్ అని రేవంత్ రెడ్డి అంటున్నారని తెలిపారు. హైడ్రా అనే హైడ్రామా వరంగల్లో కూడా మొదలైతది అంటూ కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతో విచక్షణా రహితంగా నిరుపేదల ఇండ్లను కూల్చివేస్తున్న వైనంపై కేటీఆర్ ఫైర్ అయ్యారు. హైడ్రా కూల్చి వేతలతో ప్రభుత్వం అనాగరిక చర్యలకు పాల్పడుతున్నదని మండిపడ్డారు. చిన్న పిల్లలు పుస్తకాలు తీసుకుంటాం అంటే కూడా సమయం ఇవ్వకుండా అధికారులు మెడలు పట్టి బైటికి నెట్టేయడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. సామాన్లు తీసుకుంటా అంటే కనీసం గర్భిణిలకు కూడా సమయం ఇవ్వారా? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒక్కటే అడుగుతున్న. ఈ ప్రభుత్వా నికి కనీసం మానవత్వం లేదా? అని సూటిగా నిలదీశారు. హైడ్రా బాధితులకు ఎవరికి ఏ ఇబ్బంది ఉన్నా తెలంగాణ భవన్కు రండి. న్యాయపరంగా, మీకు మేము అండగా నిలుస్తం. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, లీగల్ సెల్ మీకు పూర్తి అండగా నిలుస్తుందని హైడ్రా బాధితులకు భరోసా నిచ్చారు. లక్షలు వెచ్చించి రిజిస్ట్రేషన్లు చేయించుకున్న వారి గతేంటని అన్నారు. ప్రభుత్వానికి ఆదాయం కూడా వచ్చిందన్నారు. దీనికి సిఎం సమాధానం చెప్పాలన్నారు. అనుమతులు ఇచ్చిన అధికారులను వదిలి ప్రజలమీద పడడం సబబు కాదన్నారు.

# ప్రమాణాలు లేని కాలేజీల మూసివేతకు వెనకాడం

**మొదటిపేజీ తరువాయి**

ఆందోళన చెందారు. డ్రగ్స్ కల్చర్ చాలా ప్రమాదకరంగా మారుతోందన్నారు రేవంత్. ముఖ్యంగా బీటెక్ విద్యార్థులు ఈ డ్రగ్స్ బారిన ఎక్కువ పడుతున్నారని ఇది మరింత ఆందోళనకరమన్నారు. వారు డ్రగ్స్ వాడటమే కాకుండా పెడ్లర్స్లా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి వారిని పోలీసులు ఎప్పటికప్పుడు పట్టుకొని కౌన్సిలింగ్ ఇవ్వడం చేస్తున్నారని అన్నారు. లా ఇంజినీరింగ్ విద్యార్థులు డ్రగ్స్ బారిన పడటానికి కాలేజీలు కూడా ఓ కారణమని ఆరోపించారు. విద్యాబోధన సరిగా లేకపోవడం, కాలేజీలో పట్టించుకునే వాళ్లు లేకపోవడంతో ఇలాంటి పరిస్థితి వస్తోందని అన్నారు. అందుకే కచ్చితంగా వీటిపై దృష్టి పెట్టాలని కాలేజీలకు సూచించారు. విద్యాబోధనపై దృష్టి పెట్టకుంటే మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. అవసరమైతే కాలేజీ గుర్తింపు కూడా రద్దు చేసేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు. ప్రభుత్వం తరఫున యువతకు ఎన్ని విధాలుగా సాయం చేయాలో అన్ని విధాలుగా సాయం చేస్తున్నామని వాటిని అందిపుచ్చుకొని ఎదగాలని సీఎం సూచించారు. ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తూనే ప్రైవేటు పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు కల్పించే ఏర్పాట్లు కూడా చేస్తున్నామని తెలిపారు. ఎలాంటి కోర్సులు చదవాలి ఏ విభాగంలో స్కిల్ డెవలప్మెంట్ చేయాలో కూడా పరిశ్రమలతో చర్చిస్తున్నామన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను గుర్తించి అన్ని శాఖల్లో భర్తీ పక్రియ చేపట్టామని తెలంగాణ సీఎం రేవంత్రెడ్డి అన్నారు.

యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. మాసబ్ట్యాంక్లో బీఎఫ్ఎస్ఐ స్కిల్ ప్రోగ్రామ్ను సీఎం, మంత్రి శ్రీధర్బాబు ప్రారంభించారు. ఇంజినీరింగ్, డిగ్రీ విద్యార్థులకు బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ (బీఎఫ్ఎస్ఐ) రంగాల్లో ఉద్యోగాలను కల్పించడమే లక్ష్యంగా వినూత్న కోర్సుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా స్కిల్ ప్రోగ్రామ్ను ప్రారంభించింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసినా రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పోదు. దీని తీవ్రతను మా ప్రభుత్వం గుర్తించింది. ఏటా 3లక్షల మంది పట్టాలు తీసుకుని బయటకు వస్తున్నారు. ఉపాధి అవకాశాలపై పరిశ్రమల యాజమాన్యాలతో మాట్లాడాం. ఎలాంటి కోర్సులు చదివిన వారు కావాలని వారిని అడుగుతున్నాం. నిరుద్యోగ యువత డిమాండ్`సప్లయ్ సూత్రం గుర్తుంచుకోవాలి. డిగ్రీ చదివేవారు భవిష్యత్తు దిశగా ఆలోచించాలి. కొందరు విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్చుకోవడం లేదు. బ్యాంకులు, బీమా రంగాల్లో ఎక్కువ ఉద్యోగాలు ఉన్నాయి. నాయకుడిగా రాణించాలన్నా నైపుణ్యం ఉండాలి. ఉద్యోగాలు, ఉపాధి లేకుంటే చెడు వ్యసనాల వైపు వెళ్లే ప్రమాదం ఉంది. బీటెక్ చదివిన వారు కూడా డ్రగ్స్ విష వలయంలో చిక్కుకుంటున్నారు. ఈ సమస్య నిర్మూలనకు కార్యక్రమం చేపట్టాం. ప్రభుత్వం ఒక్కటే దీన్ని పరిష్కరించలేదు. అందరూ కలిస్తేనే డ్రగ్స్ నిర్మూలన సాధ్యం. మారుతున్న కాలానికి అనుగుణంగా మారాలి. మన విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడాలని రేవంత్రెడ్డి అన్నారు. ఇంజినీరింగ్ విద్యార్థులు జాబ్ స్కిల్స్ నేర్చుకోవడం లేదు. కొన్ని కళాశాలల్లో అధ్యాపకులు, వసతులు ఉండటం లేదు. కళాశాలలు ఇలాగే కొనసాగితే గుర్తింపు రద్దు చేసేందుకు వెనుకాడం. త్వరలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేస్తాం. టీజీపీఎస్సీ వెబ్సైట్లో 30లక్షల మంది నమోదు చేసుకున్నారు. రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల తర్వాత కూడా 60లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 90 రోజుల్లోనే 30వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. డీఎస్సీ, గ్రూప్స్ విభాగాల్లో మరో 35వేల ఉద్యోగాల భర్తీ చేపట్టాం. త్వరలో మరో 35వేల పోస్టులు భర్తీ చేస్తాం. ఎంత చదువుకున్నా నాలెడ్జ్, కమ్యూనికేషన్ ఉంటేనే మంచి ఉద్యోగాలు వస్తాయని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ బాబు తదితరులు పాల్గొన్నారు.



సంపాదకీయం

## ఉపాధి రంగాలు
# బలోపేతం కావాలి

అమెరికాలో ఉన్నత చదువులు చదివిన భారతీయులు ఉద్యోగాలు లేక అక్కడ మగ్గుతున్నారు. మన దేశంలో ఉద్యోగాలు దక్కక ఎంతోమంది విదేశాలకు వెళ్లినా వారికి భరోసా దక్కడం లేదు. అటు ఉద్యోగాలు దొరక్క..బ్యాంకు రుణాలు కట్టలేక నానా అవస్థలు పడుతున్నారు. పోనీ దేశానికి వచ్చి ఇక్కడేమైనా చేద్దామా అంటే ఇక్కడా పరిస్థితి దారుణంగా ఉంది. దేశంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కనిపించడం లేదు. ఉన్న ఉద్యోగులను మెల్లగా తీసేస్తున్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం అనుసరి స్తున్న విధానాల ఫలితంగా నిరుద్యోగం పెరుగుతున్నది. అలాగే ప్రైవేట్ పెట్టుబడులు తగ్గుతున్నవి. ప్రభుత్వ ఉద్యోగాలకోసం యువత ఎదురుచూడటం ఈ మధ్యకాలంలో ఎక్కువవుతున్నది. ఇలాంటి తక్షణ, అత్యవసర సమస్యల పరిష్కారంపట్ల దృష్టిసారించాల్సిందిపోయి నిర్లిప్తంగా ఉంటున్నాయి. రాజకీయాలు నెరిపే పార్టీలు ప్రజా సంక్షేమం, అభివృద్ధి కేంద్రంగా వ్యవహరించాలి. ఈ క్రమంలో ముందు ఆర్థిక వ్యవస్థ బలపడాలి. తరవాత స్వయం ఉపాధి పథకాలు భారీగా చేపట్టాలి. కానీ కేంద్ర ప్రభుత్వం ఈ దిశంగా చర్యలు తీసుకోవడం లేదు. ఆర్థిక మందగమనంపై దిద్దుబాటు చర్యలు తీసుకోవడం లేదు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే కొనసాగుతున్నా ముందే చర్యలు తీసుకుని ఉంటే కొంతయినా పరిస్థితి మెరుగు పడేది. నిజానికి మనది మిశ్రమ ఆర్థిక వ్యవస్థ. గ్రామీణ ఆర్థికరంగం బలోపేతం కావాలి. కానీ అలా జరగడం లేదు. కులవృత్తులకు ప్రోత్సాహం లేదు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలను బలోపేతం చేసే చర్యలు తీసుకోవడం లేదు. నిరుద్యోగులను గట్టెక్కించే చర్యలకు బదులు, పన్నుల వసూళ్లపైనే దృష్టి సారిస్తున్నారు. అలాగే జీఎస్టీ సవరణలకు పూనుకోవడం లేదు. దీంతో ఉద్యోగ,ఉపాధి రంగాలు తీవ్రంగా ప్రభావం చూపుతున్నాయి. గతంలోనే ఆర్‌బిఐ గవర్నర్‌గా ఉన్న రఘురామ్ రాజన్ అనేక హెచ్చరికలు చేసినా పట్టించుకోక పోవడం వల్ల ఈ దుస్థితి ఏర్పడిరదనే చెప్పాలి. కారణాలను ఎవరో ఒకరిమీద నెట్టి తప్పించుకోవడం కన్నా దూరదృష్టితో సాగివుంటే ఇలాంటి దుస్థితి వచ్చేది కాదు. డాలర్‌తో మారక విలువను ఆధీనంలోకి తెచ్చుకోక పోతే మరిన్ని కష్టాలు తప్పవు. అలాగే ఎగుమతులకు ప్రాధాన్యం పెరగాలి. అనవసర దిగుమతులకు కళ్లెం వేయాలి. లేకుంటే విదేశీ మారక నిల్వలపై తీవ్రప్రభావం చూపనుంది. దీంతో రూపాయి మరింత బలహీన పడనుంది. ఈ దశలో ఆర్థిక మందగమనానికి చికిత్స వేసేందుకు ప్రభుత్వం గట్టిగానే ప్రయత్నాలు చేయాల్సి ఉంది. ఆర్థికవృద్ధికి ఊతమిచ్చేందుకు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పలు చర్యలను ప్రకటించినట్లు చెబుతున్నా..అవేవీ ఫలితం ఇవ్వడం లేదు. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే పారిశ్రామిక రంగానికి రుణాలు ఏ మాత్రం అందు బాటులోకి రాకపోవడంతో మార్కెట్‌లో మాంద్యం ఏర్పడిరదని అప్పట్లో విమర్శలు వచ్చాయి. అది జిడిపి వృద్ధిరేటు దిగజారడానికి దారి తీసిందని విశ్లేషించారు. చిన్న మధ్యతరహా పరిశ్రమలకైతే రుణవితరణలో ప్రతికూల వృద్ధి నమోద యింది. దేశ చరిత్రలో పారిశ్రామిక రంగానికి వాణిజ్య రుణాలు భారీగా తగ్గడం కూడా ఇదే ప్రథమమని భావించారు. ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పెట్టుబడి వ్యయాలను గణనీయం గా పెంచడం ద్వారా ఆ లోటును పూడ్చింది. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు పెరుగు తుండటం, అమెరికా`చైనా దేశాల మధ్య వాణిజ్య యుద్ధ భయాలు, యుద్దాలు కూడా మన ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. కరెన్సీలు దారుణంగా పతనమవడం వంటి అంశాలు మన విదేశీ మారకపు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీస్తున్నాయి. రూపాయి క్షీణత ఇలాగే కొనసాగితే దిగుమతులపై ఎక్కువగా ఆధారపడే మన దేశానికి ఆర్థిక ఇబ్బందులు తప్పేలా లేవు. వాణిజ్యలోటు, కరెంటు ఖాతా లోటు, ద్రవ్యోల్బణం పెరిగేందుకు రూపాయి పతనం పరోక్షంగా దోహదపడే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రూపాయి క్షీణతతో దిగుమతులు భారమవుతాయి. చమురు, పసిడి దిగుమతుల వ్యయాలు పెరిగితే, దేశ వాణిజ్య లోటు అధికమవుతుంది. దిగుమతుల కోసం విదేశీ మారకపు నిల్వలను అధికంగా ఖర్చు చేయాల్సి రావడంతో, కరెంటు ఖాతా లోటు కూడా పెరుగుతుంది. విదేశీ ప్రయాణాలు, చదువుల ఖర్చులు భారమవుతాయి. పెట్రోలు, డీజిల్ ధరలు పెంచాల్సిన పరిస్థితి నెలకొంటుంది. దీంతో రవాణా వ్యయాలు పెరిగి సరకులు ప్రియమవుతాయి. అప్పుడు ద్రవ్యోల్బణం కూడా పెరుగుతుంది. ఆర్‌బీఐ వడ్డీ రేట్లను పెంచాల్సిన పరిస్థితి వస్తుంది. దీంతో పారిశ్రామిక ప్రగతిపై నీలినీడలు కమ్ముకుంటాయి. పరోక్షంగా ఇది దేశ అభివృద్ధిని అడ్డుకుంటుంది. దీంతోపాటు డాలర్ బలపడుతున్నందున, విదేశీ మదుపర్లు దేశీయ మార్కెట్ల నుంచి పెట్టుబడులు ఉపసంహరిస్తే, ఈక్విటీ మార్కెట్లు నష్టపోతాయి. ఈ మధ్య బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తమ హయాంలో వృద్ధిరేటు ఎక్కువ ఉందంటే తమ హయాంలోనే అని వాదులా డుకున్నాయి. కానీ జరుగుతున్న అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం, ఫలాల పంపకం ఏ రీతిన ఉన్నదో చూడడం లేదు. అభివృద్ధి అన్నది ఉద్యోగ కల్పనకు గీటురాయిగా ఉండాలి. మొత్తానికి ఇప్పట్లో ఆర్థికరంగం కోలుకునేలా కనిపించడం లేదు. శాశ్వతంగా కుదురుకోవడానికి ఆర్థిక క్రమశిణను అవలంబిం చడమే సరైన మందు. ఇందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నడుం బిగించాలి. ప్రజలను బతకడానికి అవసరమైన విధానాలను అవలంబించాలి.

## పర్యావరణ
# ఆరోగ్యం అవసరమే!



**సెప్టెంబర్ 26 ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం**

**మానవాళి అభివృద్ధిలో పర్యావరణం కీలకపాత్ర పోషిస్తుంది. పర్యావరణం ఎంత ఆరోగ్యంగా ఉంటే మనం అంత ఆరోగ్యంగా ఉంటాం. మన చుట్టూ జీవ, నిర్జీవ అంశాలన్నింటినీ పర్యావరణం అంటారు.**

పర్యావరణ ఆరోగ్యం అనేది ప్రజారోగ్యంలోని అతిపెద్ద రంగాలలో ఒకటి. ఒక నిర్దిష్ట ప్రాంత భౌతిక రసాయన, సాంస్కృతిక వాతావరణాన్ని ఆ ప్రాంతం యొక్క పర్యావరణ ఆరోగ్యం అంటారు. ఇది ఆ ప్రాంతం యొక్క కాలుష్య స్థాయి, జీవావరణంలో వైవిధ్యం, పరిశుభ్రమైన త్రాగునీరు అందుబాటు , పారిశుధ్య పరిస్థితులు, వ్యవసాయ ఉత్పాదకత మీద ఆధారపడి ఉంటుంది. ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణ సమస్యల కారణంగా ప్రతి సంవత్సరం ఒక కోటి అరవై లక్షలకు పైగా మరణాలు సంభవిస్తున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక తెలిపితుంది. అంతేకాక వందకు మించి అనారోగ్యాలు నేరుగా పర్యావరణ ఆరోగ్య సమస్యలతో ముడిపడి ఉంటాయని పేర్కొంది.

ప్రపంచవ్యాప్తంగా 155 దేశాలు తమ పౌరులకు జాతీయచట్టం లేదా అంతర్జాతీయ ఒప్పందాల మేరకు ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవించే హక్కును కలిగి ఉన్నా కూడా భూ,వాయు,జల, వాయు, రసాయన కాలుష్యాల లాంటి "పర్యావరణ ప్రమాదాల"తో ఇరవై మూడు శాతం మరణాలు సంభవిస్తున్నాయని నివేదించడం గమనార్హం. పర్యావరణంలో మార్పులు ప్రజల జీవనోపాధికి ఆహార భద్రతకు ముప్పు తెస్తుంది. గత పది సంవత్సరాలు నుండి చూస్తే వాతావరణం వేడి పెరుగుతూ వస్తుంది. ఇందులో శిలాజ ఇంధనాల వాడకం పెరిగిన కారణంగా భూతాపం పెరుగుతోంది. ప్రపంచ సగటు ఉష్ణోగ్రత 1.15 డిగ్రీల సెంటీ గ్రేడ్ పెరిగింది. అడవులు తగలబడడం, అకాల వరదలు , తుఫానులు సాధారణం అయిపోయాయి. వాతావరణ మార్పు సూక్ష్మజీవుల మనుగడను, వైరస్ల వ్యాప్తిని సులభతరం చేస్తుంది. యేల్, కొలంబియా విశ్వవిద్యాలయాలచే తయారు చేయబడిన ఎన్విరాన్‌మెంటల్ పెర్ఫార్మెన్స్ ఇండెక్స్ (ఇపిఐ) 2024 ప్రకారం మొత్తం 180 దేశాలలో ఎస్టోనియా (75.3 ), లక్సెంబర్గ్ (75.0), జర్మనీ (74.6) ఫిన్లాండ్ (73.7), యునైటెడ్ కింగ్‌డమ్ (72.7) మొదటి ఐదు స్థానాల్లో ఉన్నాయి. మనదేశం 27.6 స్కోర్‌తో 176వ స్థానంలో నిలిచింది. వాయు నాణ్యత, ఉద్గారాలు, జీవవైవిధ్య పరిరక్షణతో సహా అనేక రంగాలలో భారతదేశ పనితీరు పేలవంగా ఉందని ఇపిఐ తెలిపింది. మనదేశం బహుళ రంగాలలో స్థిరత్వాన్ని సాధించడంలో గణనీయమైన సవాళ్లను ఎదుర్కొంటుంది. వాతావరణ, పర్యావరణ లక్ష్యాలను చేరుకోవడానికి సంవత్సరానికి 160 బిలియన్ల యుఎస్ డాలర్ల ఆర్థిక పెట్టుబడులు అవసరం.

### పర్యావరణంలో సవాళ్లు:

2023 చివరి నాటికి వాతావరణములో కార్బన్డైఆక్సైడ్ 420 పార్ట్స్ పర్ మిలియన్ ఉంది. ఇది గ్లోబల్ వార్మింగ్‌కు దారి తీస్తుంది. అంటార్కిటికాలో ఉష్ణోగ్రతలు మొదటిసారిగా 20 డిగ్రీల సెంటీగ్రేడ్ కంటే ఎక్కువ పెరిగాయి. ఆర్కిటిక్ ప్రాంతాలలో శాశ్వత మంచు కరుగుతుంది. క్షీరదాలు, చేపలు, పక్షులు, సరీసృపాలు, ఉభయచరాల జనాభా పరిమాణాలు 1970 నిండి 2016 మధ్య సగటున 68 శాతం క్షీణతను చవిచూశాయని ప్రపంచ వన్యప్రాణి నిధి ( వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్ ) ఈ మధ్యనే ఒక నివేదికలో తెలిపింది. దీని వలన జీవ వైవిధ్యం దెబ్బ తినే ప్రమాదం ఉంది. పట్టణీకరణ, పంటలు, పశువుల పెంపకానికి , కాగితాలు తయారు చేయడానికి ప్రపంచ వ్యాప్తంగా ప్రతీ సంవత్సరం 1 కోటి హెక్టార్లకు పైగా చెట్లను నరుకుతున్నారు. ఇది అటవీ నిర్మూలనకు కారణమవుతుంది. మరో అతిపెద్ద పర్యావరణ సమస్యలలో వాయుకాలుష్యం ఒకటి. దీని కారణంగా ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 42 లక్షల నుండి 70 లక్షలు మంది మరణిస్తున్నారు. ప్రతీ పదిలో తొమ్మిది మంది అధిక స్థాయి కాలుష్య కారకాలను కలిగి ఉన్న గాలిని పీల్చుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. భూమిపై ఉన్న సముద్రామట్టం సంవత్సరానికి సగటున 3.2 మిమీ పెరుగుతున్నాయి. ఈ శతాబ్దం చివరి నాటికి అవి దాదాపు 0.7 మీటర్ల వరకు పెరిగే అవకాశం ఉందని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ పెరుగుదల సముద్ర తీరప్రాంతం ముంపునకు గురై అక్కడ నివాసముండే సుమారు 34 నుండి 48 కోట్ల ప్రజలు సురక్షితమైన ప్రాంతాలుకు వలస వెళ్ళడం కారణంగా వారు వెళ్ళే ప్రాంతాలలో జనాభా పెరగడమే కాకుండా, అక్కడ ఉండే వనరులు అధిక వినియోగానికి గురవుతాయి. ప్రతి గంటకు 300 ఫుట్‌బాల్ మైదానాల పరిమాణంలో అడవులు నరికివేయబడుతున్నాయి. ఇలా కొనసాగితే 2030 నాటికి ఇప్పుడున్న అడవులలో 10% మాత్రమే కలిగి ఉండవచ్చు. రాబోయే 100 సంవత్సరాల లోపులోనే అడవులన్నీ నాశనమయ్యే ప్రమాదం ఉంది. మహాసముద్రాలు భూమి యొక్క వాతావరణంలోకి విడుదలయ్యే కార్బన్డయాక్సైడ్‌లో 30% గ్రహిస్తాయి. వాతావరణంలోని అధిక కార్బన్ డయాక్సైడ్ వలన సముద్ర జలాలు ఆమ్లీకరణ అవడం వలన 2050 నాటికి పగడపు దిబ్బలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు పరిశోధనలలో తేల్చారు. ఆరోగ్యకరమైన నేలలో కనీసం 3 నుండి 6% సేంద్రీయ పదార్థం ఉంటుంది. అయితే ప్రపంచంలో దాదాపు ప్రతిచోటా ఉండవలసిన దాని కంటే చాలా తక్కువగా ఉంటుంది. ఇది నేల కోతకు సంకేతం.

### పరిష్కారాలు:

**వాహనాలకు వాడే పెట్రోలులో ఇథనాల్ శాతం పెంచాలి. విద్యుత్ ఆధారిత వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించాలి. హరిత వాయువులు విడుదల చేసే పరిశ్రమలను మూసివేయాలి. నిబంధనలు పాటించని వారిపై చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలి. కార్బన్ పన్నులు విధించాలి. పంటలలో రసాయనక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రీయ పద్ధతులలో వ్యవసాయాన్ని చేపట్టాలి. అటవీ నిర్మూలనను అడ్డుకోవాలి. అక్రమ మైనింగ్ చేసే వారిపై ఉక్కుపాదం మోపాలి. కాగితం నుండి డిజిటల్ కు మారాలి. సింగిల్ యూస్ ప్లాస్టిక్లను నిషేధించాలి. నీటి కాలుష్యాన్ని ఆపాలి. నదుల అనుసంధానం చేయడం వలన వరదల ప్రభావాన్ని తగ్గించవచ్చు. ఘన వ్యర్థాల నిర్వహణపై ప్రజలలో చైతన్యం కలిగించాలి. పర్యావరణ ఆరోగ్యాన్ని కాపాడటంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యమై మనందరి ఆరోగ్యాన్ని కాపాడుకుందాం.**

**జనక మోహన రావు దుంగ**
**ఫోన్: 8247045230**

# ఉక్కిరిబిక్కిరి చేస్తున్న ఉల్లిధరలు



## రోజురోజుకూ పెరుగుతోన్న ధరలు

హైదరాబాద్ :

రాష్ట్రంలో ఉల్లి ఘాటు క్రమంగా పెరుగుతోంది. ధరలతో సామాన్యులు బెంబేలెత్తుతున్నారు. వందరూపాయలకు చేరుకుంటుందని వ్యాపారులు ప్రజలను హెచ్చరిస్తున్నారు. దీంతో కొనుగోళ్లు పెంచుకుంటున్నారు. ఇది నిజమన్నట్లుగా గత నాలుగైదు రోజులుగా కిలోకు ఐదు రూపాయల చొప్పున పెరుగుతోంది. ఇటీవల 25 రూపాయలు ఉన్న ధరలు ఏకంగా 40 నుంచి 65`70కి చేరుకుంది. మార్కెట్‌లోకి వస్తున్న కొద్దిపాటి ఉల్లి ఆయా రాష్ట్రాల అవసరాలకే సరిపోతుండగా మిగతా వాటి కోసం దక్షిణాది రాష్ట్రాలు పోటీ పడుతున్నాయి. ఫలితంగా డిమాండ్ పెరగడంతో ధరలు కూడా అమాంతం పెరుగుతున్నాయి. ఇటీవలి వర్షాల కారణంగా ఉల్లి సరఫరా ఆగిపోయిందని అంటున్నారు. గతేడాదితో పోలిస్తే మార్కెట్‌లకు 4`5 వేల క్వింటాళ్ల మేర సరఫరా తగ్గిపోయింది. దీంతో హోల్‌సేల్ ధరే కిలో రూ. 33కి చేరింది. మరోవైపు కర్నూలు జిల్లాలో సైతం మార్కెట్‌లోకి ఉల్లి అంతగా రావడం లేదు. వర్షాల పరిస్థితుల కారణంగా ఉల్లి సాగు అనుకున్నంత జరగకపోవడంతో తెలంగాణకు అవసరమైన సరఫరా లేక ధర పెరుగుతోంది. హైదరాబాద్ బహిరంగ మార్కెట్‌లో కిలో ఉల్లి రూ. 50 మేర ఉండగా ప్రస్తుతం రూ. 65 నుంచి రూ 75కి చేరింది. ఇది మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెటింగ్ వర్గాలు అంటున్నాయి. పొరుగు రాష్ట్రాల్లో ఇటీవలి వర్షాలు, వరదల కారణంగా దిగుబడి తగ్గడంతో ధర కొండెక్కుతోంది. కేవలం పది రోజుల వ్యవధిలోనే కిలో ఉల్లి ధర రూ. 10 నుంచి రూ. 15 మేర పెరిగింది. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో 70 రూపాయలు పలుకుతుండగా ఇది మరింత పెరిగే అవకాశం ఉంది. రాష్ట్రంలో ప్రధానంగా ఉల్లి సాగు గద్వాల, వనపర్తి, మహబూబ్‌నగర్, సంగారెడ్డి, మెదక్, రంగారెడ్డి, వికారాబాద్, కొంతమేర కామారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లో సాగవుతుంది. రాష్ట్రం నుంచి వస్తున్న ఉల్లితో పూర్తి స్థాయిలో అవసరాలు తీరే అవకాశం లేకపోవడంతో పొరుగు రాష్ట్రాలపై ఆధారపడాల్సి వస్తోంది. సాధారణంగా రాష్ట్ర మార్కెట్‌లకు మహారాష్ట్రలోని షోలాపూర్, ఔరంగాబాద్, నాసిక్, కర్ణాటకలోని శివమొగ్గ, రాయచూర్ ప్రాంతాలు, మధ్యప్రదేశ్‌లోని భోపాల్ నుంచి దిగుమతులు ఉంటాయి. అలాగే ఏపీలోని కర్నూలు నుంచి కూడా ఉల్లి సరఫరా అవుతుంది. అయితే ఈ ఏడాది మహారాష్ట్ర, కర్ణాటకల్లో కురిసిన కుండపోత వర్షాలతో ఉల్లి సాగుకు భారీ నష్టం వాటిల్లింది. దీంతో అక్కడ దిగుబడులు పూర్తిగా తగ్గాయి. ఇటీవలి వరదల కారణంగా ఉల్లి ధరలు పెరగుతాయన్న సంకేతాల నేపథ్యంలో కేంద్రం ఇప్పటికే 50 వేల టన్నుల ఉల్లిని నాఫెడ్ ద్వారా సేకరించి నిల్వ చేసింది. వచ్చే నెలలో ఉల్లి ధరలు మరింత పెరిగిన పక్షంలో నిల్వచేసిన ఉల్లిని మార్కెట్‌లోకి అందుబాటు లోకి తెచ్చి ధరను నియంత్రిస్తామని కేంద్ర ఆహార, ప్రజాపంపిణీ, వినియోగదారులశాఖ మంత్రి రాంవిలాస్ పాశ్వాన్ ఇప్పటికే ప్రకటించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఉల్లి వ్యాపారులు నిల్వలు పెంచకుండా చూడటం, వారిపై నియంత్రణ చర్యలు చేపడితేనే ఉల్లి ధరలకు కళ్లెంపడే అవకాశం ఉంది. లేదంటే ముమ్మందు వంటింట్లో ఉల్లి ఘాటు తప్పేలా లేదని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. దీనిని అధిగమించేందుకు బఫర్ స్టాక్ విడుదల చేసి, నల్లబజారుపై దాడులు చేయాలని సూచిస్తున్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్ట్ పై
# కొనసాగిన విచారణ


**ఆర్థిక అవకతవకలకు ఎవరు బాధ్యులని ప్రశ్నలు**

హైదరాబాద్ :

కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఆర్థిక స్థోమత, క్రమశిక్షణ వైఫల్యానికి ఎవరు బాధ్యత వహిస్తారని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. అధికారులను ప్రశ్నించింది. కమిషన్ ముందు కాళేశ్వరం కార్పొరేషన్ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ వెంకట అప్పారావు, చీఫ్ అకౌంట్ ఆఫీసర్ పద్మావతి, డైరెక్ట్ ఆఫ్ వర్క్స్ అకౌంట్ చీఫ్ ఫణిభూషణ్ శర్మ బుధవారం హాజరయ్యారు. గతంలో దాఖలు చేసిన అఫిడవిట్ల ఆధారంగా కమిషన్ వారిని ప్రశ్నించింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు నిధుల సేకరణ, బిల్లుల చెల్లింపు తదితర అంశాలపై ప్రశ్నించిన జస్టిస్ పీసీ ఘోష్.. కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు, సిబ్బంది, ఉద్యోగుల జీతాలు, చెల్లింపులపై ఆరా తీశారు. కార్పొరేషన్ ద్వారా రుణాలు తీసుకొని బిల్లులు వెంటనే చెల్లించకుండా బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసినట్లు వెంకట అప్పారావు కమిషన్‌కు తెలిపారు. ఫిక్స్‌డ్ డిపాజిట్ ద్వారా వచ్చిన మొత్తాన్ని కార్పొరేషన్ నిర్వహణ కోసం వాడినట్లు చెప్పారు. కార్పొరేషన్ ట్రేడిరగ్ బ్యాలెన్స్ అకౌంట్స్ ప్రతి సంవత్సరం తనిఖీ చేస్తారా? రుణాలు ఎవరి ఆదేశాల మేరకు తీసుకున్నారని కమిషన్ ప్రశ్నించింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాలు, కార్పొరేషన్ బోర్డు ఆమోదం తర్వాత రుణాలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. రుణాలు తీసుకున్న తర్వాత కార్పొరేషన్‌కు ఏమైనా ఆస్తులు వచ్చాయా? అని కమిషన్ ప్రశ్నించగా.. ప్రస్తుతం ఎలాంటి ఆదాయం లేదని, ఆస్తులు రాలేదని అధికారులు బదులిచ్చారు. బిల్లుల చెల్లింపుల నిబంధనల ప్రకారమే జరిగాయని చెప్పారు. కాగ్ నివేదిక గురించి అకౌంట్స్ అధికారులను జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నలు అడిగారు. కాళేశ్వరం ప్రాజెక్టు బిల్లుల చెల్లింపు విషయంలో కాగ్ నివేదికతో అంగీకరిస్తారా? అని అడగ్గా.. ఆడిట్ రిపోర్ట్ ఆధారంగా కాగ్ నివేదిక ఇచ్చిందని అధికారులు తెలిపారు. ఆర్థిక స్థోమత, క్రమశిక్షణా వైఫల్యం విషయంలో తాము స్పందించలేమని చెప్పారు. చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ పద్మావతి కమిషన్ అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా దాటవేశారు.

(ఆధ్యాత్మిక చింతన)

# చెడు అలవాట్లు సులువుగా వెంటపడతాయి



వ్యసనాలకు లోనైన మనిషికి వాటి పర్యవసానం ఎలా ఉంటుందో తెలియదు. వ్యసనపరుడికి తాత్కాలికంగా లభించే ఆనందం, సుఖమే నచ్చుతాయి. అందుకే వ్యసనపరులు వ్యసనపరులతోనే సహవాసం చేస్తారు. గాడిదకు గంధం వాసన తెలియనట్లు, పందికి పరమాన్నపు రుచి తెలియనట్లే` వ్యసనపరుడికి హితవచన మహిమ తెలియదు. ఎందుకంటే సత్యం కఠినంగానే ఉంటుంది. మనిషి సత్యవచస్సులోని ఆంతర్యాన్ని తెలుసుకొని ఆచరిస్తే, ఆ కఠినవచస్సు అమృతమయం అవుతుంది. అనేక వ్యసనాలకు మనిషి బానిస అవుతాడు. అలాంటివాడికి వ్యసనాలను మానుకొమ్మని చెప్పే మాటలు రుచించవు. నిప్పుల్లోకి దూకే మిడతకు ఆ నిప్పు కాల్చివేస్తుందనే సత్యం తెలియదు. అలాగే మంచివాళ్లు చెప్పే మాటలు వారి చెవులకు శూలాల్లా గుచ్చుకొంటాయి. మనిషి బాగుపడాలంటే పెద్దలపట్ల భయమైనా ఉండాలి, లేదా మంచి విషయాలపై భక్తి అయినా ఉండాలి. భయం కాని, భక్తి కాని లేని మనిషి తెగిన గాలిపటంలా ఎక్కడ పతనమవుతాడో ఎవరికీ తెలియదు. చేతులు కాలాక ఆకులు పట్టుకొన్న చందంగా, మనిషి అధోగతి పాలైన తరవాత జ్ఞానోదయమైనా` చేయగలిగిందేమీ ఉండదు. మనిషికి భాగ్యదాయక క్షణాలు ఎప్పుడో కానీ రావు. అలా వచ్చిన వాటిని చక్కగా ఉపయోగించుకొనేవాడికి జీవితం ఆనంద బృందావనం అవుతుంది. ఎవరో రావాలని, ఏదో చేయాలని భ్రమలో మునిగిపోతూ కర్తవ్యాన్ని మరచే మనిషిని దేవుడు కూడా బాగుపరచలేడు.

## ఖోఖోలో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**చేవెళ్ళ సెప్టెంబర్ 24( నినాదం న్యూస్):**
చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలంలోని పిఆర్ఆర్ స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఖోఖో పోటీల్లో మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈ పోటీల్లో శంకర్ పల్లి, చేవెళ్ళ,షాబాద్ మూడు మండలల విద్యార్థులు పాల్గొనగా, ఇందులో అండర్ 14 గర్ల్స్ ఖో ఖో విభాగంలో చేవెళ్ల మోడల్ స్కూల్ విద్యార్థులు ద్వితీయ బహుమతిని సాధించారు. చేవెళ్ల మాడల్ స్కూల్ నూతన ప్రిన్సిపాల్ చిన్నాపు రెడ్డికి విద్యార్థులు అందించగా, ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను అవరోధించాలని అన్నారు. రంగారెడ్డి జిల్లా స్థాయిలో జరిగే ఖోఖో పోటీలకు స్కూల్ నుండి మీనా,నందిని,స్నేహిత ముగ్గురు విద్యార్థులు సెలెక్ట్ అయ్యారు. అండర్ 14 కోకో విభాగంలో గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. జిల్లాస్థాయి పోటీలో సెలెక్ట్ అయిన విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ కార్యక్రమంలో పిడి ఆంజనేయులు నూతన ఉపాధ్యాయులు విద్యార్థులు తతిదరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కమిటీ చైర్మెన్‌లకు సన్మానం



**చెవెళ్ల సెప్టెంబర్ 24( నినాదం న్యూస్):**
చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతనంగా నియమిలైన సందర్భంగా ఛైర్మెన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బేగరి రాములును సమతా సైనిక్ దళ్ రాష్ట్రా ఉప అధ్యక్షులు ఏర్పుల మల్లేష్ ఆధ్వర్యంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారిని శాలువతో సత్కరించి పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ నాయకులు, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయకులు బేగరి ప్రభాకర్,మచ్చనపల్లి రామస్వామి రాంచెంద్రయ్య ఆంజయ్య రాంచెంద్రయ్య రవీందర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా ఇవ్వండి

- రూ. రెండు లక్షల రుణమాఫీ చేయాలి : బిఆర్ఎస్

**కొడంగల్ సెప్టెంబర్ 24( నినాదం న్యూస్):**




రైతులకు రైతుభరోసా నిధులు ఇవ్వాలని బిఆర్ఎస్ బొంరాస్ పేట్ మండల ఉపాధ్యక్షుడు నెహ్రూ నాయక్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం తమ పాలనలో రైతులకు పంటపెట్టుబడి సాయం కింద ఎకరానికి పదివేల రూపాయల చొప్పున రెండువితలుగా అందించేదనీ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గెలిస్తే అధికారంలోకి వచ్చాక ఎకరానికి పదిహేనువేలు అందిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చి పదినెలలు గడుస్తున్నా నేటికీ రైతుభరోసా అందివ్వడం లేదన్నారు. వానాకాలం పంటకు ఇవ్వకపోగా ఇప్పుడు యాసంగి పంటకు ఏకమొత్తంలో ఎకరానికి పదిహేను వేలు అందించి పెట్టుబడి సాయంగా రైతులకు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ కొందరికే అందిందనీ, ఇంకా చాలామంది రైతులకు రుణమాఫీ జరగలేదని, రైతులందరికీ రెండులక్షల రూపాయల రుణమాఫీ అందించాలని కోరారు.

## మెడికల్ కళాశాలలో కౌన్సిలింగ్ ప్రారంభం



**మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 25( నినాదం న్యూస్)**
మెదక్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని వైద్య కళాశాల ప్రిన్సిపల్ రవీంద్ర తెలిపారు. బుధవారం మెదక్ వైద్య కళాశాల తరగతులకు సంబంధించి ప్రిన్సిపల్ రవీంద్ర మాట్లాడారు. 2వ రౌండ్ నేషనల్ పూల్ కౌన్సెలింగ్‌లో 07 మంది విద్యార్థులకు గాను 4 మంది విద్యార్థులు, ఇద్దరు కేరళ నుండి, ఒకరు హర్యానా రాజస్థాన్ నుండి రావడం జరిగింది అన్నారు. కళాశాలకు కావలసిన అన్ని ఫ్యాకల్టీలను రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తుందన్నారు. నిరుపేదలకు వైద్యం అందించే దిశగా ఒక మెదక్ ప్రాంతంలో మెడికల్ కాలేజీని వైద్య సేవలకు ఈ ప్రాంతవాసులు వినియోగించుకునేలాగా అందుబాటులోకి తీసుకువస్తామన్నారు.

## ఉగాది వినోద్ నివాసములో కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం 129 డివిజన్ షాపూర్ నగర్ లోని కళావతి నగర్ వాసులు గాదె వినోద్ తల్లితండ్రుల సంవత్సరిక కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి హాజరై నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రజాక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఉత్సవ వేడుకలకు మేయర్‌కు ఆహ్వానం

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్)**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ని 24వ డివిజన్ కార్పొరేటర్ ఎం.సుజాత, ప్రగతి నగర్ బతుకమ్మ ఉత్సవాల కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారి ఆధ్వర్యంలో నిర్వహించే బతుకమ్మ సంబరాలు ఉత్సవ వేడుకలకు ముఖ్య అతిధులుగా హాజరు కావాలని మేయర్‌కు ప్రత్యేక ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు.

# సుదీర్ఘ కాలం సెలవుల్లో

# టౌన్ ప్లానింగ్‌లో ఏసిపి, టిపిఎస్

- పట్టించుకోని జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి
- స్పందించని ఉన్నతాధికారులు
- ఇదే అదునుగా రెచ్చిపోతున్న అక్రమ నిర్మాణదారులు







**మాదాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ 25 (నినాదం) ప్రతినిధి**
శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారుల ముకుమ్మడి సెలవులు తీవ్ర చర్చనీయాంశం అయ్యింది. 25 రోజుల నుంచి అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహరా, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ రమేష్ దీర్ఘకాలిక సెలవులపై వెళ్లడంపై అంతర్గత వివాదాలే సెలవులు కారణంగా తెలు స్తుంది. అక్రమ నిర్మాణాలకు అడ్డగా మారిన సర్కిల్ 20 పరిధిలోని టీఎన్జీవో కాలనీ, గౌలిదొడ్డి, కేశవ్ నగర్, మధుర నగర్, టెలికం నగర్, రాఘవేంద్ర కాలనీ, శ్రీరామ్ నగర్ కాలనీ ఏ,బి బ్లాక్కులు, గచ్చి బౌలి ప్రాంతాలలో అదనపు అంతస్తుల నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. స్థలం, ప్లాట్ల వివాదాలు అధికంగానే ఉన్నాయి. దీనికి తోడు వివిధ సమస్యలపై కార్యాలయానికి వచ్చి ఫిర్యాదులు చేసేవారు అధికంగా ఉంటారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో కీలకంగా ఉన్న ఇద్దరు అధికారులు సెలవులపై వెళ్లడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తమకు ఎదురవుతున్న ఇబ్బందులు ఎవరికి చెప్పుకోవాలో తెలియక అవస్థలు పడుతున్నారు. కార్యాలయంలో సమస్యలపై వచ్చేవారికి సమాధానం చెప్పే వారే కరువయ్యారు. ఇదే అదనుగా అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. వారి ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. టౌన్ ప్లానింగ్ విభాగంలో సిబ్బంది కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సర్కిల్ 20లో ఇద్దరు అధికారులు సెలవుపై వెళ్లడం సమస్యను మరింత జటిలం చేసింది. ప్రస్తుతం జవాన్లుగా (చైన్ మాన్) కొనసాగుతున్న లక్ష్మీనారాయణ, జావేద్ మరో ఇద్దరు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారు. ప్రస్తుతం టౌన్ ప్లానింగ్ విభాగానికి వారే పెద్ద దిక్కుగా మారారు. వారు కూడా కార్యాలయ ముఖం చూడడం లేదు. ఫీల్డ్ విజిట్ పేరుతో కార్యాలయానికి రాకుండా తప్పించుకొనే ఉద్యోగులు తాజా పరిస్థితులు ప్రజలను మరింత ఇబ్బందుల్లోకి నెట్టేసాయి. సర్కిల్ 20 కార్యాలయానికి నలుగురు టీపీఎస్‌ల అవసరం ఉంది. ఇందులో రవీందర్ రోడ్ రోడ్డు విస్తరణ బాధ్యతలు చూస్తున్నారు. కోర్టు వివాదాల అధికంగా ఉన్న ఈ సర్కిల్ కార్యాలయంలో టిపిఎస్ రమేష్ రికార్డుల నిర్వహణ, డ్రాఫ్టింగ్ చేస్తారనే పేరు ఉంది. ఈ వ్యవహారాలన్నీ గత 25 రోజులుగా పెండింగ్లో ఉన్నాయి.

**జిహెచ్ఎంసి కమిషనర్ త్వరగా స్పందించండి**
టౌన్ ప్లానింగ్ విభాగం కార్యాలయంలో అధికారులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇంతా జరుగుతున్నా ఉన్నతాధికార స్పందించి పోవ దం ఆశ్చర్య పరుస్తుంది. పని ఫారం అధికంగా ఉన్న ఈ సర్కిల్‌లో అధికారులు సుదీర్ఘకాలం సెలవుపై వెళ్లడం సమస్యలు సృష్టిస్తోంది. ఉన్నతాధికారులు స్పందించి వివాదం పరిష్కారం అయ్యేందుకు చర్యలు చేపట్టాలని నగర వాసులు కోరుకుంటున్నారు. అంజయ్య నగర్, టీఎన్జీవో,శ్రీరామ్ నగర్,రాఘవేంద్ర కాలనీలలో రోడ్ల ఆక్రమించి అదనపు అంతస్తులు నిర్వహిస్తున్నారు. ఈ నిర్మాణాలు చూస్తుంటే అసలు టౌన్ ప్లానింగ్ విభాగం అనేది ఉందా అని అనుమానం సామాన్యులు కలుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో అధికారులు సెలవుపై వెళ్లడం వారి స్థానంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడం తీవ్ర వేదనకు గురిచేస్తోంది. జోనల్ కమిషనర్ వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని పలువురు కోరుతున్నారు. యూసఫ్ కూడా సర్కిల్‌కు చెందిన ఒక అధికారిని నియమిం చారని వారి ద్వారానే నిర్మాణాలు కూల్చివేతలు జరగాలని ఇద్దరు అధికారులు డిసితో కారణము కారణంగా తెలుస్తోంది.

అక్రమ నిర్మాణాలు కూల్చివేతల విషయంపై జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ప్రశ్నించడంతోనే ఇద్దరు అధికారులు సెలవుపై వెళ్లారనే ప్రసారం జరుగుతోంది. అక్రమ నిర్మాణాలపై తరచూ ఫిర్యాదులు వస్తుండడంతో

**కూల్చివేతల వివాదమేనా..**

చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని జెడ్‌సి ప్రశ్నించినట్లు తెలుస్తుంది. అక్రమ నిర్మా ణాలు కూల్చేందుకు ప్రత్యేకంగా టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి ఇందుకోసం యూసఫ్ గూడకు చెందిన అధికారిని నియమించారు. కూల్చివేతల కోసం ఎస్పీఎఫ్ విభాగం ఉండగా తామెందుకు చెబుతు న్నారని వారు ప్రశ్నించారు. ఇదే విషయంపై జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డితో ఏసిపి, టిపిఎస్ వాగ్వి వాదం జరిగింది. ఈ వివాదమే ఇద్దరు అధికారులు సెలవులపై వెళ్లడానికి కారణమని తెలిసింది.

## హైదరాబాద్ నగర అభివృద్ధికై ఇండోర్ పర్యటన

**కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**

**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 25 (నినాదం) ప్రతినిధి**
గ్రేటర్ హైదరాబాద్ నగరాభివృద్ధి లక్ష్యాలను పురస్కరించుకుని, మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్ నగరానికి వెళ్లిన గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేటర్లు, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మితో కలిసి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఇండోర్ మేయర్ పుష్యమిత్ర భార్గవ్, ఇండోర్ మునిసిపల్ కమిషనర్ శివమ్ వర్మ ఐఏఎస్, అదనపు కమిషనర్ అభిలాష్ మిశ్రా ఐఏఎస్, ఇతర ఉన్నత అధికారులతో సమావేశం పాల్గొన్నారు. సమావేశంలో ఇండోర్ నగరంలో అమలు అవుతున్న అభివృద్ధి పనులు, మౌలిక వసతులు, పారిశుద్ధ్యం నిర్వహణ, పట్టణాభివృద్ధి అంశాలను ప్రాథమికంగా పరిశీలించారు. గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ఇండోర్‌లో అమలవుతున్న అభివృద్ధి విధానాలను పరిశీలించి, వాటిని గ్రేటర్ హైదరాబాద్ నగరంలో అమలు



చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయనున్నాం అని అన్నారు. ప్రత్యేకంగా, పట్టనాభివృద్ధి, పరిశుభ్రత, రహదారి నిర్వహణలో ఇండోర్ నగరం చూపిన విజయం చాలా అవసరం అని తెలిపారు. ఘన వ్యర్థాల నిర్వహణ, నీటి నిర్వహణ, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ, ఇతర పౌర సేవలు, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు ప్రాధాన్యంగా చేపట్టబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండోర్ మేయర్ పుష్యమిత్ర భార్గవ్, ఇండోర్ మునిసిపల్ కమిషనర్ శివమ్ వర్మ ఐఏఎస్, అదనపు కమిషనర్ అభిలాష్ మిశ్రా ఐఏఎస్, ఇతర ఉన్నత అధికారులు, గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతే లక్ష్యం ముందుకు

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్)**
మహిళా సాధికారతే లక్ష్యంగా జిల్లా సమైక్య ప్రగతి పథంలో ముందుకు పోవడం శుభ పరిణామమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం తెలంగాణ భవన్ లో మెదక్ జిల్లా సమాఖ్య 7వ వార్షిక సర్వ సభ్య సమావేశానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హాజరైనరు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో13063 మహిళా సంఘాల గ్రూపులు కలవని 2024-25 సంవత్సరంలో 214 కోట్ల రుణాలు అందించడం జరిగిందని, మహిళా సంఘాల సభ్యులు 100% అక్షరాస్యత సాధించాలని మహిళ ఆర్థిక స్వాలంబనే లక్ష్యంగా ముందుకు పోతూ సామాజిక కార్యక్రమాలు అయిన బాల్య వివాహాలు జరుగ కుండా చూడాలని, వరకట్న నిషేధం జరిగేలా చూడాలి అన్నారు. తీసుకున్న రుణాలు వినియోగ అవసరాలకు వాడకుండా ఆదాయాభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించుకోవాలి అని, వచ్చిన ఆదాయంతో వినియోగ అవసరాలు



తీర్చుకోవాలి అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులు వివోల ద్వారా సమర్థ వంతముగా నిర్వహించాలి అన్నారు. ఈ సర్వ సభ్య సమావేశంలో 2023-24 వార్షిక సంవత్సరంలో లో జిల్లా సమాఖ్య ద్వారా అమలు పరచిన కార్యక్రమాల నివేదిక చదివి వినిపించడం జరిగిందన్నారు. వార్షిక లెక్కలకు 2024-25 వార్షిక సంవత్సరంలో చేయబోవు ప్రణాళికకు మహాసభ ఆమోదము తెలిపింది అన్నారు. అనంతరం 2023-24 వార్షిక సంవత్సరములో ఉత్తమ ప్రతిభ కనబరచిన తూప్రాన్, మనోహర బాద్, చెగుంట, నర్సాపూర్, హవేలీ ఘనపూర్,మెదక్ మండలాల అధ్యక్షురాళ్ళను సంబధిత మండల ఎపిఎంలను జిల్లా కలెక్టర్ శాలువాతో సన్మానించి, మెమోంటోలు అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి సిఎచ్ శ్రీనివాస్ రావు ,అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి. సరస్వతి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నవనీత, జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు, అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్లు మండల సమాఖ్య ల పదాది కారులు, జిల్లా సమాఖ్య సిబ్బంది పాల్గొన్నారు.

## స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు : కాంగ్రెస్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 నినాదం న్యూస్:**
మర్పల్లి మండలం పట్లూరు గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తి శవంపై పోలీసు యంత్రాంగం ఇన్వెస్టిగేషన్ చేస్తున్న సందర్భంలో అనుమానం కలిగిన వ్యక్తులను స్టేషన్‌కు తీసుకెళ్లి విచారణ జరుపుతున్న సందర్భంలో వారిని కొట్టగా, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ వారి అనుచరులు ఆ సంఘటనలో కావాలని జోక్యం చేసుకొని రాజకీయాలకు ముడి పెడుతూ మర్పల్లిలో అభద్రత వాతావరణాన్ని సృష్టించి స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని వికారాబాద్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్థ సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు వికారాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్‌ను విమర్శిస్తూ, గుర్తుతెలియని శవం వివరాలు సేకరించడంలో చట్టం తన పని తాను చేసుకుంటుందని అధికార యంత్రాంగ విధులకు అడ్డుపడటమే కాకుండా, శాసనసభాపతి పై కార్యకర్తలతో నోటికొచ్చినట్లు విజ్ఞత లేని నినాదాలు చేయించడం సరికాదన్నారు. తాము తలుచుకుంటే రేపటి నుండి వికారాబాద్ నియోజకవర్గంలో బయట తిరగనివ్వమన్నారు, అధికారంలో ఉన్న ఐదేళ్లు నాయకులను కూడా పట్టించుకోని ఆనంద్ నేడు కార్యకర్తలకు అండగా ఉంటాం అనడం సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్థం సుధాకర్ రెడ్డి, రత్నారెడ్డి, మాజీ జెడ్పిటిసి ముత్తార్ షరీఫ్, మాజి సొసైటీ చైర్మన్ కిషన్ నాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామచంద్ర రెడ్డి, రామేశ్వర్, సురేష్, పిల్లారం మల్లేష్, పెండ్యాల అనంతయ్య, శంకర్ నాయక్, మురళి, సన్నీ, వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొడంగల్‌లో సిపిఎం బలోపేతానికి కృషి

- సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.వెంకటయ్య





**కొడంగల్ సెప్టెంబర్ 25 (నినాదం) ప్రతినిధి**
కొడంగల్ నియోజకవర్గంలో సిపిఎం బలోపేతానికి ఉన్న అవకాశాలపై కూడా ప్రణాళికలు రూపొందించినట్లు వక్తలు తెలిపారు. సిపిఎం 3వ మహాసభలు కొడంగల్ పట్టణంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్స్ సీతారాం మరణం పట్ల మహాసభ 5నిముషాల పాటు మౌనం పాటించి సంతాపం తెలిపారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై, ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతుంగా,ప్రజా వ్యతిరేక విధానాలపై భవిష్యత్తులో ప్రజలను చైతన్యం చేసి, ప్రభుత్వంపై చేసే ఉద్యమ పోరాటాలపై చర్చించారు. కొడంగల్ నియోజకవర్గంలో అభివృద్ధి పేరుతో పేద రైతుల భూములు లక్కోవడం సరైంది కాదన్నారు. అనంతరం నూతన మూడు శాఖలకు సిపిఎం కార్యదర్శులను ఎన్నుకున్నారు. దుద్యాల శాఖ కార్యదర్శి- బుస్స చంద్రయ్య,కొడంగల్ శాఖ కార్యదర్శి- మల్లప్ప,దౌల్తాబాద్ శాఖ- కార్యదర్శి సత్యానందం, బొంరాస్ పేట్ కార్యదర్శి- రాములు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మోహన్, సాయికుమార్, అశోక్, లక్ష్మణ్, అంజయ్య, సాయిదాస్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఎంఇఒకి అభినందనలు

**కొడంగల్ సెప్టెంబర్ 25 (నినాదం) ప్రతినిధి**
బొంరాస్ పేట్ మండల విద్యాధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నేనావత్ హరిలాల్‌కు మండల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా విద్యాధికారిని శాలువా పూలదండలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు టియస్ యూటిఎఫ్ మండలాధ్యక్షుడు గౌరారం గోపాల్, జిల్లా ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కార్యదర్శి నడిమింటి మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి నరేందర్ గౌడ్, అలీముద్దీన్, గుంజ వెంకటయ్య, శివరాజ్, రమేష్, ఆనంద్, ప్రశాంత్, శోభరాణి, స్రవంతి, సిఆర్పీలు సోమ్లా, వేణుగోపాల్ పాల్గొన్నారు.

# నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి...

- రోడ్డుప్రమాదంలో బీఆర్ఎస్ నేత మృతి
- మృతదేహంతో డంపింగ్ యార్డ్ ఆఫీస్ ముందు ధర్నా
- నచ్చజెప్పిన ఆర్డీఓ...కాప్రా తహశీల్దార్
- రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన రాంకీ యాజమాన్యం









**కాప్రా, జవహర్ నగర్, సెప్టెంబర్ 25:నినాదం న్యూస్,**
అధికారులు, మున్సిపల్ పాలకవర్గం అలసత్వం ఒక నిండు ప్రాణాన్ని బలి తీసుకుంది. జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి డంపింగ్ యార్డు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు అమరేందర్‌రెడ్డి మృతి చెందిన సంఘటన ఉద్రక్త పరిస్థితులకు దారి తీసింది. జవహర్ నగర్ లో భారీ వర్షాల నేపథ్యంలో డంపింగ్ యార్డ్ సమీపంలో భారీ వరద ప్రవాహం రోడ్డుపై పారుతూ వాహనాలు వెళ్ళాలంటే వెళ్ళలేని దుస్థితి నెలకొంది. నీటి ప్రవాహం అంచనా తెలియక వాహన దారులు గుంతలో పడిపోయిన సందర్భాలు ఉండగా తాజాగా .ఇదే డంపింగ్ యార్డు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అమరేందర్‌రెడ్డి మృతి చెందారు. ఈ సంఘటనపై అమరేందర్‌రెడ్డి కుటుంబసభ్యులతో పాటు గ్రామస్తులు మృతదేహంలో డంపింగ్ యార్డు కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. రాంకీ యాజమాన్యం నిర్లక్ష్యం తోనే అమాయకుల ప్రాణాలు పోతున్నాయని, అయినా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ ఆందోళనకు దిగారు. సంఘటనా స్థలానికి ఆర్డీఓ, కాప్రా తహశీల్దార్‌లు చేరుకుని ఆందోళన కారులకు సముదా యించే ప్రయత్నం చేశారు. చివరకు రాంకీ యాజమాన్యం దిగివచ్చి మృతుడి కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించడంతో ఆందోళన సద్దుమణిగింది. కాగా రాజకీయ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన అమ రేందర్ రెడ్డి ఉప సర్పంచ్ పనిచేశాడు. ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాటం చేసేవాడని గ్రామస్థులు తెలిపారు.

**మృతదేహంతో డంపింగ్ యార్డ్ కార్యాలయంలో ధర్నా....**
మృతదేహాన్ని డంపింగ్ యార్డ్ ప్రధాన కార్యాలయానికి తరలించిన గ్రామస్థులు ధర్నా చేశారు. రాంకీ యాజమాన్యం నిర్లక్ష్యంతోనే అమరేందర్ రెడ్డి చనిపోయాడని ఆరోపించారు. కార్యాలయంలోని అద్దాలు, పూలమొక్కలను ఆందోళనకారులు ధ్వంసం చేశారు. జవహర్ నగర్ మున్సిపల్ కమిషనర్, పాలకవర్గం సభ్యులు, రాంకీ యాజ మాన్యం పూర్తి నైతిక బాధ్యత వహించాలని నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేక లలితాయాదవ్, విక్రంరెడ్డి, మహేందర్ యాదవ్, విక్రం, సందీప్ ముదిరాజ్,తిరుమలరావు, తిమ్మాయిపలి గ్రామస్థులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మృతుడు కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు...**
రోడ్డు ప్రమాదంలో అమరేందర్ రెడ్డి చనిపోవడంతో ప్రతిపక్షాలు, ప్రజాసంఘాల నాయకులు సీఎం డౌన్ డౌన్ అంటూ ఆందోళన చేపట్టారు. గతంలో ఎంపీగా పనిచేసిన రేవంత్ రెడ్డి కి జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్యపై పూర్తిగా అవగాహన ఉందని. సీఎం అయినంకానైనా డంపింగ్ బాధలు పూర్తిగా తప్పుతాయనుకుంటే ఏమాత్రం తప్ప లేదని వాపోయారు. రోడ్డుపై డంపింగ్ రసాయనాలు పారుతుంటే అధికారులు, పాలకులు ఏం చేస్తున్నారని ప్రజలు ప్రశ్నించారు. కలెక్టర్, డంపింగ్ యాజమాన్యం వచ్చి అమరేందర్ రెడ్డి కుటుంబానికి న్యాయం చేయాలని బీష్మించుకుని కూర్చున్నారు.

**మృతుడి కుటుంబానికి రూ. 10లక్షల ఎక్సిగ్రేసియా....**
డంపింగ్ యార్డ్ కార్యాలయానికి చేరుకున్న కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి ఆందోళన చేస్తున్న వారిని సముదాయించి అమరేందర్ రెడ్డి కుటుంబానికి న్యాయం చేస్తామని హామి ఇచ్చారు. అమరేందర్ రెడ్డి కుటుంబానికి రూ. 10 లక్షల ఎక్సిగ్రేషియా రాంకీ యాజమాన్యం ప్రకటిం చింది. ప్రభుత్వం పరంగా మృతుడి కుటుంబానికి న్యాయం చేస్తామని ఆర్డీవో తెలిపారు. త్వరలోనే డంపింగ్ యార్డ్ రోడ్డు సమస్యను శాశ్వత పరిష్కారం చూపుతామని పేర్కొన్నారు.

### అదుపుతప్పి...వ్యాను కిందపడి మృతి

జవహర్ నగర్ డంపింగ్ యార్డు సమీపంలో చెరువు నీటి వరద నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... స్థానిక చెరువు నీరు రోడ్డుపై పారడంతో భారీ గుంతలు ఏర్పడ్డాయి. తిమ్మాయిపల్లికి చెందిన కందాడి అమరేందర్ రెడ్డి (50) పని నిమిత్తం నగరానికి వెళ్దామని తన గ్రామం నుండి బయలుదేరాడు. డంపింగ్ యార్డ్ సమీపానికి రాగానే రోడ్డుపై భారీ వరద ప్రవాహం వస్తుండగా, వెళ్ళలేనని భావించి తిరిగి పయనమయ్యాడు. ఈ క్రమంలో అతని యాక్టివా వాహనం అదపుతప్పగా, నీళ్ళలో నుంచి వేగంగా దూసుకొచ్చిన డీసీఎం అమరేందర్ రెడ్డి తలపై నుండి వెళ్ళడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అమరేందర్ రెడ్డికి భార్య ప్రమీల, కుమారుడు ఉన్నారు.

### అమరేందర్ రెడ్డి ది రాజకీయ కుటుంబ నేపథ్యం...

మృతుడు అమరేందర్ రెడ్డి రాజకీయ కుటుంబం నేపథ్యం నుంచి వచ్చాడు. అమరేందర్ రెడ్డి తల్లి మాజీ సర్పంచ్, భార్య ప్రమీల ఎంపీటీసీగా పనిచేశారు. బీఆర్ఎస్ పార్టీలో కీలకంగా వ్యవహరిస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా పోరాటం చేసేవాడు. తిమ్మాయిపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడపడంతో తనదైన శైలి ఉంది. రోడ్డు ప్రమాదంలో అమరేందర్ రెడ్డి చనిపోయాడని గ్రామస్తులకు తెలియడంతో తండొపతండాలుగా ప్రజలు వచ్చి కన్నీరుమున్నీరయ్యారు. ప్రజలందరితో కలుపుగొలుపుగా ఉండే అమరేందర్ రెడ్డి చనిపోవడం కలిచివేస్తుందని, బీఆర్ఎస్ పార్టీ మంచి నాయకుడిని కోల్పోయిందని నాయకులు అన్నారు.

# రాజీ మార్గం రాజ మార్గం

**- 28న జాతీయ లోక్ అదాలత్**

**- జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 నినాదం న్యూస్**



రాజీమార్గం రాజమార్గమని, పగ, ప్రతీకారాలతో ఏమీ సాధించలేమని, రాజీపడితే ఇద్దరూ గెలిచినట్లేనని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 28న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ సూచించారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు. రాజీ పడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులలో, ఇతర రాజీ పడదగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని, చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని ఎస్పీ కిరణ్ ఖరే సూచించారు. పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుళ్ళు, పోలీసులు రాజీ పడదగిన కేసులను గుర్తించి, ఇరువర్గాలను, పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి, రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే తెలిపారు.

## క్లీన్ ఇండియా మిషన్‌లో అందరూ భాగస్వాములు కావలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి నారాయణ బాబు
- జిల్లా ప్రధాన న్యాయస్థానంలో స్వచ్ఛత హి సేవా



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 నినాదం న్యూస్**

క్లీన్ ఇండియా మిషన్‌లో అందరూ భాగస్వాములు కావాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి నారాయణ బాబు అన్నారు. బుధవారం నాడు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు ప్రాంగణం లో జరిగిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో జడ్జి పాల్గొని కోర్టు సిబ్బంది న్యాయవాదులతో కలిసి పరిసరాలను పరిశుభపరిచారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకున్నప్పుడే ప్రజల ఆరోగ్యాలు బాగుంటాయని అన్నారు. క్లీన్ ఇండియా మిషన్ లో భాగంగా నిర్వహించే ఈ కార్యక్రమం అక్టోబర్ ఒకటి వరకు జిల్లాలోని కోర్టు ప్రాంగణాల్లో జరుగుతుందని జడ్జి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్రా రావు, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శ్రీ కూనూరి సురేష్, ప్రధాన కార్యదర్శి శ్రీ బల్ల మహేందర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏదులాపురం శ్రీనివాస్, న్యాయవాదులు మంగళపల్లి రాజ్ కుమార్, లతీఫ్, సంగేమ్ రవీందర్, ఆరేళ్ళ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గుండెపూడి గౌడ సంఘం సొసైటీ అధ్యక్ష ఎన్నిక ఏకగ్రీవం



**దోర్నకల్ /మరిపెడ సెప్టెంబర్ 25(నినాదం న్యూస్ )**

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో బుధవారం గౌడ సొసైటీ సంఘం కులస్తులు అందరూ కలిసి గౌడ సొసైటీ సంఘ అధ్యక్షుని ఏకగ్రీవంగా రేఖ శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ అందరికీ ఎల్లవేళలా సంఘం తరఫున అందుబాటులో ఉంటానని, సొసైటీ సంఘంలో ఎటువంటి లోటుపాట్లు జరగకుండా అన్ని విధాలుగా ముందుకు తీసుకుపోతానని అన్నారు. గౌడ సభ్యత్వం లేనివారు యువకులకు అర్హులైన ప్రతి ఒక్కరికి గౌడ సభ్యత్వం ఇప్పిస్తామన్నారు. గ్రామంలో గౌడ సంఘం సొసైటీలో ప్రతి సంవత్సరం దసరా ముందు గౌడ కులస్తులందరూ మిద్దెలు వేసి ప్రతి సంవత్సరం తాళ్లు పంచుకుంటారని అది సంఘం ఆనవాయితీ అని అన్నారు. ఈ ఎన్నిక కార్యక్రమంలో పెద్ద గౌడ్ బోడపట్ల రవి,సారక్కల గౌడ్ రేఖ వెంకన్న, యూత్ అధ్యక్షులు బోడుపట్ల చిరంజీవి ఉపాధ్యక్షులు రేఖ నరేష్ ,బోడపట్ల అశోక్, రేఖ ప్రవీణ్ కుమార్, గౌడ పెద్దలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలుగు విశ్వవిద్యాలయంకు పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలి



**కాటారం సెప్టెంబర్ 25 నినాదం న్యూస్**

తెలుగు విశ్వవిద్యాలయంకు పొట్టి శ్రీరాములు పేరును కొనసాగిం చాలని ఎబినెట్ నిర్ణయంలో పేరు మార్పునకు తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని భూపాలపల్లి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఇచ్చిన పిలుపుమేరకు కాటారం మండల ఆర్యవైశ్యులు కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్‌కు బుధవారం వినతిపత్రం ఇచ్చారు. పొట్టి శ్రీరాములు ఏ రాష్ట్రానికి ఒక ప్రాంతానికి చెందిన వ్యక్తి కాదని దేశం గర్వించదగ్గ నాయకుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు పవిత్రం శ్రీనివాస్, మండల శాఖ అధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్, కోశాధికారి కముటాల రవిందర్, ఎం ఎల్ ఎన్ మూర్తి, బచ్చు ప్రకాష్ ,అల్లాడి శ్రీనివాస్, కలికోట శ్రీనివాస్, దారం నగేష్ కుమార్, మద్ది కమల మనోహర్ లు పాల్గొన్నారు.

## సమాజ సేవకులు పెండం కృష్ణ దాతృత్వం

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్)**

గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సాధించిన సమాజ సేవకులు పెండంకృష్ణ తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. బుధవారం నూతనకల్ మండలం సోమ్లా తండా ప్రాథమికోన్నత పాఠశాలకు దేశ నాయకుల చిత్రపటాలను, మెడికల్ కిట్టు, వాటర్ క్యాన్, ఆట వస్తువులను, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీదేవితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశభక్తిని పెంపొందించడానికి దేశ నాయకుల పటాలు ఎంతగానో తోడ్పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మామిడి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.





## మణుగూరు భారజల కర్మాగారంలో

# హైడ్రోజన్ సల్ఫైడ్ లీక్

**చుట్టు ప్రక్కల గ్రామాల్లో ఆందోళన**

**వాంతులు విరేచనాలతో అస్వస్థత**

**నివారణ చర్యలు చేపట్టినట్టు ప్లాంట్ వెల్లడి**



**సెప్టెంబర్ 25( నినాదం న్యూస్) :** భారతదేశంలోని రెండవ అతిపెద్ద భారీ నీటి ఉత్పత్తి కేంద్రం అను శక్తి విభాగం ఆటోమేటిక్ ఎనర్జీ హెవీ వాటర్ ప్లాంట్ ను, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరుకి ఐదు కిలోమీటర్ల దూరంలో మిట్ట గూడెం ప్రాంతంలో 1984లో నిర్మించారు. ప్లాంట్ అను శక్తి విభాగము నుంచి మంగళవారం ఉదయం గ్యాస్ లీక్ అయింది. దీంతో మురిగిన కోడి గుడ్డు వాసనతో గాల్లో కలిసిపోయి అనేకమంది అస్వస్థత గురైనట్లు సమాచారం. ఈ హైడ్రోజన్ సల్ఫేడ్ వాయువును పీల్చిన వారికి వాంతులు విరోచనాలు తలనొప్పితో అశ్వస్థ గురైనట్లు సమాచారం. సమాచారాన్ని ఆటోమేటిక్ ఎనర్జీ భారజల కర్మాగారం మేనేజర్‌కు సమాచారం అందించినట్లు తెలుస్తోంది. దీంతో ప్రజలు భయపడి సుదీర్ఘ ప్రాంతాలైన మణుగూరు భద్రాచలం పాల్వంచ ప్రాంతాలకు తరలి వెళ్తున్నట్లు సమాచారం. ప్లాంట్ మేనేజర్ ఆదేశాలతో అను శక్తి విభాగానికి చెందిన ఆటోమేటిక్ ఎనర్జీ విభాగంలో చిన్న లోపం ఏర్పడినట్లు సమాచారం. ఈ లోపాన్ని వెంటనే సరిదిద్దుతామని ఆటోమేటిక్ ఎనర్జీ ప్లాంట్ మేనేజర్ ఇంజనీర్స్ ఇండియా లిమిటెడ్ వారు ప్రకటించినట్లు సమాచారం. భారతదేశంలోనే అతిపెద్ద అను శక్తి విభాగానికి చెందిన అతిపెద్ద ప్లాంట్‌గా పేరుపొందింది. భారతదేశంలోనే ఈ హెవీ వాటర్ ప్లాంట్ మూడు ప్రాజెక్టులను నిర్మించగా, ఇందులో మణుగూరు హెవీ వాటర్ ప్లాంట్ రెండో ప్రాజెక్ట్‌గా పేరు ప్రతిష్టలు సాధించుకుంది. ఇది హెవీ వాటర్ బోర్డు ఫ్లాగ్ సీట్ ప్లాంట్ న్యూక్లియర్ అను శక్తి గ్రేడ్ హెవీ బార్డర్ ఉత్పత్తి చేస్తుంది. ఈ హెవీ వాటర్ ప్లాంట్‌లో మంగళవారం ఉదయం కార్మికులందరూ పనుల బిజీలో ఉండగా అనుకోకుండా, న్యూక్లియర్ విభాగం నుండి ఆకస్మికంగా హైడ్రోజన్ సల్ఫైడ్ వాయు లీకై గాల్లో కలిసిపోయింది. దీంతో చుట్టుపక్కల ఉన్న మెట్టగూడెం జగ్గారం కళ్యాణపురం అశ్వాపురం తదితర గ్రామాల్లో ప్రజలు అస్వస్థత గురైనట్లు సమాచారం. అస్వస్థత గురైన ప్రజల్లో ఆందోళన మొదలవుతుండగానే చాలామందికి వాంతులు విరేచనాలు తలనొప్పి బాధపడుతూ పలు వైద్యశాలలకు పరుగులు పెడుతున్నారు. ఈ హైడ్రోజన్ సల్ఫైడ్ వాయు చాలా ప్రమాదకరమని ఇది గాలి ద్వారా వ్యాప్తి చెంది గాలిని పీల్చిన ప్రజలకు తీవ్ర అస్వస్థత చేకూర్చి ఆ తర్వాత ప్రాణాపాయం కూడా జరిగే అవకాశం ఉన్నట్లు పరిశీలికులు భావిస్తున్నారు. ఈ హెవీ వాటర్ ప్లాంట్ బొగ్గు ఆధారిత క్యాప్టిల్ పవర్ ప్లాంట్ ద్వారా, నీటి ఆధారిత ద్రవపదార్థాలతో ఘన పదార్థంతో మిక్సింగ్ అయి ఈ హెవీ వాటర్ ఉత్పత్తి అవుతుందని సమాచారం. ఒక లక్ష లీటర్ల నీటితో బొగ్గు ఆధారిత పదార్థాలతో మిళితమై బాయిల్డ్ తర్వాత ఒక్క లీటర్ హెవీ వాటర్ వస్తుంది. ఈ వచ్చిన హెవీ వాటర్ విలువ కోట్ల రూపాయలు విలువ చేస్తుందని,ఈ ఐ ఎల్ ఇంజనీర్స్ ఇండియా విభాగం వారి ఆధ్వర్యంలో ప్లాంట్ నడుస్తుంది. ఈ ఫ్యాక్టరీ నిర్మాణం అనంతరం చుట్టుపక్కల ప్రాంతాల గ్రామాలకు త్రాగునీరు విద్య మొదలైన ప్రమాణాలను హెవీ వాటర్ ప్లాంట్ అందిస్తుంది. ఇది ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా మరియు శక్తి వినియోగం తగ్గించబడి ఉంటుంది. ఇది హెవీ వాటర్ ప్లాంట్ అద్భుతమైన సేఫ్టీ రికార్డు నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ ఆటోమేటిక్ ఎనర్జీ రెగ్యులేటరీ బోర్డు మొదలైన వాటి నుండి భద్రత అవార్డులు పొందిన ప్లాంట్. అటువంటి అను శక్తి ఆటోమేటిక్ ఎనర్జీ విభాగం నుంచి హైడ్రోజన్ సల్ఫైడ హెచ్2ఎస్ఓ ఫోర్ సల్ఫైడ్ వాయు మురిగిన కోడిగుడ్డు వాసనతో రావటం చుట్టుపక్కల ప్రజల్లో ఆందోళన మొదలైంది. ఈఐఎల్ ఇంజనీర్స్ ఇండియా లిమిటెడ్ వారు ప్రకటించిన హెచ్చరికలతో కూడిన బోర్డులను కూడా ఈ ప్లాంట్లో అమర్చడం జరిగింది. ఎప్పుడైనా ఎక్కడైనా అనివార్య సందర్భాల్లో హైడ్రోజన్ సల్ఫైడ్ వాయు లీక్ అయితే పాటించవలసిన జాగ్రత్తలు గురించి కూడా ఫ్యాక్టరీలో బోర్డు ద్వారా ప్రచారం చేయడం జరిగింది. ఈ గ్యాస్ లీక్ పై ప్రజలు ఆందోళన పడుతూ హెవీ వాటర్ ప్లాంట్ లో ఉన్న ఇంజనీరింగ్ విభాగానికి ఫిర్యాదు చేశారు. ఈ హైడ్రోజన్ సల్ఫైడ్ వాయు లీకైన సందర్భంలో ఇంజనీర్స్ హుటాహుటిన తరలి వెళ్లి ఆ విభాగంలో నివారించే చర్యలు చేపడుతున్నట్లు సమాచారం.

## మణుగూరులో కొండ బాపూజీ కాంస్య విగ్రహం

**ప్రతిష్ఠించిన ఎమ్మెల్యే పాయం**



**మణుగూరు సెప్టెంబర్ 25( నినాదం న్యూస్) :**

కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహాన్ని మణుగూరులో స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమకారుల లో ప్రముఖుడిగా పేరున కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు ఎన్నటికీ మర్చిపోలేము అని కొనియాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ కొమరం భీం జిల్లా వాంకిడి గ్రామంలో 1915 సెప్టెంబర్ 27న జన్మించాడని అన్నారు. ఆయన బాల్యం నుండే రాజకీయాలపై మక్కువ కనపరుస్తూ గ్రామాల్లో ప్రజా ఉద్యమాలు చేపడుతూ ఉండేవాడని ఆయన అన్నారు. తెలంగాణలో స్వతంత్ర ఉద్యమకారుడుగా నికార్సైన తెలంగాణ వాదిగా తెలంగాణ కోసం పోరాటపటమను ఎత్తుకున్న మహానుభావుడు అని ఆయన అన్నారు. 1969 సంవత్సరంలో మంత్రి పదవిని కూడా ప్రజల కోసం తృణపాయంగా వదిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్తని కొనియాడారు. 1969 నుండి 2009 వరకు తెలంగాణ ఉద్యమంలో పాల్గొని పేద బడుగు వర్గాలకు రాష్ట్ర చేనేత సహకార రంగానికి విశేషాలు సేవలు అందించిన మహానుభావుడు కొండా బాపూజీ అని అన్నారు. స్వతంత్ర ఉద్యమంలో కొండా బాపూజీ గాంధీ నెహ్రూ సుభాష్ చంద్రబోస్ లాంటి నేతలతో కలిసి స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొనడం జరిగిందని అన్నారు. 1942లో గాంధీ గారితో రజాకార ఉద్యమంలో పాల్గొని శాంతిని ప్రకటించిన నేతల్లో బాపూజీ ఒకరని ఆయన అన్నారు. నేటి యువత బాపూజీ చూపించిన బాటలో నడవాలని ఆయన ఉద్యమ స్ఫూర్తిని ప్రతి ఒక్కరు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. రాజకీయాల్లోనే ఉంటూ పేద బడుగు వర్గాలకు సహాయ సహకారాల్లో పాల్గొంటూ ఉండేవాడని అన్నారు.

## స్కేటింగ్‌లో శ్లోక కిరణ్‌కు గోల్డ్ మెడల్

- రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

**సత్తుపల్లి, సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్)**



సత్తుపల్లి పట్టణ సీఐ టి. కిరణ్ కుమార్తె శ్లోక కిరణ్ స్కేటింగ్ పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించి తండ్రి పేరు నిలబెట్టింది. ఖమ్మం జిల్లా, రోరల్ స్కేటింగ్ చాంపియన్ షిప్ 2024 వారి ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో నిర్వహించిన జిల్లా స్థాయి స్కేటింగ్ కాంపిటేషన్ పోటీల్లో సత్తుపల్లి మండలం, గంగారం సాయి స్ఫూర్తి డి.ఏ.వి స్కూల్ విద్యార్థిని శ్లోకా కిరణ్ జిల్లా స్థాయిలో పథమ, ద్వితీయ బహుమతులు సాధించి పాఠశాల పేరును నిలబెట్టింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ తణుకు శేషసాయిశ్రీ మాట్లాడుతూ విద్యార్థిని శ్లోకా కిరణ్ అండర్ 7-9 కాడేట్ రింక్ 4.1, (200మీటర్లు) విభాగంలో సిల్వర్ మెడల్, రోడ్, 3 (100 మీటర్లు ) విభాగంలో గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్ర స్థాయిలో త్వరలో జరిగే రోరల్ స్కేటింగ్ పోటీలకు శ్లోక కిరణ్ ఎంపికైనట్లు ప్రిన్సిపల్ తెలిపారు. విజేతకు, విద్యార్థికి శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ కె.కుమార్ స్వామి, అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ రాములు, పి.డి.ఎం రామిశెట్టిలను సాయి స్ఫూర్తి హానర్ చైర్మన్, రాజ్య సభ సభ్యులు బండి పార్థసారథిరెడ్డి, డీఏవి ఏపి జోన్ రీజనల్ ఆఫీసర్ పీర్కే ప్రసాద్, సాయి స్ఫూర్తి కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విద, సాయి స్ఫూర్తి కళాశాల ప్రిన్సిపల్ శేషారత్న కుమారిలు జిల్లా స్థాయిలో బహుమతులు సాధించిన శ్లోక కిరణ్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## 27న యోగా టీచర్ పోస్టులకు ఇంటర్వ్యూలు

**- ప్రాంతీయ ఆయుష్ శాఖ ఆర్ డీడీ ప్రమీలాదేవి, తనుజారాణి**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 నినాదం న్యూస్**

ఉమ్మడి జిల్లాలోని వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, ములుగు,భూపాలపల్లి జిల్లాల్లోని ఆయుష్ ఆరోగ్య కేంద్రాల్లో యోగా శిక్షకుల నియామకం చేపడుతున్నట్లు ప్రాంతీయ ఆయుష్ శాఖ ఆర్ డీడీ ప్రమీలాదేవి, ఆయుష్ జిల్లా ఇన్చార్జి డా.తనుజారాణి తెలిపారు.యోగా టీచర్ల నియా మకానికి సెప్టెంబర్ 27న వరంగల్ ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రిలో ఉదయం 10 గంటలకు ముఖాముఖి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు ఆయుష్శాఖ ఆర్డీడీ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## 26 నుండి గ్రామపంచాయతీ సిబ్బందికి హెల్త్‌క్యాంపులు

**చౌటుప్పల్,సెప్టెంబరు 25(నినాదం న్యూస్):**

స్వచ్ఛత ఈ సేవలో సఫాయి మిత్ర సురక్ష శిబిరాలలో భాగంగా ఈనెల 26 నుండి గ్రామపంచాయతీ సిబ్బందికి హెల్త్‌క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు. 26న మల్కాపూర్ ,కొయ్యలగూడెం, డినాగారం, కుంట్లగూడెం, తంగడపల్లి హెల్త్ సబ్‌సెంటర్‌లో 27న చిన్న కొండూరు, జై కేసారం,లింగోజిగూడెం, పంతంగి హెల్త్ సబ్ సెంటర్లలో గ్రామ పంచాయితీ సిబ్బందికి హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంబంధిత సబ్ సెంటర్ మెడికల్ ఆఫీసర్‌చే పంచాయతీ సిబ్బందికి పరీక్షలు నిర్వహించి మెడిసిన్ పంపిణీ చేస్తారని, ఇట్టి అవకాశాన్ని పంచాయతీ సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కాటమయ్య రక్షక కవచంపై శిక్షణ



**ఆళ్లపల్లి సెప్టెంబర్ 25 నినాదం న్యూస్**

గీత కార్మికులు ప్రమాదాల బారిన పడకుండా కాటమయ్య రక్షక కవచం కాపాడుతుందని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి ఇందిరా అన్నారు. బుధవారం మండల పరిధిలోని మర్కోడు గ్రామంలో గుండాల, ఆళ్లపల్లి, మర్కోడు గ్రామాల గౌడన్నలకు సీనియర్ అసిస్టెంట్ మానస, జూనియర్ అసిస్టెంట్ నాగనంద్, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, మొదటగా ఎల్లమ్మ తల్లి గుడి సన్నిధానంలో మొక్కలు నాటి ఎల్లమ్మ తల్లికి పూజలు నిర్వహించి గీత కార్మికులకు తెలంగాణ కల్లుగీత కార్మికుల ఆర్థిక సంగం హైదరాబాద్ సహకారంతో అందజేయనున్న కాటమయ్య రక్ష కవచం సేఫ్టీ కిట్స్ పై శిక్షణ ఇచ్చారు. ఇందిరా మాట్లాడుతూ... గీత కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం కాటమయ్య రక్షక కవచాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ యాకోబ్ పాషా, రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, ట్రైనర్స్ అనంతుల చంద్ర, శ్రీరామ్ గౌడ్ ఆకుల రమేష్, నరేష్, గౌడ సంఘ పెద్దలు తాళ్లపల్లి వెంకన్న, యాసారపు బాబు, కాసబోయిన వెంకటేశ్వర్లు, తాళ్లపల్లి రమేష్, బత్తిని సాయన్న, యాసారపు వెంకన్న, శ్రీరామ్, సమ్మయ్య, తాళ్లపల్లి నవీన్, చిరంజీవి, కోటేష్, వగలబోయిన సతీష్, గీత కార్మికులు, గౌడ సంఘం యూత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లపల్లి ఎంఈఓగా శాంతారావు బాధ్యతలు స్వీకరణ



**ఆళ్లపల్లి సెప్టెంబర్ 25 నినాదం న్యూస్**

ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతుల ప్రక్రియలో భాగంగా ఆళ్లపల్లి మండలానికి నూతనంగా జడ్పిహెచ్ఎస్ పాఠశాలకు పిజిహెచ్ఎం కాంప్లెక్స్ హెడ్మాస్టర్‌గా ఉంటూ నోడల్ ఆఫీసర్గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు ఎంఈఓగా శాంతారావు బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. మండల కాంప్లెక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్కోడు హెడ్ మాస్టర్ బాబూలాల్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సరోజినీ, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి హతిరామ్, టిఎస్ టిటిఎఫ్ మండలాధ్యక్షులు ఇస్లావత్ నరేష్, సీఆర్పీ రామయ్య, ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల్లోకి చేరని చేప పిల్లలు

- చెరువులు నిండినా... జాప్యం
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 2,431 చెరువుల ఎంపిక
- పూర్తయిన టెండర్ల ప్రక్రియ
- ఆలస్యమైతే నష్టమంటున్న మత్స్య కార్మికులు



**కోదాడ, సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్):**

వర్షాలకు చెరువులు,జలకళను సంతరించుకున్నాయి. భారీ వర్షాలు కురవడంతో గ్రామాల్లో చెరువులు నిండాయి. పలు చెరువులు అలుగులు కూడా పోశాయి. ప్రస్తుతము చెరువుల్లో నీరు సమృద్ధిగా ఉంది. చేప పిల్లలను చెరువుల్లో పోసేందుకు మంచి అవకాశం. కానీ ఇంతవరకు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా చేప పిల్లలను చెరువుల్లో పోసే కార్యక్రమం ప్రారంభం కాలేదు. జూలై, ఆగస్టు మాసాల్లో చేప పిల్లలను పోయాల్సి ఉండగా కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో జాప్యం జరుగుతోంది. చేప పిల్లలను పోసేందుకు ముహూర్తం ఖరారు కావడం లేదు. పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వము గ్రీన్ సిగ్నల్ ఇచ్చినప్పటికీ ముందుకు సాగని పరిస్థితి నెలకొంది. ఎంతోమంది మత్స్య కార్మికులు చేపల పెంపకంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అధికారులు చెరువులను ఎంపిక చేసి ఎన్ని చేప పిల్లలను చెరువుల్లో వదలాలో లక్ష్యాన్ని నిర్ణయించారు. మూడు పర్యాయాలు టెండర్లను పిలిచినప్పటికీ ఆశించిన స్థాయిలో కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు. ఈ క్రమంలో చేప పిల్లలు చెరువుల్లో వదలడానికి ఆలస్యం అవుతుంది. సెప్టెంబర్ మాసం వచ్చినప్పటికీ చేప పిల్లలను వదలకపోవడంతో మత్స్య కార్మికులు ఆందోళన చెందుతున్నారు. ఉపాధి కోల్పోతున్నామని వాపోతున్నారు. మొదటిసారిగా జూలై 10న చేప పిల్లలను విడుదల చేసేందుకు టెండర్లను ఆహ్వానించారు. ఒక్కరు కూడా ముందుకు రాలేదు. ఆ తర్వాత ఆగస్టు 2 వరకు టెండర్ల గడువును పొడిగించారు. అయినప్పటికీ కాంట్రాక్టర్లు స్పందించలేదు. తిరిగి మూడోసారి ఆగస్టు 23న టెండర్లను పిలిచారు. మూడోసారి ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 12 మంది కాంట్రాక్టర్లు ముందుకు వచ్చారు. మత్స్యశాఖ నిబంధనల మేరకు ఆగస్టు మొదటి వారంలో చేప, రొయ్య విత్తనాల పంపిణీ ప్రారంభించి సెప్టెంబర్ రెండో వారంలో పూర్తి చేయాల్సి ఉంటుంది. కాంట్రాక్టర్లు ముందుకు రాని కారణంగా మరింత జాప్యం నెలకొంది. అదునులో చేప పిల్లలను చెరువుల్లో విడుదల చేయకపోతే వాటి ఎదుగుదలపై ప్రభావం ఏర్పడుతుందని మత్స్య కార్మికులు అభిప్రాయపడుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 2,431 చెరువులను మత్స్యశాఖ అధికారులు ఎంపిక చేశారు. ఆయన చెరువుల్లో 12.12కోట్ల చేప పిల్లలు వదిలేలా లక్ష్యాన్ని నిర్ణయించారు. ఇందుకు గాను ప్రభుత్వము 14.41 కోట్లు అంచనా తయారు చేసింది. ఆలస్యంగా చేప పిల్లలను చెరువుల్లోకి వదిలితే ఎదుగుదలపై ప్రభావము కలగనున్నందున సొసైటీలకు డబ్బులు ఇస్తే లబ్ధి జరుగుతుందని మత్స్య కార్మికులు అంటున్నారు. చేప పిల్లల ఎదుగుదల లేకపోతే నష్టం జరుగుతుంది. ఇది ఇలా ఉండగా నల్లగొండ జిల్లాలో 1153 చెరువులు ఉన్నాయి. చేప పిల్లల లక్ష్యం 6.00 కోట్లుగా నిర్ణయించారు. అంచనా వ్యయం ఏడు కోట్లుగా నిర్ధారించారు. సూర్యాపేట జిల్లాలో 620 చెరువులను ఎంపిక చేశారు. చేప పిల్లల లక్ష్యం 3.41 కోట్ల లక్ష్యంగా నిర్ణయించారు. అంచనా వ్యయం 3.91 కోట్లుగా నిర్ణయించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 658 చెరువులను ఎంపిక చేశారు. చేప పిల్లల లక్ష్యం 2.71 కోట్లుగా నిర్ణయించారు. అంచనా వ్యయం 3.5కోట్లుగా నిర్ధారించారు. సూర్యాపేట జిల్లాలో నలుగురు, నల్లగొండ జిల్లాలో ఐదుగురు, యాదాద్రి భువనగిరి జిల్లాలో ముగ్గురు కాంట్రాక్టర్లు ముందుకు వచ్చారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తున్నారు. రెండు మూడు రోజుల్లో చేప పిల్లలను చెరువుల్లో వదిలే కార్యక్రమం చేపట్టనున్నట్లు సమాచారం. గత రెండు మాసాలుగా మత్స్య కార్మికులు చెరువుల్లో చేప పిల్లలను వదిలే విషయమై ఎదురుచూస్తున్నారు. వెంటనే అధికారులు స్పందించి చేప పిల్లలను చెరువుల్లో వదిలేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు మత్స కార్మికులు కోరుతున్నారు.

## మహాముత్తారం ఎంఈఓగా పాశం సంజీవరెడ్డి



**మహాముత్తారం, సెప్టెంబర్ 25 (నినాదం):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం విద్యాశాఖ అధికారిగా ములుగుపల్లి ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పాశం సంజీవరెడ్డి నియామకమయ్యారు. ఈ మేరకు రాష్ట్ర పాఠశాల విద్యాసంచాలకుల కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీచేశారు. సంజీవరెడ్డి మండల నోడల్ అధికారిగా సమర్థవంతమైన సేవలు అందించారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా మండల విద్యాధికారి పోస్టులను భర్తీ చేసింది. గతంలో మండల నోడల్ అధికారిగా పని చేసిన వారిని మండల విద్యాశాఖ అధికారులుగా నియమించింది. ములుగుపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవరెడ్డి మండల విద్యాధికారిగా నియామకం కావడం పట్ల ములుగుపల్లి ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం మండలంలోని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా దీన్‌దయాళ్ జయంతి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25(నినాదం న్యూస్)**
భారతీయ జన సంఘ్ సిద్ధాంతకర్త పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్ రావు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలతో అంకిత భావంగా పనిచేసి పలువురికి ఆదర్శంగా నిలిచిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టు కొండ సత్యనారాయణ, నాయకులు సలిగంటి వీరేంద్ర, ఎండి అబీద్, చల్ల మల్ల నరసింహ, గజ్జల వెంకటరెడ్డి, సైదులు, లక్ష్మణరావు ,పంతంగి సాలయ్య, రమేష్, శ్రీనివాస్ గౌడ్ ఇతరులు పాల్గొన్నారు.

## మండలానికి ఒక విద్యాధికారి నియామకం హర్షణీయం : ఎంఇఒ



**నూతనకల్ సెప్టెంబర్ 25 నినాదం న్యూస్**
ఎన్నో ఏళ్లుగా మండలానికి ఒక మండల విద్యాధికారి లేక పర్యవేక్షణ కుంటుపడిందని, కొత్తగా వచ్చిన ప్రభుత్వం మండలానికి ఒక మండల విద్యాధికారిని నియమించడంపై హర్షం తెలుపుతూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు రేపాక లింగయ్య తెలిపారు. బుధవారం నూతనకల్‌లో ఆయన మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన జిల్లాలకు డిఈఓలను, కొత్తగా ఏర్పడిన మండలాలకు ఎంఈఓ పోస్టులను కూడా మంజూరు చేయడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో అబ్రహం, దేవేందర్,రవి కుమార్,యాదగిరి, రాములు, వెంకటేశ్వర్లు, మధు, ఎస్కె సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్ యోగ ఇన్‌స్ట్రక్టర్‌ల భర్తీకి గ్రీన్ సిగ్నల్

- పార్ట్ టైం పద్ధతిలో రిక్రూట్‌కు ఏర్పాట్లు
- జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డా. చంద్ర

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**
రాష్ట్ర వ్యాప్తంగా 842 యోగా ఇన్‌స్ట్రక్టర్ పోస్టుల భర్తీకి ఆయూష్ శాఖ నుంచి రిక్రూట్ మెంట్ నోటిఫికేషన్ జారీ అయింది. ఇందులో భాగంగా తెలంగాణలో ఉన్న ప్రభుత్వ 421 ఆయుష్ ఆస్పత్రులకు గాను 842 యోగా ఇన్‌స్ట్రక్టర్ పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ ఉద్యోగాలను పార్ట్ టైం పద్ధతిలో రిక్రూట్ చేయనున్నట్లు జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ చంద్ర బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మొత్తం 842 ఉద్యోగాలు ఉండగా ఇందులో 421 పోస్టులను పురుష అభ్యర్థులతో, మరో 421 పోస్టులకు ఫీమేల్ అభ్యర్థులను ఎంపిక చేస్తారన్నారు. ఇంటర్వ్యూ ఆధారంగా భర్తీ చేస్తారని, ఈనెల 27న వరంగల్ లో వాకిన్ ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా అర్హులైన యోగ ఇన్స్టక్టర్లకు ఈనెల 27న ఉదయం 10:00 గంటలకు వరంగల్ లోని రైల్వే స్టేషన్ ముందుగల ప్రభుత్వ ఆయుర్వేదిక్ ఆసుపత్రిలో ఆయుష్ కమిషనర్ ఆయుష్ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు, అర్హులైన యోగ ఇన్స్టక్టర్లు సంబంధిత సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూకు హాజరు కావాలని కోరారు.

## బాబా ఆలయంలో పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి పూజలు



**చింతపల్లి, సెప్టెంబరు 25(నినాదం న్యూస్)**
మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి, నల్గొండ జిల్లా అధ్యక్షుడు డివిఎస్ ఫణికుమార్, ప్రధాన కార్యదర్శి మేకల జానారెడ్డిలు బుధవారం ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద బ్రాహ్మణులు శ్రీపాల్ రెడ్డిని శాలువాలతో ఘనంగా సత్కరించి బాబా చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ డివిజన్ ఐదు మండలాల విద్యాధికారులు, వివిధ మండలాలు, రాష్ట్ర, జిల్లా బాధ్యులతో పాటు మండల అధ్యక్షుడు వాసుదేవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుధీర్ కుమార్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు జగ్రామ్, గౌరవాధ్యక్షుడు నారాయణరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు మాతంగి మల్లికార్జున్, మండల కార్యదర్శి జగన్, సీనియర్ నాయకులు గడ్డం దేవేందర్ రెడ్డి, శేషు, పిల్లుట్ల శేఖర్, ధూపాటి రమేష్, మండల మహిళా కార్యదర్శి ఝాన్సీ, సీనియర్ నాయకులు ఇంద్ర శేఖర్ రెడ్డి, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక భద్రత పథకాలు కలిగి ఉండాలి

- తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ సంతోష్

**మహాముత్తారం, సెప్టెంబర్ 25(నినాదం):**
ప్రతి ఒక్కరు సామాజిక భద్రత పథకాలు కల్గి ఉండాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ సంతోష్ పేర్కొన్నారు. బుధవారం నాడు మండల కేంద్రంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరికీ బ్యాంకుల్లో అకౌంట్ కలిగి ఉండాలని అలాగే సామాజిక భద్రత పథకాలైన పీఎంఎస్‌బీవై, పీఎంజేజేబీవై, ఏపీవై లాంటి పథకాలు అందరూ కలిగి ఉండాలని కోరారు. ఈ పథకాల అనేక ప్రయోజనాలు చేకూరుతాయని ఆయన వివరించారు. అంతకు ముందు కళాజాత బృందం మ్యాజిక్ షో చేస్తూ బ్యాంకు ఖాతాదారులకు కలుగు ప్రయోజనాలు,పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాజాత బృందం విజయ్ , సీఎఫ్ఎల్ కౌన్సిలర్ లు బాలకృష్ణ,రాజేష్, సీఎస్పీ రమాకాంత్, దేవేందర్ లు పాల్గొన్నారు.



# బల్దియా సిగలో మరో మణిహారం

- నైబర్‌హుడ్ ఛాలెంజ్ పోటీలో బల్దియాకు ఎక్సలెన్స్ సర్టిఫికేట్
- బెంగళూరు, ఇండోర్, జబల్ పూర్, కొచ్చిలతో పాటు జిడబ్ల్యూఎంసీకు దక్కిన స్థానం

**వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్)**
బల్దియా సిగలో మరో మణిహారం చేరింది. కేంద్ర ప్రభుత్వ పట్టణాభివృద్ధి గృహ మంత్రిత్వ శాఖ (ఎంఓహెచ్‌యూఏ) ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీ లో స్మార్ట్ సిటీ నగరాలకు సంబంధించి జరిగిన సమావేశంలో గత మూడు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న నర్చరింగ్ నైబర్ హుడ్ ఛాలెంజ్ (ఎన్ఎన్‌సి) పోటీల్లో ఇతర నగరాలతో పోటీపడి ఉత్తమ ప్రదర్శన కనబర్చిన తొలి(టాప్)-5 నగరాలకు కేంద్ర మంత్రిత్వ శాఖ సర్టిఫికేట్ ఆఫ్ ఎక్సలెన్స్ అందజేసినట్లు బల్దియా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర తెలిపారు. ఎన్ఎన్‌సి పోటీల్లో బెంగళూరు, ఇండోర్, జబల్పూర్, కొచ్చి నగరాలతో వరంగల్ మహా నగరం టాప్ -5లో చోటు దక్కడం పట్ల నగర మేయర్ గుండు సుధారాణి హర్షం వ్యక్తం చేసి సర్టిఫికేట్ ఆఫ్ ఎక్సలెన్స్ రావడానికి కృషి చేసిన జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్, ఇంజనీరింగ్ అధికారులను అభినందించారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ సర్టిఫికేట్ ఆఫ్ ఎక్సలెన్స్ మన నగరానికి రావడం మనందరికీ గర్వకారణమని, దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం గతంలో 100 స్మార్ట్ సిటీ నగరాలను ఎంపిక



చేయడం జరిగిందని, తిరిగి అందులో నుండి ఫేజ్ -1లో భాగంగా నర్చరింగ్ నైబర్ హుడ్ ఛాలెంజ్ పేరుతో నిధులు అందజేసి నిర్ణీత సమయంలో పార్కు లను ఏర్పాటు చేయడానికి పోటీలు నిర్వహించిన నేపథ్యంలో నగర వ్యాప్తంగా ఎంహెచ్ నగర్‌లో చిట్టి పార్క్ 56 గంటల రికార్డ్ స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందని, దీనితో పాటు క్రిస్టియన్ కాలనీలో నైనర్హుడ్ పార్క్, కరిమాబాద్ లో గుండు బావి, శ్రీనగర్ కాలనీలో సేన్సోరి పార్క్ ఎల్‌పి స్కూల్‌లో సైన్స్ పార్క్, అంబెద్కర్ కూడలి వద్ద బుద్ధ ప్లాజాలను నిర్దేశిత సమయంలో ఏర్పాటు చేసి డాక్యుమెంటేషన్‌ను ఎంపిక కమిటీకి పంపించడం జరిగిందని, వాటిని పరిశీలించిన కమిటీ దేశవ్యాప్తంగా 5 నగరాల్లో బల్దియాకు ఎక్సలెన్స్ సర్టిఫికేట్ (అవార్డు) ఎంపిక చేసిందని ఫేజ్ -2లో భాగంగా నగరంలో మరి కొన్ని పార్కులను అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం నిధులు అందజేసే అవకాశం ఉన్నట్లు మేయర్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ మిషన్ డైరెక్టర్ రాహుల్ కపూర్ చేతుల మీదుగా ఎక్సలెన్స్ సర్టిఫికేట్(అవార్డు) స్వీకరించి నట్లు ఎస్ఈ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ కార్తీక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాల పంపిణీ



**నూతనకల్ సెప్టెంబర్ 25 నినాదం న్యూస్**
చురుకంటి బక్కమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు విజయ రెడ్డి సుమిత్ర కుటుంబసభ్యుల ఆర్థిక సహకారంతో బుధవారం విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ విద్యార్థులకు నోటు పుస్తకాలు అందించడంలో ఆనందంగా ఉందని విద్యకు పునాది ప్రాథమిక స్థాయిలోనే సక్రమంగా అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఏలేటి నారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బందు కృష్ణయ్య, కోశాధికారి నాగం సుధీర్ రెడ్డి, కోఆర్డినేటర్ షేక్ నాగుల్ మీరా,బోర్డు ఆఫ్ డైరెక్టర్ సాబాది వెంకట్ రెడ్డి, సర్వీస్ చైర్మన్ షేక్ యాకూబ్ అలీ, సాదురామకృష్ణారెడ్డి, వీరన్న, బయ్య రవీందర్ ,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ కాలేదని సొసైటీకి తాళం వేసి నిరసన



**కోదాడ (చిలుకూరు), సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్):**
రుణమాఫీ కాలేదంటూ సొసైటీకి తాళం వేసి సైతం చిలుకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో బుధవారం రైతులు ఆందోళనకు దిగారు. సంఘం సీఈవో నిర్లక్ష్యం కారణంగా డిసెంబర్ 9, 2023 లోపే రుణాలు తీసుకున్న తమ పేర్లు ఆన్ లైన్ చేయకపోవడంతో తాము రుణ మాఫీని కోల్పోయామని రైతులు వాపోయారు. 41 మంది రైతులు సూర్యాపేట కలెక్టరేట్‌లో కలెక్టర్‌కు వినతిపత్రం అందించామని అన్నారు. సమాచారం అందుకున్న కోదాడ రూరల్ సీఐ రజిత ప్యాక్స్ కార్యాలయానికి చేరుకుని కార్యాలయం తాళం తీయించారు. ఆందోళన చేస్తున్న రైతులను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం విడిచి పెట్టారు. ఈ విషయమై ప్యాక్స్ సీఈవో లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రుణ మాఫీకి అర్హులైన రైతుల అందరి వివరాలను ఆన్‌లైన్ చేశామన్నారు. సాంకేతిక కారణాల వలన కొందరికి రుణమాఫీ కాలేదని తెలిపారు. జిల్లా సహకార సంఘం అధికారులు పరిశీలించారని, అందరికీ రుణమాఫీ అవుతుందని వివరించారు.

## సురమాంబ దేవిలా కళ్యాణ మహోత్సవం పోస్టర్ ఆవిష్కరణ

**చౌటుప్పల్ సెప్టెంబర్ 25(నినాదం న్యూస్)**
చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలోని శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వర స్వామి సురమాంబ దేవిలా కళ్యాణ మహోత్సవం పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా పబ్బు రాజు గౌడ్, పెద్ద గౌడ్, ఓరుగంటి శ్రీను గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు మునుకుంట్ల సుధాకర్ గౌడ్, కంఠమహేశ్వరస్వామి గుడి అధ్యక్షులు కాలగోని శ్రీధర్ గౌడ్, ప్రధాన కార్యదర్శ పొట్లపల్లి శివ శంకర్ గౌడ్, ఉప అధ్యక్షులు బుర్ర స్వామి గౌడ్, సందగాళ్ల శేఖర్ గౌడ్, కార్యదర్శిలు మునుకుంట్ల రాజు గౌడ్, పల్లెకాడు దర్శన్ గౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి బుర్ర శివ కుమార్ గౌడ్, కాలగోని అశోక్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ పేరుతో ఫేక్‌మెసేజ్‌లు




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**
సాంకేతిక పరిజ్ఞానాన్ని మంచికి ఉపయోగించకుండా చెడు మార్గాలకు దారులుగా మారుస్తున్నారు. ప్రజల్లో సాంకేతికతపై సరైన అవగాహన లేకపోవడంతో అసాంఘీక కార్యకలాపాలకు తెరలేపుతున్నారు. ఇటీవలి కాలంలో సైబర్ నేరాల సంఖ్య రోజురోజుకు పెరుగిపోతున్నాయి, అమాయకులను బలి చేస్తున్న సైబర్ నేరగాళ్లు ఏకంగా జిల్లా కలెక్టర్ పేరుతోనే మోసం చేసేందుకు ప్రయత్నం చేశారు. ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పేరుతో సైబర్ నేరగాళ్లు ఫేస్‌బుక్‌లో నకిలీ ఖాతా సృష్టించి ఆ ఖాతాను ఉపయోగించుకుని పలువురి నుంచి డబ్బు వసూలు చేసేందుకు సైబర్ నేరగాళ్లు యత్నిస్తున్నట్లు తెలుస్తోంది. కలెక్టర్ మీటింగ్‌లో ఉన్నానని, అర్జెంట్ డబ్బులు కావాలంటూ 998 886747021 ఉజ్బెకిస్తాన్ నంబర్ నుంచి సందేశం పంపిన సబైర్ నేరగాడు డబ్బులు ఫోన్‌పే చేసి, స్క్రీన్ షాట్ షేర్ చేయాలని కోరాడు. ఈ పలువురికి మేసేజ్‌లు పంపించడంతో గమనించిన కలెక్టర్ దివాకర టిఎస్ వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన అసలు ఫేస్‌బుక్ అకౌంట్ ద్వారా అందరిని అప్రమత్తం చేశారు. తన పేరుతో ఎవరూ డబ్బులు అడిగిన ఇవ్వొద్దని కలెక్టర్ సూచించారు. పై నంబర్ మోసపూరితమైందని, దయచేసి జవాబు ఇవ్వవద్దని, వీలైనంత త్వరగా బ్లాక్ చేయమని కలెక్టర్ దివాకర టిఎస్ కోరారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సైబర్ కేటుగాళ్ల ఆటకట్టించేందుకు సిద్ధమయ్యారు.

## మాల కళ్యాణ పరిచయ వేదిక భవన అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్)**
హనుమకొండ న్యూశాయంపేట లోని నందనార్ మాల కళ్యాణ పరిచయ వేదిక భవన అభివృద్ధి పనులకు ముఖ్య అతిథులుగా పాల్గొని స్థానిక వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు బుధవారం ప్రారంభోత్సవం చేశారు. అనంతరం తొలుత ఈ భవన స్థలానికి, నిర్మాణానికి కృషి చేసే మరణించిన అంకేశ్వరపు వెంకటమల్లు కి 2నిముషాలు అందరూ మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ మాల మహానాడు జాతి ఐక్యతకు జాతి ముద్దుబిడ్డలందరు కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. తెలంగాణ రాష్ట్రంలో మాలసమాజం అన్ని కులాలతో పోటీపడే విధంగా కృషి చేయాలన్నారు. ప్రజా ప్రభుత్వం హయాంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ముందు వెళ్తుందని, ఎమ్మెల్యే సిడిఎఫ్ నిధుల నుంచి 20 లక్షల రూపాయలు, భవన అభివృద్ధి పనులకు నా సొంత నిధులతో ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ భవనాన్ని సుమారు 3 కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి చేస్తే సుదూర ప్రాంతాల నుంచి వచ్చే మాల జాతి బిడ్డలకు వసతి వివిధ కార్యక్రమాలు చేపట్టేందుకు చాలా దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా మాల పెద్దలు, నిర్వాహక కమిటీ సభ్యులు ఎమ్మెల్యేలను ఘనంగా సన్మానించారు.



ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు, మాల కులస్తుల పెద్దలు ఎర్రగట్టు స్వామి, రిటైర్డ్ ఆచార్య బన్న ఐలయ్య, రిటైర్డ్ డీఎస్పీ దామెర నరసయ్య, మాలమహానాడు జాతీయ ఉపాధ్యక్షుడు మన్నె బాబురావు, నరసయ్య, మాల కులస్తుల సంఘ పెద్దలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు

- సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్):**
జమిలి ఎన్నికల విధానం దేశ ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టని సిపిఎం మహబూబాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ అన్నారు. బుధవారం గుర్తూరు గ్రామంలో ఉమ్మగాని యాకయ్య, మార్క సుధాకర్ల అధ్యక్షతన గ్రామశాఖ మహాసభ జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా బొల్లం అశోక్ హాజరై మాట్లాడుతూ జమిలి ఎన్నికలు రాజ్యాంగానికి విరుద్ధమని, ప్రజాస్వామ్యనికి గొడ్డలి పెట్టు లాంటిదని విమర్శించారు. ఈ విధానం ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడుతుందో మోడి ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. భారతదేశం లాంటి అతిపెద్ద ప్రజాసామిక దేశంలో ఇది సాధ్యం కాదని అన్నారు. 2021లో జరగాల్సిన జనాభా లెక్కలు ఇప్పటివరకు జరగలేదని త్వరగా జనాభా లెక్కలు, కులగణన పూర్తి చేయాలన్నారు. డిల్లి సరిహద్దుల్లో జరిగిన చారిత్రాత్మక రైతు పోరాటంలో రైతులకిచ్చిన హామీలను మోడి ప్రభుత్వం నేటికి అమలు చేయలేదని విమర్శించారు. ప్రజా సమస్యలను గాలికి వదిలిన కేంద్ర ప్రభుత్వం, జమిని ఎన్నికల చుట్టూ చర్చ జరిగేలా, ప్రజలందరి దృష్టిని అటువైపు మల్లెల చేస్తుంది తప్ప ప్రజలకు దేశానికి జమిలి ఎన్నికల వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలలో ఒక్క మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తప్ప మిగిలిన ఏ పథకం పూర్తిస్థాయిలో అమలు జరగడం లేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఎన్నో ఆశలతో కాంగ్రెస్ పార్టీని గెలిపించారని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా గత ప్రభుత్వ అడుగు జాడల్లోనే నడుస్తున్నదని విమర్శించారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎండి యాకూబ్, గుర్తూరు గ్రామ కార్యదర్శి గుద్దేటి సాయిమల్లు, తొర్రూరు పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య, నాయకులు పెరుమాండ్ల మధుబాబు, కుమారస్వామి, శంకరాచారి, గుర్రం సారయ్య, రంగారావు, రవి, యాకయ్య, రామకృష్ణ, సత్యం, సోమన్న, రాయపురం యాకయ్య, వెంకన్న, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



## జోగులాంబ శరన్నవరాత్రి మహోత్సవాలకు మంత్రి కొండా సురేఖకు ఆహ్వానం



**వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్)**
శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించే శ్రీ జోగులాంబ అమ్మవారి దసరా శరన్నవరాత్రి మహోత్సవాలకు అటవీ, పర్యావరణ, దేవాదయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కి ఆహ్వానం అందినది. ఈ మేరకు ఆలయ ఈఓ పురేందర్ కుమార్, ఆలయ ప్రధాన అర్చకులు ఆనంద్ శర్మ మంత్రి సురేఖని హైదరాబాద్ జూబ్లిహిల్స్‌లోని వారి నివాసంలో కలిసి ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖకు అమ్మవారి శేష వస్త్రాలు, చీరె సమర్పించి తీర్థప్రసాదాలను అందించి, వేదాశీర్వచనం చేశారు. బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు. తెలంగాణలోనే ఏకైక శక్తిపీఠమైన ఆలంపూర్ జోగులాంబ అమ్మవారి దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని మంత్రి సురేఖ ఆలయ ఈవోను ఆదేశించారు. బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులకు అన్ని సౌకర్యాలను కల్పించేందుకు గాను ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ప్రసాద్ స్కీం నిధులతో నిర్మించిన నూతన భవనంలో భక్తులకు అన్నదానం, వసతీ కల్పించే దిశగా చర్యలు చేపట్టాలని నిర్దేశించారు. జోగులాంబ దేవాలయం లో అక్టోబర్ 3 నుండి 12 వరకు జరిగే దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని ప్రభుత్వం తరఫున మంత్రి సురేఖ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు.

## పీఆర్టియూ జిల్లా కార్యవర్గంలో పలువురికి చోటు








**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం జరిగిన పిఆర్టియు ఎన్నికల్లో మహాముత్తారం మండలంలోని పలువురు ఉపాధ్యాయులకు చోటు లభించింది. జిల్లా కార్యదర్శులుగా స్థంభంపల్లి పాఠశాల ఉపాధ్యాయుడు సుల్తాన్ పాషా, మీనాజీపేట పాఠశాల ఉపాధ్యాయులు సంతోష్ బాబు, రవీందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులుగా ములుగుపల్లి పాఠశాల ఉపాధ్యాయుడు దాసరి రాజేంద్ర ప్రసాద్, మహాముత్తారం పాఠశాల ఉపాధ్యాయుడు, జాటోత్ రాంసింగ్ ఎన్నికయ్యారు. తమ ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రేగురి శుభాకర్ రెడ్డి, కుసునపు కిరణ్ కుమార్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భూక్య రవి నాయక్, అజ్మీర రవీందర్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నూతన ఎంఇఒ పదవీ బాధ్యతల స్వీకరణ



**చింతపల్లి ,సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్)**
మండల విద్యాధికారిగా మండలంలోని గడియ గౌరారం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అంజయ్య బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మార్సీ భవనంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు సొనగంటి వేణుగోపాల్, పాల్వాయి వాసుదేవ రెడ్డి, సిఆర్పీలు తదితరులు అంజయ్యను శాలువాలతో సత్కరించారు.

## చౌటుప్పల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వ్యాస రచన పోటీలు



**చౌటుప్పల్ సెప్టెంబర్ 25( నినాదం న్యూస్)**
స్థానిక మెయిన్ రోడ్‌లోని మల్లికార్జున హై స్కూల్ నందు చౌటుప్పల్ మున్సిపాలిటీ వారు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేసారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ సిబ్బంది ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ వేణు కుమార్, వార్డ్ ఆఫీసర్ ధనమ్మ, బిల్ కలెక్టర్ మల్లికార్జున వార్డ్ అధికారులు స్వచ్ఛత హి సేవ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు తెలియజేసే ఉద్దేశంతో వ్యాస రచన పోటీలు నిర్వహించారు. మున్సిపాలిటీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం వార్డ్ కౌన్సిలర్ సందగళ్ళ విజయ, విద్యార్థుల, తల్లిదండ్రులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. మల్లికార్జున పాఠశాలల కరెస్పాండంట్ మారేపల్లి మల్ల రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ సీఐకు ఉత్తమ ప్రశంసా పత్రం

**చౌటుప్పల్,సెప్టెంబరు 25(నినాదం న్యూస్):**
చౌటుప్పల్ సీఐ మన్మధకుమార్ అందించిన సేవలనుగాను ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. పోలీస్ స్టేషన్‌లో పౌరులకు మంచి సేవలు చేసినందుకు డిజిపి జితేందర్, మహేష్‌భగవత్ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. సీఐ ప్రశంసా పత్రాన్ని అందుకోవడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.



# నూటికి నూరు శాతం ప్రాజెక్టులు పూర్తిచేసి తీరుతాం

**సాగునీటి పారసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**





**వనపర్తి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్):** ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులను నూటికి నూరు శాతం పూర్తిచేసే సాగునీరు అందిస్తామని సాగునీటి పారసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. సాగునీటి ప్రాజెక్టు పరిశీలనలో భాగంగా శంకర సముద్రం పునరావాస సమస్యలు తీర్చి రిజర్వాయరు పెండింగ్ పనులు పూర్తి చేస్తామని అలాగే ఇరిగేషన్ అధికారులతో సమావేశం చేసుకొని వారంరోజుల్లో ప్రతిపాదనలు ఇవ్వాల్సిందిగా వనపర్తి జిల్లా కలెక్టరును ఆదేశించిన రాష్ట్ర నీటి పారుదల, ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని పాలమూరు రంగారెడ్డి, రాజీవ్ గాంధీ భీమా, మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల, జవహర్ నెట్టంపాడు, కోయిల్ సాగర్, గట్టు సాగునీటి ప్రాజెక్టుల పురోగతిలో ఉన్న పనులు, పెండింగ్ పనులను నూటికి నూరు శాతం పూర్తి చేసే ఉమ్మడి జిల్లాకు సాగు నీరు అందిస్తామని రాష్ట్ర నీటిపారుదల, ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి సంబంధిత శాసన సభ్యులతో కలిసి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను సందర్శించారు. అందులో భాగంగా వనపర్తి జిల్లా కొత్తకోట మండలంలోని కానాయపల్లి గ్రామంలో శంకర సముద్రం రిజర్వాయర్ ను పరిశీలించారు. వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, దేవరకద్ర శాసన సభ్యులు జి . మధుసూదన్ రెడ్డి, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి కొత్తకోట హెలిప్యాడ్ వద్ద మంత్రులకు స్వాగతం పలికి శంకర సముద్రం రిజర్వాయర్‌ను చూపించారు. రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు రిజర్వాయర్ గురించి వివరిస్తూ శంకర సముద్రం రిజర్వాయర్ ద్వారా లక్ష ఎకరాలకు సాగు నీరు అందించవచ్చని, కానీ చిన్న చిన్న సమస్యల వల్ల పూర్తి స్థాయిలో సాగు నీరు అందించలేక పోతున్నామని ఉత్తమ్ కుమార్ దృష్టికి తెచ్చారు. ఇంటెక్ వెల్ లో బండను తొలగించి వెడల్పు చేస్తే ఎక్కువ నీటిని లిఫ్ట్ చేయవచ్చని తెలిపారు. ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. జి. చిన్నా రెడ్డి మాట్లాడుతూ శంకర సముద్రం రిజర్వాయర్ లో కానాయపల్లి పునరావాస కేంద్రం సమస్య ప్రధానంగా ఉందని, వారు గొప్ప మనసుతో భూమి ఇచ్చి రిజర్వాయర్ నిర్మాణానికి సహకరించారని తెలిపారు. 300 కుటుంబాలకు అన్ని వసతులతో పునరావాసం కల్పించాల్సి ఉందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దేవరకద్ర శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి వివరిస్తూ పునరావాస కేంద్రానికి 75 కోట్ల నిధులు అవసరం ఉన్నాయని అదేవిధంగా ఆనకట్టకు మరో 10కోట్లు కేటాయిస్తే శంకర సముద్రం రిజర్వాయర్ పనులు పూర్తి చేసి సాగునీరు ఇవ్వవచ్చని మంత్రికి వివరించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పురోగతిలో ఉన్న, పెండింగ్‌లో ఉన్న అన్ని సాగునీటి ప్రాజెక్టులను నూటికి నూరు శాతం పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. రాజీవ్ భీమా సాగునీటి ఎత్తిపోతల పథకంలోని శంకర సముద్రం పునరావాస సమస్య లను పరిష్కరిస్తామని తెలిపారు. కలెక్టర్ ఇరిగేషన్ శాఖ అధికారులతో చర్చించి పునరావాస కేంద్ర ఏర్పాటుకు, సాగునీటి కాలువల నిర్మాణానికి ఎంత నిధులు ఖర్చు చేస్తే అదనంగా ఎంత ఆయకట్టు కు సాగునీరు అందించగలం అనేది నివేదిక సిద్ధం చేసి వారం రోజుల్లో ఇవ్వాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నీ ఆదేశించారు. నివేదికలు అందిన వెనువెంటనే నిధులు మంజూరు చేసి సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి రామకృష్ణ రావు, సాగునీటి పారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఈఎన్ సి (జనరల్) అనీల్ కుమార్, ఎస్.ఈ శ్రీనివాస్ రెడ్డి, ఈ.ఈ కేశవ్ రావు, మధుసూదన్ రెడ్డి, డీ.ఈ ఎల్ల స్వామీ, ఏ.ఈ అఖిల్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లాలో కానిస్టేబుల్ మిస్సింగ్



**వనపర్తి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్):** వనపర్తి జిల్లాలోని పానగల్ మండల పోలీసు స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ రామకృష్ణ పిసి నంబర్ 2234మిస్సింగ్ కలకలం రేపింది. పానగల్ పీఎస్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న రామకృష్ణ.. గత రాత్రి నుంచి కనిపించకుండా పోయాడు. పానగల్ పిఎస్ నుండి ఎస్కార్ట్ పిసిగా చివరిసారిగా విధులను నిర్వహించాడు. ఆతర్వాత రామకృష్ణ జాడలేకుండా పోవడంతో.. అతని భార్య మంజు ఫిర్యాదు చేసింది. ఆర్థిక ఇబ్బందు లతో విధులు నిర్వర్తించలేకపోతున్నానని ఒక మెసేజ్ తన భార్య మంజులకు పెట్టి ఇంటి నుండి వెళ్లిపోయి నాడు. రామకృష్ణ ఎక్కడికి వెళ్లాడన్న దానిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కుటుంబసభ్యులు కూడా ఆందోళన చెందుతుండ దంతో..అతని ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. మంజుల ఫిర్యాదుపై ఎఫ్ఐ ఆర్ మ్యాన్ మిస్సింగ్ నమోదు చేసి రామకృష్ణ ఆచూకీ కొరకు పోలీసులు నాలుగు బృందాలుగా ఏర్పడి వెతకడానికి ప్రయత్నం చేస్తున్నారని జిల్లా అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ తెలిపారు.

## కార్గో సేవలపై అవగాహన సదస్సు




**వనపర్తి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ లాజిస్టిక్ సేవలు ప్రజలందరికీ అవగాహన కల్పించేందుకు అవగాహన సదస్సులు నిర్వహించారు. మంగళవారం వనపర్తి పట్టణంలోని కార్గో విభాగం ఆధ్వర్యంలో రాజీవ్ చౌక్ పాలిటెక్నిక్ రోడ్డు మార్కెట్ యార్డు ఓల్డ్ బస్ స్టాండ్ లో ర్యాలీ నిర్వహించారు ప్రజలకు అవగాహన కల్పించారు కార్గో సేవల వినియోగంతో ప్రజలకు జరిగే లాభం పై పలు సలహాలు సూచనలతో ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు అందులో భాగంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాల్లో సదస్సులు నిర్వహించినట్లు ఆర్టిసి కార్గో మహబూబ్నగర్ రీజియన్ లాజిస్టిక్స్ ఏటీఎం ఇస్సాక్ సేల్స్ టీమ్ ఆపరేషన్ టీమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ట్రాన్స్ జెండర్ల సంక్షేమం దిశగా చర్యలు

**కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్):** ప్రభుత్వం ట్రాన్స్ జెండర్ల సంక్షేమం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ క్రమంలో గుర్తింపు ధృవీకరణ పత్రాలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో ఇన్చార్జ్ జిల్లా సంక్షేమశాఖ అధికారి స్వరూపారాణితో కలిసి ముగ్గురు ట్రాన్సోజెండర్లకు గుర్తింపు ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్ల సంక్షేమంలో భాగంగా మంచిర్యాల పట్టణానికి చెందిన ముగ్గురు లింగమార్పిడి వ్యక్తులు దరఖాస్తు చేసుకోగా గుర్తింపు ధృవీకరణ పత్రాలు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ పత్రం ద్వారా ఉపకార వేతనాలు, స్కిల్ డెవలప్మెంట్, ట్రైనింగ్, కాంపోజిట్ మెడికల్ హెల్త్, గరిమా గ్రేహ్లో ఆశ్రయం, ఇతర ప్రయోజనాలతో పాటు ప్రభుత్వం నుండి సపోర్ట్ ఫర్ లైవ్లీహుడ్ , ఎంటర్ప్రైజ్ (స్మైల్) పథకం క్రింద సంక్షేమ చర్యలతో సహాయం అందుతుందని తెలిపారు. అభ్యర్థులు ఆన్లైన్లో https://transgender. dosje.gov.in వెబ్సైట్లో భారత ప్రభుత్వ సామాజిక న్యాయం, సాధికారత శాఖ ఆధ్వర్యంలో నేషనల్ పోర్టల్ ఫర్ ట్రాన్స్ జెండర్ పర్సన్స్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, లింగమార్పిడి వ్యక్తుల (హక్కుల రక్షణ) చట్టం-2019, 2020 ద్వారా గుర్తింపు కార్డులు, ధృవీకరణ పత్రాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న క్లినిక్ సీజ్ !

**పట్టా అనుమతులు ఒకరిపై వైద్యం మరొకరితో..!**



**వనపర్తి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్)** వనపర్తి పట్టణంలోని గాంధీచౌక్‌లో నిర్వహిస్తున్న ప్రైవేటు క్లినిక్ చట్టవిరుద్ధంగా నడుస్తున్న క్లినిక్ ను బుధవారం అధికారులు తనిఖీ చేసి వైద్యాన్ని వ్యాపారంగా మారుస్తున్న ఒక క్లినిక్ సెంటర్‌ను వైద్యాధికారులు సీజ్ చేశారు. పట్టణంలోని గాంధీచౌక్‌లో లిబర్టీ మెడికల్ షాప్‌ను ఆనుకుని ఎలాంటి బోర్డు లేకుండా క్లినిక్ సెంటర్ నిర్వహిస్తున్న కేంద్రాన్ని అధికారులు తనిఖీ చేసి సీజ్ చేశారు. ఈ విషయంపై వైద్య ఆరోగ్యశాఖ అధికారులను వివరణ కోరగా గాంధీచౌక్‌లో ఒక మెడికల్ షాప్ పక్కన డాక్టర్ కళ్యాణ్ పేరుపై అనుమతులు తీసుకొని ఇతర వైద్యులతో వైద్య సేవలు కొనసాగిస్తుండడంతో అధికారుల దృష్టికి వచ్చిందని,బుధవారం మధ్యాహ్నం క్లీనిక్ సెంటర్‌ను అకస్మాత్తుగా తనిఖీ చేయగా క్లినిక్‌లో నిజాలు బయటపడడంతో క్లినిక్ సెంటర్‌ను సీజ్ చేశామని తెలిపారు. ఏ వైద్యుడుపై అనుమతి తీసుకున్నారో అదే వైద్యుడు వైద్య సేవలు కొనసాగించాలని అధికారులు అన్నారు. అలా కాకుండా నిబంధనలకు విరుద్ధంగా ఇతర వైద్యులతో, ఆర్.ఎం.పి, పి.ఎం.పి లతో వైద్య సేవలు కొనసాగిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఇలాంటి ఘటనలు వనపర్తిలో చాలా ఉన్నాయని, వైద్యాధికారులు నిత్యం తనిఖీలు నిర్వహిస్తే ఇంకా చాలా అవినీతి బాగోతాలు బయటపడే అవకాశం ఉందని పట్టణ ప్రజలు వాపోతున్నారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చంద్రయ్య, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతల స్వీకరణ..



**మంథని సెప్టెంబర్ 25( నినాదం న్యూస్):** ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇరుగురాళ్ల ఓదెలు ముత్తారం మండల విద్యాధికారిగా పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్. పి. ఎమ్. షేక్ , తహసీల్దార్ సుమన్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అడవిశ్రీరాంపూర్ పాఠశాల సిబ్బంది, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ చిగురు స్రవంతి, విద్యాభిమానులు పాల్గొన్నారు. మండల విద్యాభివృద్ధికి టీచర్లకు అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు.

## నియోజకవర్గ అభివృద్ధికై ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి



**బెల్లంపల్లి సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్):** బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి,సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత కల్పిస్తు అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని ఎంసిపిఐ(యు)పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ ల ఆధ్వర్యంలో పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు ఆయనతో మాట్లాడుతు ఎన్నో దశాబ్దాల చరిత్ర కలిగిన బెల్లంపల్లిని తరతరాలుగా అభివృద్ధికి నోచుకోనివ్వకుండా వెనుక పడేస్తున్నారని,అన్ని అర్హతలు ఉండి ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లా కావలసిన బెల్లంపల్లిని జిల్లా కాకుండా,అదేవిధంగా బెల్లంపల్లికి వచ్చిన బెల్లంపల్లి ఆర్టీసీ డిపోను,సింగరేణి జిఎం కార్యాలయాన్ని వేరే చోటికి తరలించారని తెలిపారు. మెడికల్ కళాశాల మంజూరు చేసి కోట్ల రూపాయలు వెచ్చించి సగం నిర్మాణం జరిపి మధ్యంతరంగా ఆపేయడం,ఇక్కడ ఉన్న అటవిశాఖకు సంబంధించిన కన్జర్వేటర్ కార్యాలయాన్ని సైతం వేరే చోటుకు మార్చడం తదితర అనేక విషయాల్లో ఇక్కడి నాయకులు,ప్రభుత్వాలు తీవ్రమైన అన్యాయం చేసారని, ప్రజల చిరకాలపు కోరికలపై నీళ్లు చల్లుతున్నారని ఆరోపించారు. అధికారుల అలసత్వం,ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం వల్ల బెల్లంపల్లి అభివృద్ధికి నోచుకోవడం లేదని,ఈ ప్రాంతం ఎస్సీ, ఎస్టీ ప్రజలు ఎక్కువగా నివసించే ప్రాంతం అని వెంటనే ఇక్కడ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బెల్లంపల్లి సెంటర్ లోకేషన్ ఉన్న ప్రాంతం కాబట్టి ఇక్కడ వందే భారత్ రైలుతోపాటుగా సూపర్ ఫాస్ట్,ఎక్స్ ప్రెస్ రైళ్లను ఆపాలని,అదేవిధంగా ఎక్స్ ప్రెస్ గార్డ్ సెక్షన్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని,పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీ రింగ్ కళాశాలగా అప్ గ్రేడ్ చేసి,ఎస్సీ,ఎస్టీ ప్రజలు ఎక్కువగా నివసించే ప్రాంతం కనుక బెల్లంపల్లిలో ఏకలవ్య మోడల్ స్కూలతోపాటు నవోదయ,సైనిక్ స్కూల్‌లను, అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయాలతో పాటు ఇదివరకే హాస్టల నిర్మాణ కోసం స్థలాలు కేటాయించారని, వాటికి వెంటనే నిధులు మంజూరు చేసి పక్క భవనాలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని,బెల్లంపల్లి బస్టాండ్ నుండి 300ల రూట్లలో నిత్యం బస్సులు నడుస్తాయి,ఎంతో ఆదాయాన్ని ఆర్టీసీకి చేకూర్చుతుందని,ఆర్ టి సి డిపోను ఏర్పాటు చేయా లని,ప్రభుత్వ ఆసుపత్రి పేరుకే 100పడకల ఆసుపత్రిగా చెబుతున్నారు. తప్ప నిధులు, డాక్టర్ల,సిబ్బంది, పరికరాల విషయాలలో 30 పడకల ఆసుపత్రినే తలపిస్తుం దని, సరైన వైద్య నిపుణులను నియమించి,నిధులను మంజూరు చేసేలా చర్యలు తీసుకుని, ప్రతి మండల కేంద్రంలో ఇంటర్ కళాశాలలు ఏర్పాటు చేసి, కళాశాలలో మధ్యాహ్న భోజన సదుపాయాన్ని కల్పించి, పట్టణంలో ప్రభుత్వ ఐటిఐ కళాశాలలతో పాటు,వృత్తి విద్యా కళాశాలను ఏర్పాటు చేయాలి. ప్రతి మండల కేంద్రాలలో అన్ని సౌకర్యాలు,వసతులతో ప్రభుత్వ ఆసుపత్రులను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుని,లేబర్ ఇన్సూరెన్స్‌లను ప్రైవేట్ కంపెనీలకు అప్పచెప్పడాన్ని వ్యతిరేకిస్తు లేబర్ కార్యాలయాలకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని,కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి నిర్మించిన డిఎస్‌పి కార్యాలయాన్ని వెంటనే ప్రారంభించాలి. అంబేద్కర్ భవనానికి నిధులు కేటాయించి వెంటనేపనులు ప్రారంభించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేసి,రోడ్లు,విద్యుత్,నీరు, విద్య,వైద్యం, నిరుద్యోగంపై ప్రత్యేక శ్రద్ధ చూపించి సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పట్టణంలో నివసించే అందరికీ పట్టాలు ఇప్పించాలని, ప్రజల ప్రాణాలకు హాని కలిగించే విధంగా ఏర్పాటు చేసిన కొనో కార్పరస్ చెట్లను వెంటనే తొలగించి,కుక్కల బెడద ఎక్కువైం దని, సింగరేణి కార్మికులకు ఇన్‌కంటాక్స్ రద్దు చేయా లని, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అదనపు గదులు ఏర్పాటు, బొగ్గు ఆదారిత పరిశ్రమలను ఏర్పాటు,బుగ్గ రాజేశ్వర స్వామి దేవాల యానికి రోడ్డు నిర్మాణం చేపట్టి సింగరేణి ఏరియా ఆసుపత్రిని మరో చోటుకు తరలించే ప్రయత్నాలు నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్,మండల కార్యదర్శి ఆరేపల్లి సతీష్ కుమార్,నాయకులు రాజశేఖర్,ఆనంద్,శేఖర్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ హయాంలోనే దేశాభివృద్ధి సాధ్యం

**రాష్ట్ర పరిశీలకులు క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే ధర్మారావు**



**వనపర్తి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్)** ప్రధాని నరేంద్ర మోడీ హయాంలోనే దేశాభివృద్ధి సాధ్యపడుతుందని రాష్ట్ర పరిశీలకులు క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే ఏం ధర్మారావు అన్నారు బుధవారం వనపర్తి పట్టణంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం సందర్భంగా ముఖ్యఅతిథిగా వచ్చిన ఆయన దేశంలోని పేద వర్గాల సంపూర్ణ మద్దతుతో మోడీ మూడవసారి ప్రధాని అయ్యారని స్వాతంత్రానంతరం దేశాన్ని అధిక కాలం పాలించిన కాంగ్రెస్ పార్టీ ఒకే కుటుంబం ఒకే పరిపాలన పేరుతో మేము తప్పితే ఎవరూ లేరని విధానంతో 16 రాష్ట్రాల్లో కుటుంబ ప్రాంతీయ పార్టీలు ఆవిర్భవించాయని రాష్ట్రాలు దివాళా పాలైన పట్టని విధంగా కుటుంబ రాజకీయాలకు కాంగ్రెస్ పార్టీ పునాది వేసిందని విమర్శించారు. దేశంలో బిజెపి 20 రాష్ట్రాల్లో అధికారంలో ఉందని మూడేళ్లకు ఒకసారి జరిగే సభ్యత్వాలలో 2016లో బిజెపి 11 కోట్లు, 2019లో 17 కోట్లతో పార్లమెంటుకు 21 కోట్ల ఓట్లను, కరోనా కారణంగా మూడేళ్లు సభ్యత్వాలను పొడగించగా 2024 పార్లమెంటు ఎన్నికల్లో 27 కోట్ల 57 లక్షల ఓట్లతో 245 ఎంపీ స్థానాలు, తెలంగాణలో 17 లక్షల సభ్యత్వాలతో గత డిసెంబర్ శాసనసభ ఎన్నికల్లో 14%, 27 లక్షల ఓట్లు, పార్లమెంటు ఎన్నికల్లో 77 లక్షల ఓట్లు ఎనిమిది మంది ఎంపీలను గెలిపించడం జరిగిందని పేర్కొన్నారు.

కరోనా మహమ్మారి కారణంగా దేశంలో 184 రోజులు రైల్వేలు పని చేయకపోయినా అటెండర్ నుంచి ఆఫీసర్ వరకు 1 వ తేదీన జీతాలు ఇచ్చిన ఘనత నరేంద్ర మోడీదని , అగ్రరాజ్యం అమెరికాలో కూడా నేటికీ ఆర్థిక సంక్షోభం ఉందని, 2013 నాటికి 11 స్థానాల్లో ఉన్న భారత్ నేడు 5వ ఆర్థిక శక్తిగా ఎదిగిందని, 28 కోట్ల మంది(బిపిఎల్) కుటుంబాలు పేదరికం నుంచి(ఏ పీ ఎల్) బయటకు వచ్చారని ప్రపంచ బ్యాంకు, ఐ ఎం ఎఫ్, నీతి ఆయోగ్, బ్రిటిష్ స్టడీ ఎకనామిక్ ఎఫైర్స్ ధ్రువీకరించిందన,2029 దేశంలోని 80 కోట్ల మంది ప్రజలకు ఉచిత రేషన్ ఇవ్వడం జరుగుతుందని పేద కుటుంబాలు ఆర్థికంగా పరిపుష్టి కావాలని చేతివృత్తులు వ్యాపారం ఉద్యోగ కల్పన ద్వారా ఆర్థికంగా నిలదొక్కుకుంటే మూడో ఆర్థిక స్థానానికి చేరుకుంటామని 2016లో మోడీ ఇచ్చిన పిలుపుతో దేశంలో 52 కోట్ల మంది ప్రజలు మొదటిసారిగా బ్యాంకు మెట్లకి బ్యాంకు ఖాతా పొందడం జరిగిందని మోదీ రాకముందు దేశంలో 14 కోట్ల గ్యాస్ వినియోగదారులు ఉంటే నేటికీ 36 కోట్లు గ్యాస్ వినియోగదారులు ఉన్నారని దేశాభివృద్ధికై ధృడమైన సంకల్పం పటిష్ట నిర్ణయాలతో మోడీ సారధ్యంలో దేశం పురోగమిస్తుందని తెలంగాణలో కూడా గత శాసనసభ పార్లమెంటు ఎన్నికల ఫలితాల సంకల్పంతో రాబోయే 2029 ఎన్నికల్లో బిజెపి అధికారం చేపట్టే దిశగా సంక్షేమ పథకాల ప్రచారం తద్వారా సభ్యత్వ నమోదు పార్టీ విస్తరణ పై దృష్టి పెడుతున్నామని వివరించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డి నారాయణ సభ్యత్వ నమోదు మాజీ పార్లమెంటు సభ్యులు పి రాములు జిల్లా ఇన్చార్జి వేముల నరేంద్రరావు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకట్ రెడ్డి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్ కే మాధవరెడ్డి ఉపాధ్యక్షులు సుమిత్రమ్మ బి కుమారస్వామి ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు పట్టణ అధ్యక్షులు బచ్చు రాము ప్రధాన కార్యదర్శులు సూగూరు రాములు రాయన్న సాగర్ నవీన్ చారి యు మోర్చా నాయకులు గజరాజుల తిరుమలేష్ విజయ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పోలీసు డ్యూటి మీట్

- **ఉత్తమ ప్రతిభ ఆధారంగా జోనల్, రాష్ట్ర స్థాయి డ్యూటి మీట్‌కు ఎంపిక: జిల్లా ఎస్పీ**

**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 25(నినాదం న్యూస్):** రాష్ట్ర ఆవిర్భావం తరువాత తెలంగాణ రాష్ట్రంలో జరుగనున్న మొదటి పోలీసు డ్యూటి మీట్ సందర్భంగా జిల్లా స్థాయిలో అధికారులు, సిబ్బందిలో ప్రతిభను వెలికి తీసేందుకు ఈ రోజు తేదిబీ 25.09.2024 నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో కంప్యూటర్, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్ హ్యాండ్లింగ్ లిఫ్టింగ్ ప్యాకింగ్, బాంబు డిస్పోజల్ స్క్వాడ్, పోలీస్ జాగిలలు వివిధ విభాగాలలో ట్రాకింగ్ ఎక్స్ప్లొజివ్ విభాగాల్లో పోటీలు నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ గారు అన్నారు. అన్ని విభాగాలలో కలిపి 30 మంది పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొనడం జరిగిందని తెలియజేశారు. ఎస్పీ, మాట్లాడుతూ. ఏ కేసులో ఏ విధంగా నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ చేయాలి, నేర స్థలంలో నేరం జరిగినప్పుడు ఆ నేరాన్ని నివృత్తి/ డిటెక్ట్ చేయడానికి ఆ నేరస్థలంలో ఎలాంటి ఆధారాలు లభిస్తున్నాయని ఏ ఆధారాలు సేకరించాలి, నేరస్థలాన్ని ఏ విధంగా ప్రొటెక్ట్ చేయాలి అన్న అంశాలపై తాత్కాలిక నేరస్థలాలను ఏర్పాటు చేసి, ప్రాక్టికల్ గా ఏవిధంగా ఇన్వెస్టిగేషన్ చేయాలని, ఇన్వెస్టిగేషన్ అధికారులకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. ఏదైనా ఒక వస్తువును సీజ్ చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఏ విధంగా భద్రపరచాలన్న అంశాలపై సెలక్షన్ నిర్వహించడం జరిగిందన్నారు. అదేవిధంగా బాంబు స్క్వాడ్, నార్కోటిక్, ట్రాకర్ జాగిలాలను ఉపయోగించి ఏ విధంగా గుర్తించాలి అన్న అంశాలపై పరీక్షలు నిర్వహించడం జరిగింది. అదేవిధంగా సిబ్బందికి తమ రొటీన్ వర్క్ లో భాగంగా కంప్యూటర్ పై ఎంతవరకు అవగాహన ఉంది అనే అంశాలపై కమ్యూనికేషన్ స్కిల్స్, సైబర్ క్రైమ్స్ మరియు నేరస్థల ఫోటోగ్రఫీ వీడియోగ్రఫీలకు సంబంధించి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని జోనల్ లెవెల్ లో పోటీలకు పంపించడం జరుగుతుందని, అనంతరం అక్టోబర్ 14 నుండి 18 తేదీల వరకు జరిగే మొదటి తెలంగాణ రాష్ట్ర పోలీస్ డ్యూటీ మీట్ కు పంపించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ వివరించారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి మెడల్స్ తో పాటు నగదు బహుమతి, సాలరీలలో బహుళ ఇంక్రిమెంట్స్ ఇవ్వడం జరుగుతుందని ఎస్పీ వివరించారు.

## మండల విద్యాధికారికి ఘనంగా సన్మానం





**సిర్పూర్, సెప్టెంబర్ 25(నినాదం న్యూస్):** సిర్పూర్ నియో జకవర్గం కౌటాల మండలానికి నూతనంగా నియమితులై బాధ్యతలు స్వీకరించిన మండల విద్యాధికారి గావుడే హనుమంతును బుధవారం ఆదివాసి ఉపాధ్యాయ అసోసియేషన్, పిఆర్‌టీయు నాయకులు శాలువతో, పుష్పగుచ్ఛా లతో ఘనంగా సన్మానించారు. మండల విద్యాధికారి హనుమంతు మాట్లాడుతూ మండలంలో విద్యాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు గోడెం నానాజీ, ఎడ్ల తిరుపతి, పెందూర్ అశోక్, రాములు, సాయినాథ్, సురేష్, సంతోష్, కృష్ణమూర్తి, శ్యామ్ రావు, పరుశురాం, పోరేత్ హనుమంతు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు నారాయణ సింగ్, ఆర్పి ఎన్. శ్రీనివాస్, ఐఈ ఆర్పి కె.ప్రవళిక, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, సిసిఓ సుమన్, ఉల్లాజి పాల్గొన్నారు.

## అర్హులైన అందరికీ విద్యుత్ మీటర్లు అందజేస్తాం..
## ఏఈ రంగు శంకర్..



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్):** అర్హులైన పేదప్రజలందరికీ విద్యుత్ మీటర్లు అం దజేస్తామని ఏఈ రంగు శంకర్ తెలిపారు. సుల్తా నాబాద్ మండల కేంద్రంలోని మార్కండేయ కాలనీలో అక్రమ విద్యుత్ క్రమబద్ధీకరణలో భాగంగా ఇంటింటా తిరుగుతూ అర్హులైన అందరికీ మీటర్లు అందజేస్తామనిచెప్పారు. అలాగే ఇంటి నెంబర్ సంబంధిత పత్రాలు,ఆధార్ కార్డు,రేషన్ కార్డ్ అందజేయాలని తెలిపారు. ఈ సంద ర్భంగా దాదాపు 20 మంది దరఖాస్తు తెలుస్తున్నారని ఏ ఈ తెలిపారు.

## లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి

**పోలీస్ కమిషనర్ శ్రీనివాస్**



**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 25 (నినాదం):** కక్షలతో సాధించేదేమీలేదని, రాజీపడితే ఇద్దరూ గెలిచినట్లేనని రామగుండం సీపీ శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 28వ జరుగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లోక్‌అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు. రాజీపడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండ బుల్, సివిల్ తగాదా, ఆస్తి విభజన, కుటుంబపరమైన నిర్వాహణ, వైవాహిక జీవితానికి సంబంధించిన, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ , ఇతర కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని సూచించారు. రాజీమార్గమే రాజమార్గమని తెలిపారు.

# హామీలు బందు పెడితే ప్రజా క్షేత్రంలో నిలదీస్తాం

- ఆరు గ్యారంటీల అమలు అటకెక్కినట్టేనా?
- మాయ మాటలతో అధికారం చేజిక్కించుకున్నారు
- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర విమర్శలు



**జమ్మికుంట, సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను గాలికొదిలినట్టుగా కనబడుతుందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. రుణమాఫీ, రైతు భరోసా, ఉచిత విద్యుత్తు వంటి కీలక అంశాల్లో ప్రభుత్వం విఫలమైందని ఆయన పేర్కొన్నారు. బుధవారం వీణవంక మండలం దేశాయిపల్లి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, మాయమాటలతో అధికారం దక్కించుకున్న ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే, ప్రజల్లో తీవ్ర అసంతృప్తి పెరుగుతుంది. హామీల అమలు లేకుండా ప్రభుత్వం ముందుకు సాగాలనుకుంటే, అర్థం చేసుకోవాలిహామీలు బందు చేస్తే, బొంద తప్పదని హెచ్చరించారు. రుణమాఫీ హామీ రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం, 9 నెలల తర్వాత కేవలం 40% రుణమాఫీ మాత్రమే అమలు చేసినందున, ఇది రైతుల కోసం చేసిన ఘోర మోసమని ఆయన పేర్కొన్నారు. రైతు భరోసా రైతులకు 15 వేల రూపాయలు ఇవ్వాలన్న హామీ ఇంకా నెరవేరలేదని, ఇది సొంత రైతులపై ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యమని అన్నారు. విద్యుత్ కోతలు కేసీఆర్ హయాంలో నిరాటంకంగా అందిన 24 గంటల ఉచిత విద్యుత్తు ఇప్పుడు ఎందుకు నిలిచిపోతుందో ప్రభుత్వమే చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళల సంక్షేమం గృహలక్ష్మి పథకం, కళ్యాణ్ లక్ష్మి వంటి హామీలు పత్రికల్లో మాత్రమే మిగిలిపోయాయని, దళితులకు చెప్పిన దళిత బంధు పథకం కూడా పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే వరకు చట్టసభలోనే కాకుండా, ప్రజల మధ్యలోనూ నేను పోరాడతాను,"లిలి అని కౌశిక్ రెడ్డి ఘాటుగా హెచ్చరించారు. ప్రజల హక్కుల కోసం పోరాటం మొదలైంది, గడపగడపకు పోరాటం తీసుకెళ్లి, ప్రజల సమస్యలను పరిష్కరించే వరకు నేను వెనక్కి తగ్గను,అని ఆయన ప్రకటించారు.

## ప్రతి కార్యకర్తకు అండగా బీఆర్ఎస్

- మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి పార్టీ భీమా చెక్కు పంపిణీ
- కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా
- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్) :** వీణవంక మండలం ఇప్పలపల్లి గ్రామానికి చెందిన ముదిగంటి రాజిరెడ్డిఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందిగా వారి కుటుంబ సభ్యులకు 2 లక్షల రూపాయల బిఆర్ఎస్ పార్టీ బీమా చెక్కును ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజకవర్గంలోని ఏ నాయకుడికి ఏ కార్యకర్తకు కష్టం వచ్చినా నేను అండగా ఉంటానని పార్టీని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడు కుంటానని ఆయన అన్నారు. పార్టీ అధికారంలో లేకున్నా మీకు అండగా నేను ఉంటానని ఏ సమస్య వచ్చినా నా దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ముసిపట్ల తిరుపతి రెడ్డి, మాడ సాధవ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, నియోజకవర్గ యువనాయకులు నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, ఎనగంటి రవీందర్ ,కోమాల్ రెడ్డి,సమ్మిరెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి,తిరుపతి రెడ్డి, నవీన్, మల్లారెడ్డి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కౌన్సిలర్ పొనగంటి విజయ మల్లయ్య జన్మదిన వేడుకలు

- శివాలయంలో అన్నదానం, వార్డులో వృద్ధులకు దుస్తుల పంపిణీ
- వృద్ధులకు దుస్తులు పంచడం అభినందనీయం
- మున్సిపల్ కమిషనర్ ఎండీ ఆయాజ్



**జమ్మికుంట, సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పదవ వార్డు కౌన్సిలర్ పొనగంటి విజయ మల్లయ్య జన్మదినం సందర్భంగా బుధవారం స్థానిక శివాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే పదవ వార్డులో వృద్ధులకు బట్టల పంపిణీ మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ విజయ మాట్లాడుతూ తన చేతుల మీదుగా వార్డు మహిళల ఆశీర్వాదంతో తన భర్త పొనగంటి మల్లయ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఆమె పేర్కొన్నారు వార్డు అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్న కౌన్సిలర్ విజయ మల్లయ్య మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకొని మా కష్టసుఖాలు పంచుకునే బాగా కల్పించాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నామని వృద్ధులు తెలిపారు. పుట్టినరోజు సందర్భంగా అనవసరమైన ఆర్భాటాలకు పోకుండా ఇలా నిరుపేదలకు బట్టలు పంచడం శివాలయంలో అన్నదానం చేయడం తనకు సంతృప్తిని ఇచ్చిందని మల్లయ్య తెలిపారు. పుట్టినరోజుల పేరుతో అనవసరపు ఖర్చులు చేయకుండా తమకు తోచిన విధంగా నిరుపేదలకు సహాయ సహకారాలు అందిస్తే ఆ భగవంతుడు కూడా మనల్ని ఆశీర్వదిస్తాడని నిరుపేదలకు సేవ చేయడం లో ఉన్న సంతోషం ఎక్కడ ఉండదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే ఎర్రజెండా బాట పట్టాలి

- మార్క్సిజమే ప్రతి సమస్యకు పరిష్కారం
- సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం అశోక్



**జమ్మికుంట, సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్) :** ప్రజా సమస్యల పరిష్కారం కావాలంటే ప్రతి ఒక్కరు ఎర్ర జెండా బాట లో నడవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం అశోక్ పిలుపునిచ్చారు బుధవారం రోజు స్థానిక ఇల్లంతకుంట శాఖ మహాసభ మల్లయ్య అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభల ప్రారంభానికి ముఖ్యఅతిథిగా హాజరైన లి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం అశోక్ మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రన్నారు. కనీసం పాలక వర్గ పార్టీలు సమస్యల వైపు కనీసం కన్నెత్తి చూడటం లేదని చెప్పారు.ఎర్రజెండా పార్టీ మాత్రమే ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజల పట్ల నిలబడుతుందని తెలిపారు. సిపిఎం పార్టీ ప్రజలకు ఎక్కడ ఏ సమస్య వచ్చిన ముందు ప్రజల పక్షాన నిలబడుతుందని వివరించారు.ఈ దేశంలో విద్యార్థులు యువకులు మహిళలు రైతులు కార్మికులు కష్టజీవుల పక్షాన న్యాయం కోసం నిలబడుతుందని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం సిపిఎం నిర్వహించే పోరాటాల్లో ప్రజలు పాల్గొని, విజయవంతం చేయాలన్నారు. సిపిఎం పార్టీ మహాసభలు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి జరుగుతాయని, ఈ మహాసభలు గ్రామం ,వార్డు, స్థాయి నుంచి, మండలం, జిల్లా, రాష్ట్రం, జాతీయ,స్థాయిలో జరుగుతాయని గత మూడు సంవత్సరాలుగా పార్టీ చేసిన కార్యక్రమాలు, నిర్మాణం సమీక్షించుకొని భవిష్యత్తులో మరింత ముందుకు పోవడం కోసం అనేక చర్చలు ఈ మహాసభలో జరుగుతాయని భవిష్యత్తులో పార్టీ బలోపేతం కోసం చర్చలు జరుగుతాయని ఆయన తెలిపారు మహాసభల లో నూతన శాఖ తిప్పర బోయిన శ్రీకాంత్ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మహాసభ లో పాల్గొన్న సిపిఎం పార్టీ నాయకులు చేల్పూరి రాము, కొత్తూరి మల్లయ్య, గురుకుంట్ల కట్ట స్వామి, రాజేందర్, జంబుకం వెంకన్న, రవి,ఎల్లయ్య, పాల్గొన్నారు.

## నగర పాలక సంస్థలో 76కోట్ల బిల్లులు గోల్ మాల్

- ఈ నెల 9న డిప్యూటీ మేయర్, కలెక్టర్ సీఎస్సీ, డీఎంఎ ఈఎన్సీకి ఫిర్యాదు చేసిన పట్టించుకోని వైనం
- 9 నెలలుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నా.. పట్టించుకోకపోవడంపై కరీంనగర్ ప్రజలు ఆలోచించాలి
- నగర బీఆర్ఎస్ అధ్యక్షులు సీహెచ్ హరిశంకర్



**కరీంనగర్, సెప్టెంబర్ 25(నినాదం న్యూస్) :** సిఎంఏ పనుల లో అవినీతికి పాల్పడ్డ ఎస్సారార్ కన్ స్ట్రక్షన్ కాంట్రాక్టర్ కరీంనగర్ మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారుల పై విచారణ జరుపలని అసంపూర్తిగా వదిలివేసిన పనులను వెంటనే చేయాలనీ డిమాండ్ చేసిన కరీంనగర్ నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్ అన్నారు. 37వ డివిజన్ బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హరిశంకర్ మాట్లాడుతూ, కాంట్రాక్టర్ తో మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు కుమ్మక్కయ్యారు.చేయని పనులను చేసినట్లు గా 76 కోట్లు రికార్డు చేసుకున్నారు. కాంట్రాక్టర్ అవినీతి అధికారుల కుమ్మక్కు పై విచారణ చేపట్టాలి అవినీతి పై ప్రశ్నిస్తే మా పై భౌతిక దాడులు, అక్రమ కేసులు, తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కరీంనగర్ లోని 60 డివిజన్లలో 143 కోట్ల సిఎం అస్యూరెన్స్ నిధులతో టెండర్లు జరిగాయి. పనులు దక్కించుకున్న రాజరాజేశ్వర కన్ స్ట్రక్షన్ వాళ్ళు 2023 జులై అగష్టులో పనులు మొదలు పెట్టారు.డిసెంబర్ లో ప్రభుత్వం మారగానే పనులు ఆపేశారు. తవ్వి పెట్టి 9 నెలలు గడుస్తుంది చాలా మంది ప్రమాదాలకు గురై ఆసుపత్రుల పాలైన ఘటనలు ఉన్నాయి.మాజీ మంత్రివర్యులు శాసనసభ్యులు గంగుల కమలాకర్ గారు కాంట్రాక్టర్ తో మాట్లాడితే తనకేం పట్టనట్టు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాడు.35 డివిజన్లలో 61 పనులు అసంపూర్తిగా ఉన్నాయి. ఫిబ్రవరిలో మున్సిపల్ నుండి నోటీస్ ఇచ్చినా కాంట్రాక్టర్ నుండి స్పందన లేదు ఇప్పుడు పనులు చేయకున్నా మున్సిపల్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు కాంట్రాక్టర్ తోకుమ్మక్కయ్యారు.అసంపూర్తి పనులను పక్కన బెట్టి 76 కోట్ల రూపాయల పనులు పూర్తి చేసినట్టు బిల్లు రికార్డు చేసినట్టు మా దృష్టికి వచ్చింది సదరు కాంట్రాక్టర్ చాలా చోట్ల పనులు కూడా ప్రారంభించలేదు 76 కోట్ల రూపాయలు ఎలా రికార్డు చేశారు. పనులు చేయకుండా ఇంజనీరింగ్ అధికారులు 76 కోట్లు ఎలా రికార్డు చేశారో సమగ్ర విచారణ జరిపించాలి ఇప్పుడు కాంట్రాక్టర్ బ్లాక్ మెయిల్ కు పాల్పడు తున్నాడు 76 కోట్ల చెల్లిస్తేనే మిగిలిన పనులు చేస్తానంటున్నాడు.పనులను అసంపూర్తిగా వదిలిపెడితే చట్టరిత్య చర్యలు తీసుకునే అవకాశముంది ప్రజలు ఇబ్బంది పడేలా ఎవరు చేసిన క్రిమినల్ చర్యలు తీసుకోవచ్చు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకునేందుకు మున్సిపల్ అధికారులు ఎందుకు వెనుకడుగు వేస్తున్నారు ఈ విషయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఎందుకు చొరవ తీసుకోవడం లేదన్నారు.ఈ ప్రెస్ మీట్ లో బిఆర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ యూత్ నగర ప్రధాన కార్యదర్శి బోనకుర్తి సాయి కృష్ణ 55వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్ 37వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అరె రవి గౌడ్ 55 వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు సతినేని శ్రీనివాస్ పాల్గొన్నారు.

## దుర్షెడ్, గోపాలపూర్ గ్రామాలను కార్పొరేషన్‌లో విలీనం చేయవద్దు

- ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌కు వినతిపత్రం ఇచ్చిన ఆయా గ్రామ ప్రజలు



**కరీంనగర్, సెప్టెంబర్ 25(నినాదం న్యూస్) :** కరీంనగర్ నగర పాలక సంస్థలో తమ గ్రామాలను విలీనం చేయొద్దంటూ దుర్షెడ్, గోపాలపూర్ గ్రామాలకు చెందిన ప్రజలు నేడు కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ ను వారి నివాసంలో కలసి వారికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలోనే విలీన ప్రక్రియను ఆపాలంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి కి లేక రాస్తానని వారు తెలియజేయడం జరిగింది కార్యక్రమంలో గోపాలపుర్ మాజీ సర్పంచ్ ఊరడి మల్లారెడ్డి, దుర్షెడ్ మాజీ ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్ రావు, అరే శ్రీకాంత్, గోనె నర్సయ్య, నేరెళ్ల శ్రీనివాస్, అశోక్, రాజకమల్, కుమార్, రెండు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి చేయూతనందించిన ప్రణవ్

- మృతుడి అంత్యక్రియలకు ఆర్థిక సాయం



**జమ్మికుంట, సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్ ) :** హుజురాబాద్ మండలం ధర్మరాజు పల్లి గ్రామం చెందిన నిరుపేద పద్మశాలి కుటుంబానికి చెందిన లక్ష్మణ్ అనారోగ్యంతో మృతిచెందగా అంత్యక్రియలు చేయడానికి ఆ కుటుంబంలో డబ్బులు లేకపోవడంతో. ఆర్థిక సాయం. సహాయం చేయాలని అతని భార్య వేడుకోవడంతో కాంగ్రెస్ నాయకులు ద్వార సమాచార%శీ% తెలుసుకున్న హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం అందజేసి ఆ కుటుంబానికి నేనున్నానంటూ భరోసానిచ్చారు. మండలంలోని ధర్మరాజు పల్లి గ్రామంలో కోట లక్ష్మణ్, ప్రేమలత అనే భార్యాభర్తలు అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. భర్త కోట లక్ష్మణ్ అనారోగ్యంతో మృతి చెందడంతో అంత్యక్రియలకు సరిపడా డబ్బులు లేకపోవడంతో దాతలు అంత్యక్రియల ఏర్పాటు చేశారు ఇట్టి విషయం తెలుసుకున్న హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ధర్మరాజు పల్లి కాంగ్రెస్ నాయకులకు ఫోన్ చేసి తన వంతుగా ఆ కుటుంబానికి ఆర్థిక సాయం చేయమని వారికి చెప్పడంతో వారి కుటుంబనికి కాంగ్రెస్ నాయకులు, ఆర్థిక సాయం అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో ధర్మరాజు పల్లి కాంగ్రెస్ నాయకులు కందాల తిరుపతి గౌడ్, అనిల్, రమణారెడ్డి,చుక్క రెడ్డి, రవి, శ్రీను, రమేష్, మొగిలి తిరుపతి, వీరగోని తిరుపతి, శ్రీనివాస్, తిరుపతి, శ్యామ్, రవి, మొగిలి మధుకర్, ఆర్థిక సాయం అందజేశారు.

## వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి

- ట్రాఫిక్ రూల్స్ పాటించాలి
- ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్




**జగిత్యాల, సెప్టెంబర్ 25( నినాదం న్యూస్):** జగిత్యాల జిల్లా ఆర్ టి వో కార్యాలయంలో బుధవారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తన డ్రైవింగ్ లైసెను రెన్యువల్ చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన జగిత్యాల మండలం తాటిపల్లిలోని ఎం వి ఐ కార్యాలయానికి స్వయంగా వెళ్లి డ్రైవింగ్ లైసెన్స్ రేనువల్ కి దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని తెలిపారు. రోడ్డు భద్రతా చట్టాల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని,అవగాహన ఉండాలన్నారు. అత్యధిక రోడ్డు ప్రమాదాలు జరిగిన ప్రాంతాన్ని బ్లాక్ స్పాట్ రోడ్డు అంటారని అన్నారు.నేషనల్ హై వే అధారిటీ అధికారులను హైదరాబాద్ లో కలిసి జగిత్యాల నుండి చల్ గల్ రోడ్డు వరకు 18 కోట్ల కేంద్ర నిధులు మంజూరు చేయటం జరిగిందని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరి హెల్మెట్,సీట్ బెల్ట్ వాడాలన్నారు. వాహనదారులు వాహనాల ఫిట్ నెస్, రిజిస్ట్రేషన్, పాల్యూషన్, ఇన్స్యూరెన్స్ తదితర పత్రాలు ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డి టి ఓ శ్రీనివాస్, యం వి ఐ లు రామారావు, వెంకన్న, ప్రమీల, గ్రామ నాయకులు నాడేం శంకర్, అంజన్న, గంగారెడ్డి, శ్రీకాంత్, గిరి, అధికారులు తదితరులు ఉన్నారు.

## పండుగల వేళ రైళ్ల రద్దు హేయమైన చర్య

- దక్షిణ మధ్య రైల్వే అధికారులు తీరు మార్చుకోవాలి
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ సాహెబ్ హుస్సేన్



**జమ్మికుంట, సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్) :** గత 9 నెలల కాలం నుండి దక్షిణ మధ్య రైల్వే అధికారులు కాజీపేట - బల్లార్షా సెక్షన్లలో ట్రాక్ మరమ్మతుల పేరుతో మూడవ లైను వేస్తున్నామని కాలయాపన చేస్తూ పండుగల వేల రైళ్లు రద్దు చేయడం వల్ల రైల్వే ప్రయాణికులు, తీవ్ర ఇక్కట్లతో పాటు, ఆర్థిక ఇబ్బందులు, ప్రయాణ అలసటలు ఎదుర్కొంటున్నారని వీణవంక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహమ్మద్ సాహెబ్ హుస్సేన్ ఒక ప్రకటనలో అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అతి పెద్ద పండుగ బతుకమ్మ,దసరా పండగల ముందు పలు రైళ్లను రద్దు చేయడం హేయమైన చర్య ని అని ఆయన పేర్కొన్నారు. బ్రతుకుతెరువు కోసం గ్రామాల నుండి పట్నానికి వెళ్లి జీవనోపాధి పొందుతున్న ఎన్నో నిరుపేద కుటుంబాలు ఇలాంటి పండగల సమయంలోనే అందరూ కలవడానికి ఉత్సాహంతో తమ సొంత గ్రామాలకు వస్తారని అలాంటివారు అకస్మాత్తుగా పలు రైళ్ల ను రద్దు చేస్తే వారు ఎలా ప్రయాణం చేస్తారని ఆయన ప్రశ్నించారు. విద్యార్థులు ఉద్యోగు లు పండగ పూట తమ సొంత గ్రామాలకు వెళ్లాలంటే ఎక్కువ శాతం మంది రైళ్ల మీదనే ఆధారపడి ప్రయాణం చేస్తుంటారని అలాంటివారు ఆకస్మిక రైళ్ల రద్దుతో ప్రయాణం చేయడం వారికి గగనమే అని ఆయన అన్నారు.ఇకనైనా రైల్వే అధికారులు ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని దక్షిణ మధ్య రైల్వే అధికారులు పండుగల వేల రైలు రద్దు చేయడం అధికారులు తీరు మార్చుకోవాలి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్ ఒక ప్రకటనలో అన్నారు.

## నిరుద్యోగ యువత గొంతుకనవుతా

- ముల్కనూరులో బైక్ ర్యాలీతో స్వాగతం పలికిన యువత
- ముల్కనూర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన నరేందర్ రెడ్డి





**కరీంనగర్, సెప్టెంబర్ 25(నినాదం న్యూస్) :** కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బరిలో నిలుస్తున్నానని యువత అండగా నిలిచి గెలిపించాలని నరేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీలో నిరుద్యోగ యువత గొంతుకన వుతానని ఆల్ఫోర్స్ సంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కొత్త కొండ వీరభద్ర స్వామిని దర్శించుకునేందుకు విచ్చేస్తున్న నరేందర్ రెడ్డిని పెద్ద ఎత్తున యువత బైక్ ర్యాలీతో స్వాగతం పలికి సన్మానించారు.. ఈ సందర్భంగా ముల్కనూర్ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల లేసి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. నిరుద్యోగులు, ఉద్యోగుల సమ స్యల పరిష్కారం కోసమే తాను రాజకీయాల్లోకి వస్తున్నట్టు అన్నారు.. ఉన్నత చదువులు చదివినా ఉద్యోగాలు రాక,జాబ్ క్యాలెండర్లు విడుదల కాక, ఒకవేళ నోటిఫి కేషన్లు వచ్చినా, ఎగ్జామ్స్ పెట్టినా, ఉద్యోగ నియా మకాలు పూర్తికాక నిరుద్యోగులు, ఏండ్లు గడు స్తున్నా డీఏ, ఇంక్రిమెంట్స్ తదితర బకాయిలు రాక, సమస్యలు తీరక ఉద్యోగులు తీవ్ర ఇబ్బం దులు పడుతు న్నారన్నారు. ఈ నేపథ్యంలోనే తాను నిరుద్యోగులు, ఉద్యోగుల తరపున గళం వినిపించేందుకు కరీంనగర్. నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించు కున్నట్టు తెలిపారు. తనకు ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తే ఒక్క రూపాయి జీతం తీసుకోకుండా స్వ చ్ఛందంగా సేవ చేస్తానన్నారు.

## ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో స్వచ్ఛతపై మానవహారం



**జమ్మికుంట, సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్) :** స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా బుధవారం జమ్మికుంట బాలికల ఉన్నత పాఠశాలలో స్వచ్ఛతపై మానవహారంతో పాటు, తడి చెత్త, పొడి చెత్త సేకరణ పై అవగాహన ప్రతిజ్ఞ చేయించడం జరిగిందని మునిసిపల్ అధికారి ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా స్వచ్ఛత లో భాగస్వాములు కావాలని మీ కుటుంబ సభ్యులతో కలిసి మన ఇంటి పరిసరాలను శుభ్రం చేసుకుంటే అనారోగ్యాల భారిన పడకుండా రక్షించుకో వచ్చు అని తడి చెత్త పొడి చెత్త పై మీ తల్లి దండ్రులకి అవగాహన తీసుకురావాలని స్కూల్ ఆవరణంలో చెత్త వేయకుండా డస్ట్ బిన్ డబ్బాలో వెయ్యాలని తగు సూచనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# యూరిన్ రంగులో ఆరోగ్య మర్మాలు

**మూత్రం రంగు మన ఆరోగ్యానికి సంబంధించిన వివిధ అంశాలను సూచిస్తుంది. డీహైడ్రేషన్ మొదలుకుని తీవ్రమైన అనారోగ్యాల వరకు ఎన్నో ఆరోగ్యపరమైన అంశాల హెచ్చరికలు ఇందులో దాగి ఉంటాయి. మూత్రం రంగులో దాగిన ఆరోగ్య రహస్యాలను తెలుసుకుందాం.**



**స్వచ్ఛంగా ఉంటే...** మన శరీరం తగినంత హైడ్రేషన్‌తో, ఆరోగ్యకరమైన ఫ్లూయిడ్ బ్యాలెన్స్‌తో ఉందనడానికి క్లియర్ యూరిన్ సంకేతం. అంటే మనం సరైన పరిమాణంలో నీళ్లు తాగుతున్నామని అర్థం. దీంతో కిడ్నీల పనితీరు సాఫీగా జరిగి టాక్సిన్లు బయటికి వెళ్లిపోతున్నాయని తెలుస్తుంది. అయితే ఒక్కోసారి ఓవర్ హైడ్రేషన్ వల్ల కూడా ఇలా జరిగే అవకాశం ఉంటుంది.

**లేత పసుపు...** మన శరీరం తగినంత హైడ్రేటెడ్‌గా ఉందని లేత పసుపు రంగు తెలియజేస్తుంది. కిడ్నీలు బాగా పనిచేస్తున్నాయని, వ్యర్థాలను సమర్థంగా తొలగిస్తున్నాయని సూచిస్తుంది.

**ముదురు పసుపు...** ఇది ఓ మోస్తరు డీహైడ్రేషన్‌కు సిగ్నల్. అంటే మన శరీరానికి మరిన్ని ఫ్లూయిడ్స్ అవసరమన్న మాట. మూత్రంలో వ్యర్థ పదార్థాల గాఢత పెరగడం వల్ల ఇలా జరుగుతుంది. నీళ్లు తీసుకునే మోతాదు పెంచితే గాఢత తగ్గి రంగు మామూలు స్థితికి వస్తుంది. శరీరంలో హైడ్రేషన్ స్థాయిలు కూడా మెరుగుపడతాయి.

**ఎర్రటి మూత్రం...** మూత్రంలో రక్తం ఉంటే ఇలాంటి పరిస్థితి వస్తుంది. మూత్రనాళ ఇన్ఫెక్షన్లు, కిడ్నీల్లో రాళ్లు, ఇతర ఆరోగ్య సమస్యల వల్ల మూత్రం ఎర్రగా ఉండొచ్చు.

**నారింజ రంగులో...** డీహైడ్రేషన్ వల్లగానీ, లేదంటే కొన్ని రకాలైన ఆహార పదార్థాలు, మందుల వల్ల మూత్రం నారింజ రంగులో వస్తుంది. కాలేయం లేదా బైల్ జ్యూస్ సమస్యలకు హెచ్చరిక కూడా కావొచ్చు.

**ఆకుపచ్చ, నీలం....** ఇది చాలా అరుదుగా తలెత్తుతుంది. ఆహార పదార్థాల రంగులు, కొన్ని ప్రత్యేకమైన మందులు, లేదంటే వైద్య చికిత్సలో ఉపయోగించే కొన్ని రంగులు మొదలైన వాటివల్ల వస్తుంది. అయితే, బయటి కారకాల వల్ల కాకపోతే మాత్రం ఏదైనా ఆరోగ్య సమస్యల మూలంగా వచ్చి ఉండొచ్చని అనుమానించాలి.

**గోధుమ లేదా ముదురు రంగు...** తీవ్రమైన డీహైడ్రేషన్‌కు.. లేదంటే కాలేయం, కిడ్నీల సమస్యలకు సంకేతం. కొన్ని రకాలైన ఆహారం, ఔషధాల వల్ల కూడా ఇలా జరిగే అవకాశం ఉంది.

**మేఘాల రంగులో...** మూత్రంలో బ్యాక్టీరియా, తెల్ల రక్తకణాలు, స్ఫటికాల వంటివి ఉంటే ఇలా జరుగుతుంది. ఇది మూత్రనాళ ఇన్ఫెక్షన్, కిడ్నీల్లో రాళ్లకు సంకేతం.

**నురగలా వస్తే...** డీహైడ్రేషన్ వల్ల గానీ, లేదంటే వెంటవెంటనే మూత్రానికి వెళ్లే పరిస్థితి వల్ల ఇలా జరుగుతుంది. దీర్ఘకాలం పాటు ఇలా జరుగుతుంటే అది ప్రొటీనూరియాకు సంకేతం. అంటే మూత్రంలో ప్రొటీన్లు ఎక్కువగా ఉండే సమస్య అన్నమాట. కిడ్నీల వ్యాధులు, ఇతర ఆరోగ్య సమస్యలకు దీన్ని సంకేతంగా భావించాలి.

**తెల్లగా వస్తుంటే...** కొవ్వుతో కూడిన లింఫటిక్ ఫ్లూయిడ్స్ మూత్రంలోకి విడుదలయ్యే సమస్య.. కైలూరియా కారణంగా మూత్రం తెల్లగా వెలువడుతుంది. దీన్ని లింఫటిక్ లేదంటే కిడ్నీ సమస్యలకు సంకేతంగా భావించాలి.

# పిల్లల్లో మైగ్రేన్ నివారణ ఇలా



మైగ్రేన్ (పార్శ్వపునొప్పి) చిన్నపిల్లలకు ఓ సవాలు లాంటిది. పార్శ్వపునొప్పి కారణంగా బడి వేళల్లో పిల్లలు చాలా ఇబ్బందిపడతారు. తరగతిలో ఏకాగ్రత కుదరదు. మూడ్ పాడైపోతుంది. దీన్ని తట్టుకోవడం పిల్లలకు తలకుమించిన పనైపోతుంది. కొన్ని చిట్కాలను అనుసరిస్తే పిల్లలు మైగ్రేన్ బాధ, అసౌకర్యం నుంచి తప్పించుకోవచ్చు.

**కారణాలు గుర్తించాలి...**
మైగ్రేన్ కొన్ని ప్రత్యేకమైన కారణాల వల్ల వస్తుంది. తీవ్రమైన కాంతి, పెద్ద శబ్దాలు, శరీరంలో డీహైడ్రేషన్ వంటివాటితోపాటు చాక్లెట్లు, ప్రాసెస్ చేసిన పదార్థాలతో తయారుచేసిన స్నాక్స్ లాంటి వీ కారణం కావొచ్చు. వీటిని గుర్తించి తగినచర్యలు తీసుకోవాలి. తీవ్రమైన కాంతినిచ్చే బల్బులకు దూరంగా కూర్చో వడం, తక్కువ శబ్దం వచ్చేలా పరిసరాలను మార్చుకోవడంతో బడి వేళల్లో మైగ్రేన్ ముప్పును తగ్గించుకోవచ్చు.

**తగినంత హైడ్రేషన్...**
పిల్లలు తరగతులు, ఆటల్లో పడిపో యి సరిగ్గా నీళ్లు తాగడం మర్చిపోతారు. కాబట్టి బడికి వెళ్లేటప్పుడు నీళ్లసీసా వెంట తీసుకెళ్లమని గుర్తుచేయాలి. రోజులో తరచుగా నీళ్లు తాగుతూ ఉండమని సూచించా లి. బడిలో కూడా నీళ్లు తాగడానికి విరామం ఇవ్వాలి. శరీరంలో తగినంత హైడ్రేషన్ ఉంటే తలనొప్పికి ఆస్కారం ఉండదు.

**విరామం తీసుకోవాలి...**
తలనొప్పిగా అనిపించినప్పుడు పిల్లలు కాసేపు విరామం తీసుకోవాలి. నిశ్శబ్దంగా ఉండే ప్రదేశంలో కూర్చోవాలి. నొప్పి పోయేవరకు కండ్లకు విశ్రాంతినివ్వాలి.

**ఆరోగ్యకరమైన స్నాక్స్...**
తిండి సరిగ్గా తినకపోవడం, చక్కెరలు ఉన్న ఆహారం, ప్రాసెస్డ్ చిరుతిండ్లు కూడా మైగ్రేన్‌కు దారితీస్తాయి. అందుకని పిల్లలకు ఆరోగ్యకరమైన పోషకాలతో కూడిన ఆహారాన్నే పెట్టాలి.

మెగ్నీషియం పుష్కలంగా ఉండే గింజలు, ఆకుకూరలు లాంటివి మైగ్రేన్‌ను నివారిస్తాయి. మంచి ఆహారాన్ని నియమిత వేళల్లో తీసుకుంటే తలనొప్పి ముప్పు తగ్గిపోతుంది.

అవని

## బీట్‌రూట్ కుర్మా

**కావలసిన పదార్థాలు..** బీట్‌రూట్ ముక్కలు: ఒక కప్పు, ఉల్లిగడ్డ: ఒకటి (పెద్దది), పచ్చిమిర్చి: రెండు, కరివేపాకు: ఒక రెబ్బ, అల్లం వెల్లుల్లి పేస్ట్: అర టీస్పూన్, పసుపు: అర టీస్పూన్, కారం: రెండు టీస్పూన్లు, గరం మసాలా: పావు టీస్పూన్, ఉప్పు: తగినంత, జీలకర్ర, ఆవాలు: అర టీస్పూన్ చొప్పున, పెరుగు: ఒక కప్పు, నూనె: రెండు టేబుల్ స్పూన్లు

**తయారీ విధానం..** బీట్‌రూట్ ముక్కల్ని ఒక కప్పు నీళ్లుపోసి సన్నని మంటపై పది నిమిషాలపాటు ఉడికించి పెట్టుకోవాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి నూనెవేసి వేడయ్యాక ఆవాలు, జీలకర్ర, కరివేపాకు సన్నగా తరిగిన ఉల్లిపాయలు, పచ్చిమిర్చి వేసి బాగా వేయించాలి. అన్నీ బాగా వేగాక అల్లంవెల్లుల్లి పేస్ట్, పసుపు, కారం, ఉప్పు, గరం మసాలా వేయాలి. మరో రెండు నిమిషాలు వేయించాక అందులో ఉడకబెట్టి పెట్టుకున్న బీట్‌రూట్ ముక్కల్ని నీటితోపాటు వేయాలి. ఐదు నిమిషాలపాటు సన్నని మంటపై ఉడికించి దించేయాలి. చివరగా గడ్డలు లేకుండా చిలికిన పెరుగు వేసి బాగా కలిపితే నోరూరించే బీట్‌రూట్ కుర్మా సిద్ధం.

# ఆరోగ్యాన్ని తెంచుకు తిందాం

## సీతాఫలంతో ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలో !



శ్రావణం వెళ్లింది. భాద్రపదం వచ్చింది. వినాయకుడి పాలవెల్లికి పచ్చిగా వేలాడే సీతాఫలాలు మళ్లీ వారానికల్లా తియ్యగా మారి నోరూరిస్తాయి. మధుర ఫలం అన్నపేరు మామిడి తర్వాత సీతాఫలానికే ఇవ్వాలన్నది ఈ పండు అభిమానుల డిమాండ్. ఇంకోమాట చెప్పాలంటే రెంటికి రెండూ మధుర ఫలాలే అంటారు కూడా. లోపల నలుపు తెలుపులో కనిపించే ఈ పండు ప్రయోజనాలు మాత్రం హెూళీ రంగులంత వైవిధ్యం. ఆరోగ్యం చెట్లకు కాస్తుందా మనం సంపాదించుకోవాలిగానీ అన్నమాట మనకు నిజమే అనిపిస్తుంది. కానీ, సీతాఫలం విషయంలో మాత్రం దీన్ని కాస్త సడలించవచ్చు. నిజంగా చెట్టుకు తెంచుకు తిని ఆరోగ్యాన్ని సంపాదించుకునేలా బోలెడు పోషకాలు ఉన్నాయిందులో. యవ్వనంగా కనిపించేందుకు, రోగనిరోధక శక్తి పెంచుకునేందుకు, క్యాన్సర్లను నివారించేందుకు, ఒత్తిడిని చిత్తు చేసేందుకు ఇది ఎంతగానో తోడ్పడుతుంది. ఈ పండులో పుష్కలంగా ఉండే విటమిన్-సి, యాంటి ఆక్సిడెంట్లు చర్మాన్ని నునుపుగా యవ్వనంగా ఉంచేందుకు, చర్మ కండరాలను బిగుతుగా ఉండేలా చూసేం దుకు సాయపడతాయి. ఇందులో ఉండే విటమిన్ బి6 మూడ్ బూస్టర్‌గా ఉపయోగపడుతుంది. దిగులు, కుంగుబాటు, ఒత్తిడిలాంటి వాటిని దూరం చేస్తుంది. ఈ ఫలంలోని పొటాషియం, మెగ్నీషియం రక్తపోటును నియంత్రణలో ఉంచుతాయి. ఒక కప్పు గుజ్జులో.. రోజువారీ తీసుకోవల సిన దాంట్లో 10 శాతం పొటాషియం, 6 శాతం మెగ్నీషియం ఉంటాయి. ఇవి గుండె కవాటాలను వెడల్పు చేసేందుకు తోడ్పడతాయి. దీనివల్ల అధిక రక్తపోటును నియంత్రించవచ్చు. తద్వారా గుండె ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. ఇందులో పీచు పదార్థాలు ఎక్కువ. చక్కని జీర్ణ వ్యవస్థకు ఇవి తోడ్పడుతాయి. సీతాఫలంలోని కరిగే పీచులు మంచి బ్యాక్టీరియా పెరుగుదలకు, తద్వారా జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి తోడ్పడుతాయి. ఈ పండులో ఉండే క్యాటచీన్, ఎపిక్యాటచీన్, ఎపిగాలో క్యాటచీన్ లాంటి ఫ్లేవనాయిడ్లు క్యాన్సర్ నివారణకు ఉపకరిస్తాయి. మూత్రాశయం, రొమ్ము, పొట్ట, పెద్దపేగు క్యాన్సర్లను నివారించడంలో బాగా సహకరిస్తాయి. ఇందులో ఉండే కారెనాయిక్ యాసిడ్ దీర్ఘకాలికంగా ఉండే వాపుల్ని తగ్గిం చడంలో కీలకపాత్ర పోషిస్తుంది. క్యాన్సర్, గుండెజబ్బుల నియంత్రణలో ఉపయోగపడుతుంది.

**నిండైన రంగుల్లో...**
సాధారణంగా మనం సీతాఫలాన్ని ఆకుపచ్చ రంగు చెక్కు, తెలుపు గుజ్జు, నలుపు గింజలతోనే చూస్తాం. కానీ ఎరుపు రంగులో ఉండే రెడ్ కస్టర్డ్ యాపిల్, ఊదా రంగులో ఉండే పర్పుల్ కస్టర్డ్ యాపిల్, నారింజ గులాబీల కలబోతగా కనిపించే పింక్ బ్లష్ రకాలు ఇందులో చూసేందుకు విభిన్నంగా కనిపిస్తాయి. ఉష్ణమండల, సమ సీతోష్ణమండల ప్రాంతాల్లో పండే వీటి శాస్త్రీయ నామం అనోనా స్క్వామో సా. ఈ పండ్లను నేరుగా తినడంతో పాటు జ్యూస్‌లు, స్మూతీలు, ఐస్‌క్రీం లు, మిల్క్ షేక్‌లు, స్వీట్ల తయారీలో వాడతారు. వీటి గింజల నూనెను తలకు ఉపయోగిస్తారు. చర్మ సౌందర్య ఉత్పత్తులు, గాయాలకు రాసే పూతల తయారీలోనూ వాడతారు. రావణుడు ఎత్తుకుపోయేటప్పుడు సీతమ్మ ధారాపాతంగా ఏడవడం వల్ల నేల మీద పడ్డ కన్నీటి బొట్ల నుంచి ఈ చెట్టు పుట్టడం వల్ల సీతాఫలం అని పిలుస్తారని ఓ జానపద కథ. వనవాస సమయంలో సీతమ్మ ఈ పండ్లను ఇష్టంగా తినడం వల్ల ఆమె పేరు వచ్చిందని మరో గాథ. చలవ చేసే స్వభావం ఉన్నది, చల్లగా ఉండే కాలంలో వచ్చేదీ కనుక శీ(సీ)తాఫలం అంటారనీ చెబుతారు.

నినాదం మార్కెట్

NINADAM MARKET

# రూపాయికే ఐఫోన్!.. ప్రభుత్వం సీరియస్



భారత్‌లో త్వరలో పండుగల సీజన్ ప్రారంభం కానుంది. దీనికి సంబంధించి ఈ-కామర్స్ కంపెనీలు తమ సన్నాహాలు ప్రారంభించాయి. ఇందులో తమ సేల్‌ను ప్రకటించిన ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ వంటి పేర్లు కూడా ఉన్నాయి. అనేక ఆకర్షణీయమైన ఆఫర్ల ప్రకటనలు కూడా ఈ విక్రయాల్లో కనిపిస్తున్నాయి. ఎక్కడో ఒక చోట ఒక్క రూపాయికే ఐఫోన్ ఇస్తానని, మరి కొన్ని చోట్ల తక్కువ ధరకే ఇతర ఖరీదైన వస్తువులపై ఆఫర్‌ను అందిస్తున్నారు. ఇలాంటి ప్రకటనలను చూసి, వినియోగదారులు పెద్ద సంఖ్యలో ఈ-కామర్స్ వెబ్‌సైట్‌లకు లాగిన్ చేస్తారు. అదే సమయంలో.. చాలా మంది వినియోగదారులు ఇలాంటి ప్రకటనలను తప్పుదారి పట్టించేలా పేర్కొంటూ సోషల్ మీడియాలో ఫిర్యాదులు కూడా చేస్తున్నారు. ఇప్పుడు ఈ-కామర్స్‌పై వస్తున్న ప్రకటనలపై ప్రభుత్వం కూడా ఓ కన్నేసి ఉంచింది. ఈ విషయంపై ఓ జాతీయ మీడియా సంస్థ అడిగిన ప్రశ్నకు కేంద్ర వినియోగదారుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి నిధి ఖరే స్పందిస్తూ.. "మాకు అలాంటి ఫిర్యాదులు అందాయి. ఇ-కామర్స్ కంపెనీలు నమ్మశక్యం కాని వాదనలు చేస్తున్నాయి. కస్టమర్‌లు ఆర్డర్ చేసినప్పుడు.. డెలివరీ ఛార్జీలు కూడా తప్పుగా జోస్తున్నారు. డిస్కౌంట్ అకస్మాత్తుగా ముగిసిందని వినియోగదారులకు చెబుతున్నారు. ఈ ఫిర్యాదులపై నిఘా ఉంచి చర్యలు తీసుకుంటాం. కస్టమర్లు ఇలా ఫిర్యాదు చేయవచ్చు." అని పేర్కొన్నారు. ఈ-కామర్స్ సైట్‌లలో కస్టమర్‌లు ఇలాంటి తప్పుదోవ పట్టించే ప్రకటనలను చూసినట్లయితే.. వారు తమ ఫిర్యాదును కేంద్ర వినియోగదారుల మంత్రిత్వ శాఖ యొక్క ఫిర్యాదు పోర్టల్‌లో నమోదు చేయవచ్చని మంత్రిత్వ శాఖ కార్యదర్శి నిధి తెలిపారు. ప్రస్తుతం చాలా మంది ఫిర్యాదులు చేస్తున్నారు.

**రూ.1కే ఐఫోన్....** ఇ-కామర్స్ వెబ్‌సైట్ ఐఫోన్‌ను రూ. 1కి విక్రయిస్తానని ఎలా హామీ ఇస్తోందని సోషల్ మీడియాలో కొందరు ఫిర్యాదు చేశారు. అయితే వారు బుక్ చేసుకునే సమయానికి, ఉత్పత్తి అమ్ముడైందని ప్రకటిస్తున్నట్లు పేర్కొన్నారు.

# దలాల్ స్ట్రీట్ రికార్డ్ రన్



## తొలిసారి 26వేల ఎగువన ముగిసిన నిఫ్టీ

దేశీయ స్టాక్ మార్కెట్లు మరోసారి జీవితకాల గరిష్ఠానికి చేరాయి. ముగింపులో తొలిసారిగా రికార్డు స్థాయిలో ముగిశాయి. తొలిసారిగా నిఫ్టీ 26వేల పాయింట్ల ఎగువన ముగిసింది. బుధవారం ఉదయం మార్కెట్లు ఫ్లాట్‌గా మొదలయ్యాయి. చివరి సెషన్‌లో మెటల్, మీడియా, ఎనర్జీ రంగాల షేర్ల మద్దతుతో లాభాల్లో ముగిశాయి. ఉదయం సెన్సెక్స్ పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా మొదలైంది. ఆ తర్వాత సూచీలు ఒడిదొడుకులను ఎదుర్కొన్నాయి. ఇంట్రాడేలో 84,743.04 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. అత్యధికంగా 85,247.42 పాయింట్లకు పెరిగింది. చివరకు 255.83 పాయింట్ల లాభంతో 85,169.87 పాయింట్ల వద్ద రికార్డు స్థాయిలో ముగిసింది. నిఫ్టీ 63.75 పాయింట్ల లాభంతో 26,004.15 వద్ద స్థిరపడింది. మొదటిసారిగా నిఫ్టీ 26పాయింట్ల ఎగువన ముగిసింది. నిఫ్టీలో పవర్ గ్రిడ్ కార్ప్, ఎన్‌టీపీసీ, యాక్సిస్ బ్యాంక్, గ్రాసిమ్ ఇండస్ట్రీస్, బజాజ్ ఫిన్‌సర్వ్ టాప్ గెయినర్స్‌గా నిలిచాయి. ఎల్‌టీఐఎండ్‌ట్రీ, టెక్ మహీంద్రా, టాటా కన్స్యూమర్, టాటా మోటార్స్, టైటాన్ కంపెనీ నష్టపోయాయి. బీఎస్ఈలో మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు 0.5 శాతం చొప్పున పతనమయ్యాయి. పవర్, మెటల్, మీడియా, రియల్టీ సూచీలు 0.5-3 శాతం వరకు పెరిగాయి. ఎఫ్‌ఎంసీజీ, పీఎస్‌యూ బ్యాంక్, ఐటీ 0.5-1 శాతం వరకు తగ్గాయి.

# అక్రమంగా తొలగించి.. ఎక్స్‌పీరియన్స్ లెటర్ ఇచ్చేందుకు 3నెలల జీతం అడిగిన కంపెనీ!

ఆరోగ్య కారణాల రీత్యా సెలవు అడిగిన ఉద్యోగిని కంపెనీ తొలగించింది. అకారణంగా కంపెనీ తొలగించిందని ఆయన తన బాధలను రెడ్‌ఇట్‌లో పంచుకున్నారు. భారతదేశానికి చెందిన ఓ కంపెనీ తనను ఉద్యోగం నుంచి తొలగించడమే కాకుండా.. అనుభవ ధృవీకరణ పత్రం(ఎక్స్‌పీరియన్స్ లెటర్) ఇవ్వడానికి బదులుగా మూడు నెలల జీతం కూడా డిమాండ్ చేసిందని ఆరోపించారు. అదనంగా.. భవిష్యత్ యజమానులతో తన బ్యాక్‌గ్రౌండ్ గురించి తప్పుడు చెప్తామని హెచ్చరించింది. అతడు రెడ్‌ఇట్ లో ఇలా పేర్కొన్నాడు.. "ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని, దీని ఫలితంగా ఆరోగ్య సమస్యలు ఉన్నాయని వివరించారు. ఇది చివరకు వైద్య కారణాలను చూపుతూ రాజీనామా చేయాలనే నిర్ణయానికి దారితీసింది. ప్రాజెక్ట్ మేనేజర్‌గా పనిచేసిన ఉద్యోగి, ఎనిమిది నెలల ఉద్యోగం తర్వాత ముందస్తు విడుదలను అభ్యర్థించారు, కానీ తిరస్కరించబడింది. నేను ప్రాజెక్ట్ మేనేజర్‌ని. కంపెనీలో 8 నెలలకు పైగా పనిచేశాను. నాకు జీతం వచ్చినప్పటికీ.. పని ఒత్తిడి భరించలేనిదిగా మారింది. ఒక నెల క్రితం నాకు ఫ్యాటీ లివర్ సమస్య వచ్చింది. కొంతకాలం తర్వాత.. నాకు చికెన్‌పాక్స్ సోకింది. నేను ఇప్పుడు 3 రోజుల సెలవును అభ్యర్థించారు. కంపెనీ సీఈవో నన్ను ఇంటి నుంచి పని చేయమని అడిగారు. కానీ నేను నిరాకరించాను. జట్టుకు పాక్షికంగా మాత్రమే మద్దతు ఇచ్చాను" అని పంచుకున్నారు.

## ఆఖర్లో కొనుగోళ్ల మద్దతు.. తొలిసారి 26 వేల ఎగువన నిఫ్టీ




దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు రికార్డు గరిష్ఠాల వద్ద ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలతో ఈ ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు.. దాదాపు రోజంతా స్తబ్దుగానే కదలాడాయి. ఆఖరి అరగంటలో బ్యాంకింగ్, పవర్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు సరికొత్త గరిష్ఠాల వద్ద ముగిశాయి. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్టీపీసీ షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. మంగళవారం నాటి ట్రేడింగ్‌లో సూచీలు సరికొత్త గరిష్ఠాలను అందుకున్నప్పటికీ.. బుధవారం నాటి ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 85 వేలు, నిఫ్టీ 26వేల ఎగువన ముగియడం గమనార్హం. సెన్సెక్స్ ఉదయం 84,836.45 పాయింట్ల వద్ద (84,914.04) నష్టాల్లో ప్రారంభమైంది. చాలా సేపటి వరకు ఫ్లాట్‌గా ట్రేడయ్యింది. ఇంట్రాడేలో 84,743.04 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. ఆఖర్లో ఒక్కసారిగా పుంజుకుని 85,247.42 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 255.83 పాయింట్ల లాభంతో 85,169.87 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 63.75 పాయింట్ల లాభంతో 26,004.15 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.60గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో పవర్ గ్రిడ్ కార్పొరేషన్, యాక్సిస్ బ్యాంక్, ఎన్టీపీసీ, బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. టెక్ మహీంద్రా, టాటా మోటార్స్, టైటాన్, కోటక్ మహీంద్రా, ఎస్‌బీఐ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 74.66 డాలర్లు వద్ద, బంగారం ఔన్సు 2681 డాలర్ల వద్ద కొనసాగుతున్నాయి.

## హ్యుందాయ్ రూ.25,000 కోట్ల ఇష్యూకు సెబీ అనుమతి!




దక్షిణ కొరియా వాహన దిగ్గజం హ్యుందాయ్ మోటార్ అనుబంధ సంస్థ హ్యుందాయ్ మోటార్ ఇండియా 3 బిలియన్ డాలర్ల (సుమారు రూ.25,000 కోట్ల) పబ్లిక్ ఇష్యూ ప్రతిపాదనకు మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ అనుమతి ఇచ్చిందని సబంధిత వర్గాలు పేర్కొన్నారు. అక్టోబరులోనే ఈ మెగా ఇష్యూ ఉండొచ్చని సమాచారం. 2022లో నమోదైన ఎల్ఐసీ 2.7 బిలియన్ డాలర్ల ఇష్యూ ఇప్పటివరకు దేశీయంగా అతిపెద్ద ఐపీఓగా ఉండగా, హ్యుందాయ్ ఇకపై అతిపెద్ద ఐపీఓగా నిలవనుంది. ఈ ఇష్యూ కోసం హ్యుందాయ్ మోటార్ ఇండియా విలువను 18-20 బిలియన్ డాలర్లుగా పరిగణించనున్నారు. హ్యుందాయ్ ఐపీఓ మొత్తం ఆఫర్ ఫర్ సేల్ పద్ధతిలో జరగనుంది. ఐపీఓలో భాగంగా 142,194,700 ఈక్విటీ షేర్లను విక్రయించనున్నారు. ఫ్రెష్ షేర్ల జారీ ఉండదు. 1996లో భారత్‌లో కార్యకలాపాలు మొదలుపెట్టిన ఈ సంస్థ.. ప్రస్తుతం 13 మోడళ్లను విక్రయిస్తోంది. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత స్టాక్ మార్కెట్లలోకి వస్తున్న తొలి వాహన కంపెనీ కూడా ఇదే అవుతుంది. 2003లో జపాన్ వాహన దిగ్గజం మారుతీ సుజుకీ ఎక్స్ఛేంజీల్లో నమోదైన సంగతి తెలిసిందే. ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ ఐపీఓకు సెబీ ఆమోదం తెలిపినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నారు. ఈ ఐపీఓ ద్వారా రూ.10,414 కోట్ల సమీకరించాలని స్విగ్గీ భావిస్తోంది. ఇందులో రూ.3,750 కోట్లు తాజా షేర్ల జారీ ద్వారా, రూ.6,664 కోట్లు ఆఫర్ సేల్ పద్ధతిన విక్రయించనున్నారు. యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.750 కోట్లు సమీకరించాలని చూస్తోంది. ఏప్రిల్ 30న కాన్ఫిడెన్షియల్ మార్గం ద్వారా సెబీకి ముసాయిదా పత్రాలను సమర్పించిన విషయం తెలిసిందే.

# సమీకృత కూరగాయల మార్కెట్‌ను ప్రజలంతా వినియోగించుకోవాలి

## పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ





**బెల్లంపల్లి సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్):** కూరగాయలు, మాసంపు ఉత్పత్తులు అన్నీ ఒకే చోట అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సమీకృత కూరగాయల మార్కెట్ ను స్థానిక ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో 7కోట్ల 58లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన సమీకృత కూరగాయల మార్కెట్ ను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, రాజస్వ మండల అధికారి హరికృష్ణలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎంపి మాట్లాడుతు ప్రజలకు అన్ని రకాల కూరగాయలు,మాంసపు ఉత్పత్తులు ఒకే చోట లభించాలనే ఉద్దేశ్యంతో బెల్లంపల్లి మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన సమీకృత కూరగాయల మార్కెట్ ను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొచ్చామని అన్నారు.

ఇందులో 108 ఫ్లాట్‌ఫాంలు,షట్టర్‌లను కూరగాయల విక్రేతలకు, వ్యాపారస్తులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం కేటాయించడం జరిగిందని,మార్కెట్ లో ఏర్పాటు చేసిన కోల్డ్ స్టోరేజ్ పాయిం ట్ ద్వారా కూరగాయలను నిల్వ చేసుకొనే సదుపాయం కల్పించినట్లు ఆయన తెలిపారు.అనంతరం పట్టణంలోని ప్రజలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు ఏర్పాటు చేసిన 33/11 కెవి సబ్ స్టేషన్ ను ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతు సబ్ స్టేషన్ ఏర్పాటు ద్వారా అదనంగా 5 ఎంవిఎ పిటిఆర్ అందుబా టులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు.

ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాల ద్వారా కృషి చేస్తుందని, సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు.బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఎసిపి రవికుమార్, మున్సిపల్ కమీషనర్ కె శ్రీనివాసరావు, మండల తహసిల్దార్ జ్యోత్స్న,మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కరోజు ధర్మ దీక్ష...

- **తిరుమల లడ్డు కల్తీ చేసిన వారిని వెంటనే శిక్షించాలి**
- **సామాజిక కార్యకర్త తుమ్మ రాజ్ కుమార్**



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్):** కలియుగ ప్రత్యక్ష దైవం తిరు మల వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదం కల్తీ చేసిన వారిని తక్షణమే శిక్షించాలంటూ సామాజిక కార్యకర్త తుమ్మ రాజ్‌కుమార్ ఒకరోజు దీక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నాడు. సుల్తానా బాద్ మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో 28 శనివారం 10 నుండి మధ్యాహ్నం 4గంటల వరకు ఒక రోజు దీక్షా కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర స్వామి భక్తులు, హిందూ బంధువులు,హిందూ ధర్మ కథ నడిపించే కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ఇందులో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవల సిందిగా కోరారు. సనాతన ధర్మంలో హిందూ ధర్మం చాలా గొప్పది ఇప్పుడు ఉన్న పరిస్థితులలో హిందూ దేవాలయా లపై హిందువులపై జరుగు తున్న వాటిని ముక్తకంఠంతో ఖండించాలని సు ల్తానాబాద్ నుండే నాంది పలకాలన్న సంకల్పం తోటి ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నాము అని, ప్రతి ఒక్క హిందూ బాంధవులు పాల్గొని హిందువుల ఐక్యత ప్రతి ఒక్కరికి తెలియచెప్పే విధంగా ఉండాలని చెప్పారు.

# బెల్లంపల్లిలో బిజెపి సభ్యత్వ నమోదు



**బెల్లంపల్లి సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్):** జన సంఘ్ వ్యవస్థాపకులు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా బుధవారం ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా ఆదేశానుసారం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ సూచనల మేరకు జిల్లాలోని ప్రతీ బూతులో జరుగుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టి వెంకటక్రిష్ణ బెల్లంపల్లి పట్టణంలోని టేకులబస్తి 99బూ తులో ఇంటింటికి తిరిగి బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజలు బిజెపి మీద ఉన్న అభిమానంతొ ప్రతీ ఒక్కరు బిజెపికి మద్దతుగా ఉత్సహంగా తమ సభ్యత్వాన్ని నమోదు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఒక వ్యక్తి వల్ల మాత్రమే దేశం అభివృద్ధి చెందదు,శక్తి సమూహం వల్ల మాత్రమే దేశం అభి.వృద్ధి చెందుతుందని పండిత్ దీన్ దయాల్ నిరూపించారని తెలిపారు.అంత్యోదయ సిద్ధాంతం ఆధారంగా చిట్ట చివరి వ్యక్తికి ప్రభుత్వ ఫలాలు చెందాలని, ఆర్థికంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని నమ్మిన వ్యక్తి పండిట్ అని ఆయన అన్నారు. ఆయన భౌతికంగా లేకపోయినా ఆయన ఆశయాలను బిజెపి కొనసాగిస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్ కుమార్,బిజెపి పట్టణ అధ్యక్షులు ధార కళ్యాణి,బూత్ అధ్యక్షులు రాములు తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల సంక్షేమం కోసం 'పోషణ నియమావళి'

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్):** వయోవృద్ధుల పోషణ, సంక్షేమం కోసం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పోషణ సంక్షేమ నియామవళి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కలెక్టర్ చాంబర్లో ఇన్చార్జ్ జిల్లా సంక్షేమశాఖ అధికారి స్వరూపారాణి, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులు మహేందర్ లతో కలిసి సంక్షేమ నియామవళి-2011 కార్యక్రమ సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు.కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబర్ 1న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 25 నుండి 30వ తేదీ వరకు వివిధ కార్యక్రమా లు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.26న వృద్ధాశ్రమాలు, డే కేర్ సెంటర్లలో వయోవృద్ధుల క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు, 27న ఓవర్ బ్రిడ్జి నుండి ముఖరాం చౌరస్తా వరకు వాకతాన్ ర్యాలీ, 28న తల్లిదండ్రుల పోషణ చట్టం-2007, ఆరోగ్య సంరక్షణపై అవగాహన సదస్సు, 29న అంగన్వాడీ కేంద్రా లలో, పాఠశాలల్లో గ్రేండ్ పేరెంట్స్‌డే, 30న సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులకు తల్లిదండ్రుల పోషణ, సంరక్షణ చట్టం-2007, వయోవృద్ధుల లైన్ టోల్ ఫ్రీ నం. 14567పై అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేకప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, పోషణ-సంరక్షణ చట్టంపై వృద్ధులు అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో హబ్ సమన్వయకర్త సౌజన్య, డి.సి.పి.యు. ఆనంద్, సీనియర్ అసిస్టెంట్ స్వరూపారాణి, ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి ఎండి. ఫర్జానా బేగం, రాజ్యలక్ష్మి, వసంత, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులు హనుమంతు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణుల కోసం ఐసీయూ మంజూరు

- **ఓల్డ్ స్టాఫ్ క్వార్టర్లలో టీబీ కేర్ యూనిట్**
- **గోదావరిఖని జనరల్ ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్ శ్రీ హర్ష**



**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబరు25(నినాదం):** గోదావరిఖని ఆస్పత్రిలో గర్భిణుల కోసం ఇంటెన్సివ్ కేర్ యూనిట్ మంజూరు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. దీనికోసం అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గోదావరిఖని జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బుధవారం సందర్శించారు. అనంతరం ఆసుపత్రి నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఆసుపత్రి స్టాఫ్ పాత క్వార్టర్లకు మరమ్మతులు చేసి టీబి. కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు. గోదావరిఖని జనరల్ ఆసుపత్రి రెండు బ్లాకుల మధ్య రోడ్డు, లైటింగ్ సౌకర్యం కల్పించాలన్నారు. దీనికి అవసరమైన ప్రతిపాదనలు అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో విద్యుత్ సమస్యల నేపథ్యంలో ప్రత్యేక ప్రత్యేక ఫీడర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులకు సూచించారు.రామగుండంలోని సింగరేణి మెడికల్ కాలేజ్ నిర్వహణకు సంబంధించి సమీక్షించిన కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. సమావేశంలో గోదావరిఖని జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దయాల్ సింగ్, సింగరేణి మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ హిమబిందు సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# భావితరాలకు మార్గదర్శకులు వయోవృద్ధులు

## కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 25(నినాదం న్యూస్):**వయోవృద్ధులు భావితరాలకు మార్గదర్శకులని, వారి సంక్షేమం మన అందరిబాధ్యత అని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టర్ భవన సముదాయంలో కలెక్టర్ సమావేశా మందిరంలో జిల్లా మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబర్ 1న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలో నిర్వ హిస్తున్న వయోవృద్ధుల అవగాహన, వినోదాల వారం కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు.వయోవృద్ధులను కాపాడుకోవాలని, వారి పట్ల గౌరవభావం కలిగి ఉండాలని, వారి శ్రేయస్సు కొరకు అందరం కృషి చేద్దామన్నారు. వయవృద్ధులకు వారి హక్కులను తెలి యజేసి సంక్షేమ చట్టాలపై అవగాహన కల్పించాలని, వారి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై ప్రభుత్వపరంగా,చట్టచర్యలు తీసు కుంటామని తెలిపారు.అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 26న వృద్ధాశ్రమాలలో వృద్ధులకు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు,27న వాకతాన్ ర్యాలీ,28న తల్లిదండ్రుల పోషణ, సంక్షేమ చట్టం,ఆరోగ్య రక్షణపై అవగాహన కార్యక్రమాలు, 29న గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు, మాజీ ప్రజా ప్రతినిధులతో తల్లిదండ్రుల పోషణ, సంరక్షణ చట్టంపై అవగా హన కార్యక్రమాలు, 30న అంగన్వాడీ కేంద్రా లలో గ్రాండ్ పేరెంట్స్ డే, మానవ సంబంధాలు-విలువలు ఇతర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అక్టోబర్ 1న జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో పెద్ద సంఖ్యలు వయోవృద్ధులతో సమావేశం ఏర్పాటు చేసి జిల్లా స్థాయి ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నా.అన్నిశాఖల అధికారులు వయోవృద్ధుల దినోత్సవ ప్రత్యేక కార్యక్రమాలను సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని తెలిపారు. అనంతరం అందరితో వయోవృద్ధుల సంక్షేమ ప్రతిజ్ఞ చేయించి ప్రత్యేక కార్యక్రమాలు సంబం ధిత గోడప్రతులను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్, వయోవృద్ధుల సంక్షేమ సంఘం సభ్యులు గుండ శంకర్, పెద్దింటి లక్ష్మణరావు, విజయ్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

# పరీక్షలు సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 25(నినాదం న్యూస్):** జిల్లాలో అక్టోబర్ 3నుండి 9వరకు జరగ నున్న ఓపెన్ ఎస్ఎస్‌సి, ఇంటర్ పరీక్షలు సజావుగా జరిగే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు తో కలిసి జిల్లా విద్య, వైద్య ఆరోగ్య, పోలీస్, విద్యుత్, మిషన్ భగీరథ, మున్సిపాలిటీ, ఆర్‌టిసి అధికా రులతో పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరిగే ఓపెన్ ఎస్ ఎస్ సి, ఇంటర్ పరీక్షలను అధికారులు సమన్వయంతో ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఎస్ ఎస్ సి పరీక్షల కొరకు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ఇంటర్ పరీక్షల కొరకు జనకపూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీ క్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎస్ ఎస్ సి పరీక్షలకు 165 మంది విద్యార్థులు, ఇంటర్ పరీక్షలకు 110 మంది విద్యార్థులు హాజరు కానున్నారని, అక్టోబర్ 3 నుండి 9వ తేదీ వరకు ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు 2 విడతలుగా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్యం, నిరంతర విద్యుత్ సరఫరా, త్రాగునీరు ఏర్పాట్లతో పాటు వైద్య సిబ్బంది దిని అందుబాటులో ఉంచాలని, పరీక్షల సమయానికి అనుగు ణంగా విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్.టి.సి. అధికారులు బస్సులు నడిపించాలని తెలిపారు. పరీక్ష సంబంధిత ప్రశ్నపత్రాలను పోలీసు బందోబస్తు మధ్య తరలించాలని, పరీక్ష జరిగే సమయంలో పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని తెలిపారు. పరీక్షలు సజావుగా సాగేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా విద్యాధికారి ఉదయ్ బాబు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం, ఆసిఫాబాద్ టౌన్-1 సి. ఐ. సతీష్, విద్యుత్, మిషన్ భగీరథ, ఖజానా, ఆర్‌టిసి. శాఖల అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి ఆస్పత్రిలో మరింత మెరుగైన సేవలు

- **కంటి, చిన్నపిల్లల, డెంటల్ విభాగాలను ప్రారంభించిన కలెక్టర్ శ్రీ హర్ష, ఎమ్మెల్యే విజయ రామారావు**



**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 25( నినాదం):** పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో కొత్తగా వివిధ విభాగాల ద్వారా మరింత మెరుగైన సేవలు కల్పించినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుతో కలిసి పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి, మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన కంటి శస్త్ర చికిత్స విభాగం, చిన్న పిల్లల వైద్య విభాగం, డి.ఈ.ఐ.సి., ఏసీ పేయింగ్ రూం లు,ఔట్ పోస్ట్, డెంటల్ విభాగంలో పరికరాలు ప్రారంభించారు. కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న వైద్య సేవలను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొత్తగా ప్రారంభించిన విభాగాల ద్వారా రోగులకు ఆర్థోపెడిక్, కంటి శస్త్ర చికిత్స, డెంటల్ విభాగం, చిన్న పిల్లల వైద్య సదుపాయాలు మరిన్ని సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రి, ఎంసిహెచ్ పనితీరు మెరుగైందన్నారు. ప్రసవాల సంఖ్య, ఆర్థోపెడిక్ శక్తుల చికిత్సలు, ఓపి సేవలు, డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా పరీక్షల నిర్వహణతో ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల విశ్వాసం పెరుగుతుందన్నారు. వైద్యుల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించారని ఎమ్మెల్యే ప్రశంసించారు. పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని 150 పడకలకు పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీధర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ప్రమోద్ కుమార్,ఆర్.ఎం.ఓ రవీందర్, తదితరులు పాల్గొన్నారు

# క్రీడలతో ఉజ్వల భవిష్యత్: ఫాదర్ షౌరెడ్డి



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 25(నినాదం న్యూస్) :** ప్రస్తుత కాలంలో విద్యార్థులు విద్య తోపాటు క్రీడల్లో రాణించాలని, ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సె యింట్ మేరీస్ స్కూల్ కరస్పాండెంట్ ఫా దర్ కాసుషౌరెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు. సుల్తానాబాద్ మండలం రేగడి మద్దికుంట గ్రామంలో జరిగిన జోనల్ లెవెల్ కబడ్డీ, వాలీబాల్ పోటీలలో సెయింట్ మేరీస్ స్కూల్ కి చెందిన విద్యార్థులు అత్యుత్తమైన ప్రదర్శన కనబరిచి జిల్లా స్థాయిలో జరిగే కబడ్డీ,వాలీబాల్ పోటీలకు ఎంపిక కావడం హర్షించ దగ్గ విషయం అన్నారు.వీరిని సెయింట్ మేరీ స్కూల్ కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ ఫాదర్ షౌరెడ్డి అభినందిం చారు.ఈ అభినందన కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు కే.ప్రవీణ్,రాకేష్,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# మహనీయునికి ఘన నివాళులు



**కాగజ్ నగర్ సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్):** కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బుధవారం పండిత్ దీనద యాళ్ ఉపాధ్యాయ జయంతి పురస్కరించుకొని జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ 1952లో భారతీయ జన సంఘ్లో చేరి ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యాడు. 1967లో జన సంఘ్ అధ్యక్ష పదవి చేపట్టేవరకు ఆ పదవిలో కొనసాగారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మరణంతరము పార్టీ బాధ్యతలు భుజానవేసు కొని విజయపథంలో నడిపించారు. అలాగే ఆర్.ఎస్.ఎస్ వారపత్రిక పాంచజన్య, లక్నో దినపత్రిక 'స్వదేశ్' లకు సంపాదకీయులుగా వ్యవహరించారు. భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్రం సిద్ధాంతానికి పునాదిగా చెప్పబడే ఏకాత్మతా మానవతా వాదం, శంకరాచార్య జీవిత చరిత్ర వంటి పుస్తకాలు, హిందీలో 'చంద్రగుప్త మౌర్య' నాటకం, మరాఠీ నుండి ఆర్.ఎస్.ఎస్ వ్యవస్థాపకులు డా. %జూ% హెడ్గేవార్ జీవిత చరిత్ర అనువాదం వంటి పలు రచనలు చేశారు. 1968 ఫిబ్రవరి 11న ఆయన అకాల మరణం చెందినాడు. భారతీయ జనసంఘ్‌కు సిద్ధాంతాలు లేవన్నవారి నోర్లు మూయించడానికి ఏకాత్మతా మానవతా వాదం అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. అట్టడుగున పడివున్న మానవుడు ఐహిక సుఖంతో వర్థిల్లి, ఆధ్యాత్మిక దృష్టితో మానవసేవ చేయడమే సరైన జీవిత విధానమని అందులో వాదించాడు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం జిల్లా ఉపాధ్యక్షులు ఛాన్కపూరి గణపతి తాలూకా కన్వీనర్ వీరభద్రా చారి జిల్లా కోశాధికారి అరుణ్ లోయ పట్టణ అధ్యక్షులు సిందం శ్రీనివాస్ మహిళా మోర్చా అధ్యక్షురాలు వలపదాసు శ్రీదేవి ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోళం వెంకటేష్ రన్వీర్ బిస్వాస్ మాచర్ల శ్రీనివాస్ వలపుదాసు రమేష్ రాజేందర్ జన్జోడు శ్రీనివాస్ దెబ్బటి శ్రీనివాస్ చిప్ప మౌనిక చిప్ప రమేష్ కొండు తిరుపతి నాగమణి కిరణ్ బేబి అమిత్ విశ్వాస్ సుధాకర్ కొప్పుల శంకర్ మధు కృష్ణ రవి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ...



**బెల్లంపల్లి సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్) :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణానికి చెందిన పలువురు లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను తాహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ జ్యోత్స్న బుధవారం అందజేశారు.పట్టణంలోని ఆయా వార్డులకు చెందిన పలువురు షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి లబ్ధిదారులు వారికి మంజూరైన చెక్కులను తాహసిల్దార్ కార్యాలయంలో అందుకున్నారు.చెక్కులు సకాలంలో అందుకోలేక పోయిన వారు తాహసిల్దార్ కార్యాలయంలో వివరాలు అందజేసి తమ తమ చెక్కులు తీసుకోవాలని తహసిల్దార్ సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ కల్పన,ఆర్ఐ ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పండిత్ దీన దయాల్ ఉపాధ్యాయ జయంతి



**మంథని టౌన్ సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్):** భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు పండిత్ దీన దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా బుధవారం మంథని పట్టణంలో ని బీజేపి పార్టీ కార్యాలయంలో బీజేపి నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపి సీనియర్ నాయకుడు బోగోజ్ శ్రీనివాస్ మాట్లాడుతూ వ్యక్తి నిర్మాణం ద్వారానే దేశ పునర్నిర్మాణం జరగాలని చిట్టచివరి పౌరుడికి అభివృద్ధి ఫలాలు అందాలని ఆశించి తన జీవితం మొత్తం భారతమాతకే సమర్పించిన గొప్ప దేశభక్తుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సబ్బని సంతోష్, ప్రధాన కార్యదర్శి సామల అశోక్, ఉపాధ్యక్షుడు ఆకుల అరుణ్, నాయకులు సువర్ణ మురళీకృష్ణ, కన్నూరి రవి పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన నాయకులు బోగె రాజారాం

## ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**మంథని సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్):** మంథనిలో దళిత ఉద్యమకారుడు బోగే రాజారాం 3వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ భవన్ ఆవరణలో ఏర్పాటు చేసిన సంస్కరణ సభలో పాల్గొని భోగె రాజారాం చిత్రపటానికి పూలమాలలు వేసి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ దళిత వర్గాల కోసం ఎన్ని ఇబ్బం దులనైన ఎదుర్కొని వారి అండగా నిలిచిన నాయకుడు భోగే రాజారాం అని కొనియాడారు.ఈ ప్రాంతం నుండి బిఎస్‌పి పార్టీ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేశారని రాజారాం ఈ ప్రాంతంలోని దళితులకు ఆయన సేవలు అందించారని దళితుల హక్కుల కోసం ఆయన పోరాడాలని భోగే రాజారాం ఆశయ సాధనకు కొనసాగిద్దామని ఆయన పేర్కొన్నారు. దళితులకు ఏలాంటి ఇబ్బందులు ఉన్న వారి కోసం అండగా ఉంటానని బోగే రాజారాం కుటుంబానికి అండగా ఉంటానన్నారు. కార్యక్రమానికి జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు నక్క రవి అధ్యక్షత వహించగా దళిత సంఘాల నాయకులు నూకల బానయ్య తగరం శంకర్ లాల్ సీనియర్ న్యాయవాది రఘైతంరెడ్డి, మాజీ ఎంపీపీ కొండ శంకర్ బూడిద రాజయ్య, రామగిరి కుమార్, ఎడ్ల కిష్టయ్య అప్పాల పోచయ్య,జంజర్ల శ్రీనివాస్, జానీ,నర్సాపూర్ రవీందర్ ,మామిడిపల్లి బాపయ్య , బొంకూరి మధు .ఎరుకల సుమన్.న్యాయవాది ఆర్ల నాగరాజు, బండి రాజయ్య, చిన్నయ్య బడికల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# దసరా నాటికి ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు

- లబ్దిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు
- కేంద్రం ఇచ్చే ఆవాస్ యోజన ఇళ్లు పొందాలి
- రాజీవ్‌స్వగృహ ఇళ్లను వెంటనే వేలం వేయండి
- గృహనిర్మాణంపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష



**హైదరాబాద్:**దసరా నాటికి ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. నిరుపయోగంగా ఉన్న రాజీవ్ స్వగృహ ఇళ్లను వేలం వేయాలని సూచించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు ఎంపికైన లబ్దిదారులకు ఇళ్లు అప్పగించాలని సూచించారు. గృహనిర్మాణ శాఖపై సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. దసరా పండుగ నాటికి ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. గ్రామ/ వార్డు, మండల/ పట్టణ, నియోజకవర్గ, జిల్లా స్థాయి కమిటీల ఏర్పాటుకు విధివిధినాలు ఒకట్రెండు రోజుల్లో రూపొందించాలని ముఖ్యమంత్రి సూచించారు. అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు దక్కాలని ముఖ్యమంత్రి అన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన నుంచి ఇతర రాష్ట్రాలు లక్షల సంఖ్యలో గృహాలు మంజూరు చేయించుకుంటే ఈ విషయంలో తెలంగాణ వెనుకబడి ఉందని, ఈ దఫా కేంద్రం మంజూరు చేసే గృహాల్లో గరిష్ట సంఖ్యలో రాష్ట్రానికి ఇళ్లు సాధించేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పీఎంఏవై కింద రావల్సిన బకాయిలు రాబట్టాలని సీఎం సూచించారు. కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వాల్సిన సమాచారం వెంటనే ఇవ్వాలని, ఇందిరమ్మ ఇళ్ల విషయంలో డాటాను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సీఎం అన్నారు. పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభిస్తే ఇంజినీరింగ్ సిబ్బంది సమస్య ఎదురయ్యే పరిస్థితి ఉంటుందని అధికారులు తెలపగా... అవసరమైతే ఔట్‌సోర్సింగ్ పద్ధతిన నియామకాలు చేపట్టాలని ముఖ్యమంత్రి అన్నారు. రాజీవ్ స్వగృహలో నిర్మించి నిరుపయోగంగా ఉన్న బ్లాక్‌లు, ఇళ్లు వేలం వేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఏళ్ల తరబడి వృథాగా ఉంచడం సరికాదని, వెంటనే వేలానికి రంగం సిద్ధం చేయాలన్నారు. డబుల్ బెడ్రూమ్ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక పూర్తయినా వాటిని ఎందుకు అప్పగించలేదని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. అర్హులకు ఆ ఇళ్లను అప్పగించాలన్నారు. హైదరాబాద్ నగరంలో నిర్మించి నిరుపయోగంగా ఉన్న బ్లాక్‌లకు మౌలిక వసతులు కల్పించి, వాటికి అర్హులైన లబ్దిదారులకు అప్పగించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. సమావేశంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాష్, తెలంగాణ గృహ నిర్మాణ సంస్థ ఎండీ వి.పి.గౌతమ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అందరం కలిసి కట్టుగా పనిచేసి బాధితులకు అండగా నిలవడం మన బాధ్యత

**ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిహారం నిబంధనల ప్రకారం చర్యలు - ప్రభుత్వ విప్, ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**జగిత్యాల, సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్):** జిల్లాలో ప్రభుత్వ అధికారులు క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ పారదర్శకంగా ప్రజలకు సేవలను అందించాలని ప్రభుత్వ విప్, ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నూతనంగా ఏర్పాటైన జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటైన తర్వాత మొదటి సరిగా ఈ సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

కమిటీకి ఎన్నికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా జిల్లాలో ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ కేసులు వివిధ స్థాయిలలో పెండింగ్ లో ఉన్నాయని వాటి పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. దళిత వర్గానికి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా సకాలంలో న్యాయం జరిగేలా చూడటం తమ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. పెండింగ్‌లు ఉన్న వివాదంలో లేని భూములను, ఆదివాసీలు, గిరిజనుల భూములు కబ్జా కాకుండా చూడాలని, వారు కంప్లైంట్ ఇచ్చిన వెంటనే ఎఫ్. ఐ. ఆర్ నమోదు చేసి విచారణ చేయాలని, ఆర్థికంగా చాలా చిన్న కుటుంబాల వారు ఉంటారని, వారికి అన్యాయం జరుగకుండా చూడాలని పోలీస్ యంత్రాంగాన్ని కోరారు. ఎస్సి ఎస్టి అట్రాసిటీ కేసుల పరిహారంలో ఎటువంటి జాప్యం లేకుండా ముఖ్యమంత్రితో మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుండి జిల్లాకు నిధులు తీసుకువస్తానని తెలిపారు. ప్రభుత్వం తరపున పూర్తి సహకారం ఉంటుందని జాగ్రత్తగా వ్యవహరించి తప్పు చేసిన వారిని శిక్షించాలని ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడతూ ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ కేసులను ఎటువంటి జాప్యం లేకుండా త్వరగా పరిష్కరించి, బాధితులకు సత్వర న్యాయం అందించాలని తెలిపారు. రాయికల్ మండలంలోని కోయ గూడెం గ్రామంలో ఆదివాసిలకు విద్యుత్ సౌకర్యం కల్పించుటకు గ్రామాన్ని విజిట్ చేసి రిపోర్ట్ సమర్పించాలని జగిత్యాల ఆర్డీఓ ను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జిల్లాలో ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ కేసుల నమోదు, ఆయా కేసుల పరిష్కారానికి అధికారులు తీసుకున్న చర్యలు, బాధితులకు అందించవలసిన పరిహారంపై కమిటీ సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, కోరుట్ల శాసన సభ్యులు డాక్టర్ కె. సంజయ్, ఎస్పీ అశోక్ కుమార్, జగిత్యాల ఆర్డీఓ మధు సుధన్, జగిత్యాల, మెట్ పల్లి డీఎస్పీలు, జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి కె. రాజ్ కుమార్, జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ సాయిబాబా, వివిధ శాఖల అధికారులు, ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# దళిత బంధు రెండో విడత నిధులు విడుదల చేయండి

**సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి - సీఎం దృష్టికి తీసుకు వెళ్తా దళిత బంద్ సాధన సమితి సభ్యులతో మంత్రి**



**జమ్మికుంట, సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్):** దళిత బందు సాధన సమితి హుజురాబాద్, రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను కలిసి దళిత బంధు రెండో విడత నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం ఇచ్చిన దళిత బంధు సాధన సమితి నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలిసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళితబందు పై సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నాడని తెలిసి తెలంగాణ సచివాలయం కు రావడం జరిగిందని అయితే ఈ సమీక్షా సమావేశంలో దళిత బందు రెండో విడత నిధుల మంజూరు పై జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడాలని దళిత బందు సాధన సమితి బాధితుల కోరడం జరిగిందని సాధన సమితి సభ్యులు తెలిపారు. మంత్రి సాను కూలకంగా స్పందించి తప్పకుండ దళితబందు గురించి సమావేశంలో మాట్లాడుతానని చెప్పారు ఖమ్మంలో మధిర నియోజకవర్గం చింతకాని మండలంలో ఈ నెల 16 నా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క 15కోట్ల 62 లక్షల 32 వేయిల 620 గల దళితబందు రెండవ విడత చెక్కులు పంపిణి చేసారు అయితే హుజురాబాద్ పైలెట్ ప్రాజెక్టు కూడా పూర్తిస్థాయిలో మంజురు చేసి దళితుల అభ్యున్నతికి దోహదపడాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లాలని పొన్నంకు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళితబందు సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కొగిలా మహేష్ హుజురాబాద్ సాధన సమితి సభ్యులు కోలుగూరి సురేష్ కోలుగూరి నరేష్ ఇనుగాల బిక్షపతి అంబాల కుమార్ ఎల్కపెల్లి ఉదయ్ కుమార్ పాత రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# నినాదం వార్తకు స్పందన

**రెవిన్యూ, పోలీస్‌ల సంయుక్తంగా తనిఖీలు : అక్రమంగా ఇసుక తరలిస్తున్న 11ట్రాక్టర్‌ల పట్టివేత!**



**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 25(నినాదం న్యూస్):** ఆసిఫాబాద్ జిల్లాలో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న 11ట్రాక్టర్ లను పోలీసులు, రెవిన్యూ అధికారులు కలసి బుధవారం రోజున పట్టుకున్నారు. నాలుగు రోజుల క్రితం నినాదం పత్రిక, జిల్లాలో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాపై కథనాలు ప్రచురించడంతో, రెవిన్యూ, అధికారులు, పోలీసులతో కలసి బుధవారం రోజున స్థానిక, వాగులు, ఒర్రెలల తనిఖీలు నిర్వహించారు. వాగులు, ఒర్రెల నుండి ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న వాహనాలను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# టిక్కెట్ల పెంపు కేవలం పదిరోజులే

## దేవర మూవీ టిక్కెట్ల ధరలపై హైకోర్టు



టాలీవుడ్ అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా మూవీ 'దేవర' కొరటాల శివ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం సెప్టెంబర్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా టికెట్ల ధరల పెంపునకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ కీలక తీర్పును వెలువరించింది. ఈ సినిమా టికెట్ల పెంపునకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ.. 14 రోజుల వరకు ఉన్న అనుమతిని 10రోజులకే పరిమితం చేస్తూ ఆదేశాలిచ్చింది. టికెట్ ధరల పెంపుదల నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిల్ ను విచారించిన కోర్టు పిటీషనర్ వాదనతో ఏకీభవించింది. ఈ సినిమా కోసం టికెట్ల ధరల పెంచాలని దేవర మూవీ టీమ్ ప్రభుత్వాన్ని కోరగా.. దీనికి అనుమతినిస్తూ.. మల్టీప్లెక్స్ థియేటర్లలో ఒక్కో టికెట్‌పై అదనంగా రూ.135 పెంచుకునేందుకు అలాగే సింగిల్ స్క్రీన్‌లలో బాల్కనీ టికెట్‌పై అదనంగా రూ.110, లోయర్ క్లాస్ టికెట్‌పై రూ.60 అధికం చేసేందుకు అనుమతి ఇచ్చింది. రెండు వారాల వరకు టికెట్లపై అదనపు ధరలు ఉంచుకోవచ్చంటూ ఏపీ ప్రభుత్వం జీవో జారీ చేసింది. అయితే ఈ జీవోను సవాలు చేస్తూ.. హైకోర్టులో పిటిషన్ ధాఖలు కాగా.. ఈ పిటిషన్‌ను విచారించిన ధర్మాసనం 14 రోజుల వరకు అనుమతిని 10రోజులకే పరిమితం చేస్తూ తీర్పు వెలువరించింది.


## డ్రగ్స్ రహిత సమాజాం కోసం ఎన్టీఆర్ లఘుచిత్రం విడుదల



తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా థియేటర్లలో విడుదలకు రెడీగా ఉన్న సినిమాలకు సంబంధించి టికెట్ రేట్లు పెంచుకునేందుకు సర్కార్ దగ్గరికి వచ్చే ప్రొద్యూసర్స్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొన్ని షరతులు విధించిన విషయం తెలిసిందే. దీని ప్రకారం ఇకపై ప్రతి సినిమాకు ముందు సైబర్ క్రైమ్, డ్రగ్స్ పై అవగాహన కల్పించేలా వీడియోలు చేయాలనే షరతు పెట్టారు. ఈక్రమంలో మరో రెండు రోజుల్లో జూ. ఎన్టీఆర్ దేవర సినిమా విడుదవుతున్న క్రమంలో టికెట్ రేట్ల పెంపుదల కోసం రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ప్రత్యేక అనుమతులు ఇవ్వడం, జీవోలు కూడా జారీ చేశారు. ఈ నేపథ్యంలో డ్రగ్స్ రహిత సమాజం కోసం తెలంగాణ ప్రభుత్వానికి మద్దతుగా జూనియర్ ఎన్టీఆర్ పిలుపునిచ్చారు. ఎంతో మంది యువత డ్రగ్స్‌కు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ ఓ వీడియోను రిలీజ్ చేశాడు. ఇప్పుడు ఈ వీడియో సోషల్‌మీడియాలో బాగా చక్కర్లు కొడుతుంది.

# దేవర మూవీ కోసం ఫ్యాన్స్ ఎదురుచూపు

నినాదం సినిమా




సుమారు ఆరేండ్ల తర్వాత జూ. ఎన్టీఆర్ దేవరతో ప్రేక్షకుల ముందుకు వస్తుండడంతో ఈ సినిమా కోసం ఫ్యాన్స్ వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారు. అయితే ఈ మూవీ ఇటీవల ప్రతి విషయంలో హాట్ టాపిక్‌గా మారుతున్న విషయం తెలిసిందే. ప్రారంభం నుంచి నెగిటి విటీనే ఎక్కువగా తెచ్చుకున్న ఈ సినిమా.. ట్రైలర్ విడుదలయ్యాక మరింతగా చర్చలకు దారి తీసింది. ఆపై ఇటీవల ప్రీ రిలీజ్ ఈవెంట్ కూడా రద్దవడంతో దేవర సినిమాకు ఏదీ కలిసి రావడం లేదని అంతా అనుకున్నారు. అయితే ఇప్పుడు ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్స్ అలాంటి వార్తలన్నింటికి చెక్ పెడుతోంది. అనూహ్యంగా దేవర ఓవర్‌సీస్ బుకింగ్స్ సినీ వర్గాలలో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఓ వైపు రెండు తెలుగు రాష్ట్రాల్లో దేవర టికెట్ రేట్లు పెంచుకునే వెసులుబాటు, ప్రీమియర్ షోస్‌లకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ప్రత్యేకమైన అనుమతులు రావడంతో దేవర టీం మంచి జోరులో ఉంది. ఈ క్రమంలో తాజాగా సినిమా ఓవర్సీస్ అడ్వాన్స్ బుకింగ్స్ కూడా రికార్డులు తిరగరాస్తుండడంతో అభిమానులు సంబురాలు చేసుకుంటున్నారు. ఇకపోతే రెండు తెలుగు రాష్ట్రాలలో మాత్రం దేవర సినిమా టికెట్ల అడ్వాన్స్ బుకింగ్స్ విషయంలో సోషల్ మీడియాలో పెద్ద రచ్చే జరుగుతుంది. కొంతమంది బుకింగ్స్ బాగా ఉన్నాయని, అల్రెడీ హౌస్‌ఫుల్స్ అయ్యాయని బుక్ మైషోలో రెండు రోజుల్లో టికెట్లు అమ్మిడై కల్కి బుకింగ్స్‌ను దాటి పోయాయని అంటుండగా.. మరికొంతమందేమో అసలు టికెట్లు తెగట్లేవని, థియేటర్లు ఖాళీగా ఉన్నాయంటూ స్క్రీన్ షాట్లతో పోస్టులు పెడుతూ నెటిజన్ల బుర్రలు పాడయ్యేలా చేస్తున్నారు. వీటిలో ఏది నిజమో ఏది అబద్ధమో తెలియక ఫ్యాన్స్, సినీ లవర్స్ తలలు పట్టుకుంటున్నారు. అయినప్పటికీ రెండు తెలుగు రాష్ట్రాల్లో మాత్రం దేవర ఫీవర్ మొదలైంది.


# విశ్వం ఇద్దరికీ పరీక్షే

మాచో స్టార్ గోపీచంద్, దర్శకుడు శ్రీను వైట్ల కలయికలో తెరకెక్కుతున్న మోస్ట్ యాంటిసిపేటెడ్ సినిమా 'విశ్వం' ఇటీవల విడుదలైన టీజర్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. సినిమాపై అంచనాలు మరింత పెంచింది. ఈ భారీ బ్జడెట్ మూవీని దోనేపూడి చక్రపాణి సమర్పణలో చిత్రాలయం స్టూడియోస్, పీపుల్ మీడియా పతాకాలపై వేణు దోనేపూడి, టీజీ విశ్వ ప్రసాద్ ప్రొడ్యూస్ చేస్తున్నారు. ఇందులో రెండో పాటను తాజాగా విడుదల చేశారు. గోపీచంద్ సరసన కావ్య థాపర్ హీరోయిన్‌గా నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'విశ్వం'లో ఫస్ట్ సింగిల్ 'మొరాకో మగువకు' అనే పాట చార్ట్ బస్టర్ రెస్పాన్స్ తో అదరగొట్టింది. రీసెంట్ గా ఫస్ట్ సింగిల్ తో మ్యూజికల్ ప్రమోషన్స్ మొదలు పెట్టిన 'విశ్వం' టీం మంగళవారం ఈ సినిమాలోని సెకండ్ సాంగ్ ను రిలీజ్ చేసింది. 'మొండి తల్లి పిల్ల నువ్వు' అనే ఈ పాట మదర్ ఎమోషన్ తో అద్భుతంగా ఉంది. ఈ హార్ట్ టచింగ్ సాంగ్ ను మ్యూజిక్ డైరెక్టర్ చేతన్ భరద్వాజ్ కంపోజ్ చేశారు. సినిమాలో ఉన్న లిరిక్స్ కూడా నెక్ట్స్ లెవెల్ అనేలా ఉన్నాయి. శ్రీ హర్ష ఈమణి ఈ పాటకు లిరిక్స్ రాశారు. ఇక సాహితి చాగంటి వాయిస్ ఈ పాటకు మరో హైలెట్ అని చెప్పొచ్చు. ఇక తాజాగా రిలీజ్ అయిన 'మొండి తల్లి పిల్ల నువ్వు' అనే ఈ పాట మదర్ డాటర్ సెంటిమెంట్ తో వచ్చింది. సాంగ్ సినిమాలోని ఎమోషనల్ డెప్త్ ని తెలియజేసే విధంగా ఉంది. అయితే పాపతో హీరో గోపీచంద్ కు ఉన్న బాండింగ్ ని మాత్రం ఈ పాటలో రివీల్ కాకుండా జాగ్రత్త పడ్డారు మేకర్స్. కానీ సాంగ్ విన్నాక ఇద్దరి మధ్య ఉండే ఎమోషన్ సినిమాపై క్యూరియాసిటీని పెంచింది. గోపీచంద్ గత కొంతకాలంగా వరుస డిజాస్టర్ లను తన ఖాతాలో వేసుకుంటున్న విషయం తెలిసిందే. ఇక శ్రీను వైట్ల చివరి సినిమా ఏంటో కూడా ఎవ్వరికీ గుర్తులేదు. ఇప్పుడు వీళ్ళిద్దరి కాంబినేషన్లో వస్తున్న ఫస్ట్ మోస్ట్ అవైటెడ్ మూవీ 'విశ్వం'. టీజర్ తో మంచి బజ్ క్రియేట్ చేసిన ఈ సినిమా అక్టోబర్ 11న గ్రాండ్ గా రిలీజ్ కాబోతోంది. మరి ఈ మూవీతోనైనా వీరిద్దరి ఖాతాలో హిట్ పడుతుందేమో చూడాలి.





# మహేశ్‌బాబు గెటప్‌ను రాజమౌళి పట్టించుకోలేదా ?



ఆర్‌ఆర్‌ఆర్ తరువాత రాజమౌళి, హీరో మహేష్‌బాబుతో ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఎప్పట్నుంచో ఈ కాంబినేషన్‌లో సినిమా కోసం ఎదురు చూస్తున్నారు మహేష్ అభిమానులు. ఎట్టకేలకు వారి కోరిక త్వరలోనే తీరబో తుంది. ఈ ఇద్దరి కలయికలో రూపొందనున్న చిత్రం 2025, జనవరిలో సెట్స్ మీదకు వెళ్లనుంది. ప్రస్తుతం రాజమౌళి ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్‌లో వున్నారు. మహేష్ కూడా రాజమౌళి చిత్రంలో కనిపించబోయే మేకోవర్ పనిలో వున్నాడు. ఈ చిత్రంలో ఈ సూపర్‌స్టార్ గుబురు గడ్డం, లాంగ్‌హెయిర్‌తో కనిపించబో తున్నాడు. ఇటీవల పలు వేడుకల్లో మహేష్ ఇదే లుక్‌లో మీడియాలో కనిపిం చిన సంగతి తెలిసిందే. ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రిని కలిసిన మహేష్‌ను ఆలుక్‌లో చూసి ఆయన ఫ్యాన్స్ ఫిదా అయిపోయారు. రాజమౌళి సినిమాలో తమ హీరో లుక్ అదిరిపోయింది అంటూ సంబరాలు చేసుకున్నారు. అయితే సాధారణంగా రాజమౌళి సినిమాల్లో హీరోలు మేకోవర్‌లో వున్నప్పుడు, అనుకో కుండా బయటి వెళ్లాల్సి వచ్చిన వాళ్ల మేకోవర్‌ను కనిపించడకుండా జాగ్రత్తపడేవారు. వీలున్నంత వరకు ఆ సినిమా ఫస్ట్‌లుక్‌ను రివీల్ చేసే వరకు పబ్లిక్ వేడుకల్లో కనబడకుండా వుండే వారు. ఇందుకు దర్శకుడు రాజమౌళి కూడా ఒప్పుకునేవారు కాదు. ప్రభాస్, ఎన్టీఆర్, రామ్‌చరణ్‌లు రాజమౌళి సినిమా నిబంధనలు పాటించనవారే.అయితే మహేష్‌బాబుకు మాత్రం ఈ విషయంలో రాజమౌళి ఎలాంటి షరతులు విధించలేదని సమాచారం. మహేష్ ప్రస్తుతం రాజమౌళి సినిమా మేకోవర్‌లో వున్నా తరచుగా ఫంక్షన్‌ల్లో పాల్గొంటూ, పబ్లిక్ లో కనిపిస్తూ లాంగ్‌హెయిర్, గుబురు గడ్డంతో ఫోటోలు కూడా ఇస్తున్నారు. అయితే హీరో మేకోవర్‌లో ఇది ప్రారంభం మాత్రమేనని, ఇంకా రాజమౌళికి కావాల్సిన మేకోవర్‌లో మహేష్ రావడానికి ఇంకాస్త సమయం పడుతుందని అంటున్నారు రాజమౌళి సన్నిహితులు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741